


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 79 | వెల : 4 | మంగళవారం 04 మార్చి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# కృష్ణాజలాల్లో తెలంగాణకు తీరని అన్యాయం

## కేంద్రమంత్రి సిఆర్ పాటిల్తో సిఎం రేవంత్ భేటీ

- కేటాయింపులకు మించి వాడుకుంటున్న ఎపి
- తెలంగాణ నికర జలాలలకు తీరని అన్యాయం
- కృష్ణా బేసిన్ నుంచి నీటి తరలింపు అడ్డుకోవాలి
- బనకచర్లకు గోదావరి తరలింపుపై కేంద్రానికి ఫిర్యాదు
- గోదావరి ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలి
- పలు అంశాలపై వినతిపత్రం సమర్పణ



జల్శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్తో కలిసి మీడియాతో మాట్లాడారు.

**న్యూఢిల్లీ,మార్చి3:** కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా బేసిన్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక నీటిని తీసుకుంటోందని ఆయన విమర్శించారు. నీటి తరలింపును అడ్డుకోవాలని తాము కేంద్రాన్ని కోరామని స్పష్టం చేశారు. నికర జలాలలను సైతం వాడుకోవడం దుర్మార్గమని అన్నారు. గోదావరి వరద జలాలను బనకచర్లకు తరలిస్తామని అంటున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్తో భేటీ అయిన సీఎం.. పలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. అనంతరం ఆయన మంత్రి ఉత్తమ్తో కలిసి మీడియాతో మాట్లాడారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీ.ఆర్. పాటిల్తో సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పలువురు తెలంగాణ ఎంపీలతోపాటు నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టులు, కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు, వినియోగంపై సుదీర్ఘంగా చర్చించారు. అలాగే ఇటీవల జరిగిన ఎస్ఎల్బీసీ టన్నెల్ సంఘటనను సైతం మంత్రికి వీరు సోదాహరణగా వివరించారు. ఆంధ్రప్రదేశ్ చేపడుతోన్న బనకచర్లపై తమ అభ్యంతరాన్ని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్కు తెలియజేశామన్నారు. అయితే ఏపీ నుంచి ఈ బనకచర్ల ప్రాజెక్ట్పై తమకు ఎలాంటి డీపీఆర్ రాలేదని మంత్రి వివరించారని చెప్పారని తెలిపారు. అలాగే పాలమూరు, రంగారెడ్డి, సమ్మక్క - సారక్క ప్రాజెక్టులకు.. త్వరగా నీటి కేటాయింపులు చేయాలని మంత్రిని కోరినట్లు ఆయన వివరించారు. ఇక తమ ప్రాజెక్టులకు సెంట్రల్ వాటర్ కమిషన్ క్లియరెన్స్ ఇంకా రాలేదని పేర్కొన్నారు.

మరోవైపు తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరామని చెప్పారు. గోదావరి జలాలను అనుసంధానం చేసే అంశాన్ని కేంద్ర మంత్రికి వివరించామన్నారు. సమ్మక్క సారక్క, సీతారామ ప్రాజెక్టులకు నికర జలాల కేటాయింపులు ఇంత వరకు జరగలేదని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో తమ ప్రాజెక్టులకు ఎందుకు అభ్యంతరం చెబుతోందంటూ ఏపీపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

# అయోధ్యపై ఉగ్రకుట్ర

## భగ్నం చేసిన పోలీసులు



**న్యూఢిల్లీ,మార్చి3:** అయోధ్యలోని రామాలయ ంతోపాటు పలు మతపరమైన సంస్థలపై దాడికి ఉగ్రవాదులు కుట్ర పన్నారు. ఈ కుట్రను గుజరాత్ పోలీసులు భగ్నం చేశారు. గుజరాత్కు చెందిన యా ంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ పోలీసులు హర్యా నాలోని ఫరీదాబాద్లోగల పాలి ఏరియాలో ఒక టెర్రరిస్టును అరెస్టు చేశారు. అతని నుంచి రెండు గ్రెనేడ్లు, విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర ఏజెన్సీలు, ఫరీదాబాద్ ఎస్టీఎఫ్ తో కలిసి సంయుక్తంగా గుజారాత్ ఏటీఎస్ ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలు చేపట్టింది. టెర్రరిస్టుల టా÷-గ్గ÷ట్లలో అయోధ్య రామమందిరంపై దాడి చేయడం కూడా ఒకటిగా ఉన్నట్టు పోలీస్ వర్గాలు తెలిపాయి. కాగా ఫరిదాబాద్లో అరెస్టయిన టెర్రరిస్టు ఉత్తరప్రదేశ్కు చెందిన 19 ఏళ్ల అబ్దుల్ రెహ్మాన్గా గుర్తించారు. అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గ్రెనేడ్లను నిర్వీర్యం చేశారు.

# సెంటీమీటర్ తవ్వడం చేతకాని రేవంత్..

## బీఆర్ఎస్పై విమర్శలు చేయడం సిగ్గుచేటు

- తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు విశ్వ ప్రయత్నాలు
- ఏ ప్రమాదం జరగ్గాకుండా 12 కిలో.మీ తవ్విన చరిత్ర బీఆర్ఎస్ది : కేటీఆర్



**హైదరాబాద్:** ఎస్ఎల్బీసీలో సెంటీమీ టర్ సొరంగం తవ్వడం కూడా చేతకాని సీఎం, 12 కిలోమీటర్ల టన్నెల్ పూర్తిచేసిన బీఆర్ఎస్పై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. గత 13 నెలలుగా ప్రాజెక్టు పనులను పూర్తిగా పండబెట్టి, తన వైఫల్యాన్ని గత ప్రభుత్వంపైకి నెట్టాలనే నీచానికి దిగడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. కనీస ప్రణాళిక లేకుండా పనులు మొదలుపెట్టి, నాలుగు రోజులు కాకముందే ఎనిమిది మంది అమాయకుల నిండు ప్రాణాలను ఫణంగా పెట్టిన పాపం ముఖ్యమంత్రిదేనని చెప్పారు. మొత్తం సొరంగం 43.94 కిలోమీటర్లయితే, 2005-2014 వరకున్న గత కాంగ్రెస్ సర్కారు హయాంలో తవ్వింది కేవలం 22.89 కిలోమీటర్లే అన్నారు. సొరంగంలో క్లిష్టమైన పరిస్థితులున్నా, ఏ ప్రమాదం జరగకుండా ఏకంగా 12 కిలోమీటర్ల మేర టన్నెల్ పనులు పూర్తి చేసిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని తెలిపారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఎల్బీసీ పనులకు రూ.3300 కోట్ల ఖర్చుచేస్తే, బీఆర్ఎస్ పాలనలో రూ.3900 కోట్ల పనులు పూర్తిచేసిన వాస్తవాన్ని దాచే ప్రయత్నంలో ముఖ్యమంత్రి బొక్కబోర్లా పడ్డారని ఎద్దేవాచేశారు. గత కాంగ్రెస్ సర్కారుకన్నా రూ.600 కోట్లు ఎక్కువ ఖర్చుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై బురదజల్లడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని చెప్పారు.

# 100 శాతం సీట్లను తెలంగాణ విద్యార్థులకే

## తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సర్కార్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఈఏపీసెట్కు సంబంధించి కన్వీనర్ కోటా సీట్లను నిలిపివేసిన సంగతి తెలి సిందే. దీంతో ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో 100 శాతం సీట్లను రాష్ట్ర విద్యార్థులకే రిజర్వుచేస్తూ జీవో జారీ చేశా రు. అయితే తాజాగా ఏపీలో ఈ పరీక్ష సెంటర్లను కూడా రద్దు చేస్తూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్న హైదరాబాద్లోని జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్లో పరీక్ష కేంద్రాలను తొలగిస్తున్నట్లు ప్రకటన జారీ చేసింది. తొలుత ఏపీలోని విజ యవాడ, కర్నూలు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్లాన్ చేసింది. అయితే ఏపీ విద్యార్థులు పోటీప డేందుకున్న 15 శాతం స్థానికేతర సీట్లను రాష్ట్ర ప్రభుత్వం తొలగి ంచిన తర్వాత.. పరీక్ష కేంద్రాల రద్దు నిర్ణయం తీసుకుంది. ప్రతీ యేట తెలంగాణ, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇంజనీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు దా దాపు 55 వేలకుపైగా అప్లికేషన్లు వచ్చేవి. ఏపీ నుంచి 3 వేలకు పైగా దరఖాస్తులు వచ్చేవి. అధిక మొత్తంలో ఏపీ విద్యార్థుల నుంచి రిజిస్ట్రేషన్లు వస్తున్నందున కర్నూలు, విజయవాడ, విశాఖ పట్నం, తిరుపతి, గుంటూరులలో కేంద్రాలతో పరీక్షను నిర్వహిస్తూ వచ్చింది. ఈఏపీసెట్ ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ శనివారం ఉదయం నుంచి ప్రారంభమయ్యాయి. తొలిరోజు మొత్తం 5,010 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇంజినీరింగ్కు 3,116 మంది, అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగానికి 1891 మంది, రెండు పరీక్షలకు హాజరయ్యేందుకు ముగ్గురు చొప్పున విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్టు ఈఏపీసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ డీన్కుమార్ తెలిపారు. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశముందని వెల్లడించారు. ఆన్లైన్ దరఖాస్తుల సవరణలకు ఏప్రిల్ 6 నుంచి 8 వరకు అవకాశం ఇస్తారు. అభ్యర్థులు రూ.250 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 9వరకు. రూ.500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 14 వరకు, రూ.2,500 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 18 వరకు, రూ.5 వేల ఆలస్య రుసుముతో ఏప్రిల్ 24 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇక వ్యవసాయ, ఫార్మసీ ప్రోగ్రామ్లలో ప్రవేశాలకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 29, 30 తేదీలలో జరుగుతుంది, ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష మే 2 నుంచి 5 వరకు ఉంటుంది. హాల్ టిక్కెట్లను ఏప్రిల్ 19 నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు.



## ఛత్తీస్గఢ్లో మరో భారీ

# ఎన్కౌంటర్..

**రాయ్పూర్, మార్చి 03:** ఛత్తీస్గఢ్లో మరో భారీ ఎన్కౌంటర్ చోటు చేసుకుంది. ధామ్తారి జిల్లాలో ఖల్లారి పోలీస్ స్టేషన్ పరధిలోని మాదగిరి అడువుల్లో సోమవారం ఈ ఎన్కౌ ంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్కౌంటర్లో ము గ్గురు మావోయిస్టులు మృతి చెందగా.. మరి కొంత మంది తీవ్రంగా గాయపడినట్లు సమా చారం. అయితే ఈ ఎన్కౌంటర్ ఇంకా కొనసాగుతోన్నట్లు తెలుస్తోంది.

# ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ప్రారంభం

## పట్టభద్ర ఎమ్మెల్సీ ఫలితం రెండ్రోజులు పట్టే అవకాశం



**హైదరాబాద్/విజయవాడ,మార్చి3:** తెలుగు రాష్ట్రాలు ఏపీ, తెలంగాణలో ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమైంది. సోమవారం ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు మొదలుపెట్టారు. అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ను అధికారులు ఓపెన్ చేశారు. ముందుగా బ్యాలెట్ పేపర్లను కట్టలు కట్టనున్నారు. ఈ పక్రియ దాదాపుగా మధ్యాహ్నం 12 గంటల వరకు జరగగా, అసలు కౌంటింగ్ పక్రియ ఆ తర్వాత మొదలు కానుందని అధికారులు చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు సాయంత్రం లోగా వెల్లడి కానున్నాయి. అయితే పట్టభద్రుల ఓట్ల లెక్కింపు ఫలితం రావడానికి మాత్రం 2, 3 రోజుల సమయం పట్టే అవకాశముంది. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల్లో ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి.. తెలంగాణలో 2 టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 70 మంది అభ్యర్థులు, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాల బరిలో 90 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. ఈ 6 ఎమ్మెల్సీ స్థానాలకు ఉదయం లెక్కింపు చేపట్టారు. చెల్లుబాటు అయిన ఓట్లలో 50 శాతానికి పైగా ఓట్లు వచ్చిన అభ్యర్థిని విజేతగా ప్రకటిస్తారు. కరీంనగర్- మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గం సహా ఉపాధ్యాయ నియోజకవర్గానికి కరీంనగర్లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో.. వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి నల్గొండలోని వేర్హౌసింగ్ గోదాములో కౌంటింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మరోవైపు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీలో.. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానిది ఏలూరులోని వట్లూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఓట్ల లెక్కింపు గుంటూరు ఏసీ కాలేజీలో కొనసాగుతోంది.

## అంగరంగ వైభవంగా ఆస్కారుల పండగ

# ఆనోరా మూవీకి అవార్డులు పంట

-అన్ని విభాగాల్లోనూ ఉత్తమ చిత్రంగా ఎంపిక



**లాస్ఏంజిల్స్,మార్చి3:** యావత్ సినీ ప్రపంచం ఆసక్తిగా ఎదురు చూసిన ఆస్కార్ అవార్డుల సంబరం అంగరంగ వైభవంగా జరిగింది. రొమాంటిక్ కామెడీ డ్రామాగా రూపొందిన 'అనోరా'కు అవార్డుల పంట పండింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, స్క్రీన్ప్లే, ఎడిటింగ్ విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకుంది. 'ది బ్రూటలిస్ట్'లో నటనకు గానూ ఉత్తమ నటుడిగా అడ్రియన్ బ్రాడీ.. 'అనోరా'లో నటనకు మైకీ మ్యాడిసన్ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్నారు. సీన్ బేకర్ (అనోరా) ఉత్తమ దర్శకుడిగా అవార్డు సొంతం చేసుకున్నారు. ఇక 'ఎ రియల్ పెయిన్' చిత్రానికి కీరన్ కైల్ కల్కిన్ ఉత్తమ సహాయ నటుడిగా.. 'ఎమిలియా పెరెజ్'లో నటనకు జోయా సాల్డానా ఉత్తమ సహాయ నటిగా ఆస్కార్ అందుకున్నారు. గతేడాది బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించిన 'డ్యూన్: పార్ట్2' ఉత్తమ సౌండ్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో ఆస్కార్ను సొంతం చేసుకుంది. ఇక లైవ్ యాక్షన్ షార్ట్ ఫిల్మ్ విభాగంలో మన దేశం నుంచి నామినేషన్లో నిలిచిన 'అనూజ' చిత్రానికి మాత్రం నిరాశ ఎదురైంది. ఆ కేటగిరిలో 'ఐయామ్ నాట్ ఏ రోబో' ఉత్తమ లఘు చిత్రంగా అవార్డును గెలుచుకుంది.

## కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా

# మల్క కొమురయ్య విజయం



**కరీంనగర్, మార్చి 03:** తెలంగాణలోని కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య విజయం సాధించారు. ఇక నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి విజయాన్ని అందుకొన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఫలితం తేలకపోవడంతో.. ద్వితీయ ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఈ గెలుపు ఆయన సొంతమైంది. అలాగే వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఇంకా కొనసాగుతోంది. మార్చి 27వ తేదీన తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీలకు ఎన్నికలు జరిగాయి.వాటికి సంబంధించిన ఎన్నికల కౌంటింగ్ మార్చి 3వ తేదీ ఉదయం ప్రారంభమైంది. వాటిలో ఒకటి వరంగల్, ఖమ్మం, నల్గొండకు సంబంధించి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఇక 2 ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అదే విధంగా.. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ గ్రాడ్యుయేట్ స్థానానికి సంబంధించిన ఎమ్మెల్సీ కౌంటింగ్ ఈ రోజు జరుగుతోంది.వీటిలో రెండు స్థానాల ఫలితాలు తేలిపోయాయి. వాటి విజేతలు ఎవరో స్పష్టత వచ్చేసింది. ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. అలాగే కౌంటింగ్ సైతం కొనసాగుతోంది. అందులో ప్రధానంగా ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో తొలిసారి బీజేపీ బోణి కొట్టింది.

## కొత్త దంపతులు త్వరగా పిల్లలను కనాలి

# జనాభా పెంచడానికి ఇదొక్కటే మార్గం

తమిళనాడు సిఎం స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు



**చెన్నై,మార్చి3:** లోక్సభ నియోజకవర్గ పునర్విభజన విషయంలో జనాభా ప్రాతిపదికన చేపడితే నష్టపోతామని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గత కొంతకాలంగా కేంద్రంపై విమర్శలు గుప్పిస్తున్నారు. జనాభా ప్రాతిపదికన మా తమే నియోజకవర్గాలను నిర్ణయిస్తే.. రాష్ట్రంలో లోక్సభ స్థానాలు తగ్గుతాయని ఆయన ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ అంశంపై తాజాగా మరోసారి స్పందించిన స్టాలిన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పునర్విభజనతో నష్టం జరగకుండా ఉండాలంటే కొత్తగా పెళ్లయిన జంటలు అత్యవసరంగా పిల్లల్ని కనాలని కోరారు. నాగపట్నంలోని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ స్టాలిన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'నవ దంపతులు సంతానం విషయంలో కొంత సమయం తీసుకోవాలని గతంలో నేనే చెప్పా. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారాయి. నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోన్న వేళ ఇప్పుడలా చెప్పలేను. అంతకుముందు మేం కుటుంబనియంత్రణపై దృష్టిసారించాం. కానీ ఇప్పుడు జనాభా పెంచుకోక తప్పని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డాం. అందుకే నేను కోరుకునేది ఒక్కటే. కొత్తగా పెళ్లయిన దంపతులు త్వరగా పిల్లలను కనండి. వారికి మంచి తమిళ్ పేర్లు పెట్టండి' అని సీఎం రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొళత్తూర్లోని ఓ వివాహ వేడుకలోనూ స్టాలిన్ ఇదేతరహా వ్యాఖ్యలు చేశారు. 'పరిమితంగా పిల్లలను కని సంప దతో జీవించాలనే ఉద్దేశంతో కుటుంబ నియంత్రణ ప్రచారాన్ని చేపట్టాం. కానీ, దీని కారణంగా రానున్న కాలంలో నియో జకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు లోక్సభ స్థానాలు తగ్గే పరిస్థితి ఏర్పడింది' అని వ్యాఖ్యానించారు. మరోవైపు, ఈ అం శంపై చర్చించేందుకు ఈనెల 5న సీఎం అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు.

న్యూస్-9 సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**రాజన్న సిరిసిల్ల మార్చి3**
జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 108 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 45, మున్సిపల్ సిరిసిల్ల 14, జిల్లా సంక్షేమ శాఖ, ఉపాధి కల్పన శాఖ, ఎస్ డి సికి ఆరు చొప్పున,విద్యాశాఖకు 5 , ఎస్పీ ఆఫీస్ కు 4, నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ, ఎంపీడీవో తంగళ్ళపల్లికి మూడు చొప్పున,డి ఆర్ డి ఓ, రిజిస్ట్రర్, సెస్ కు 2 చొప్పున, సర్వేశాఖ, ఆర్ అండ్ బి, జిల్లా పౌరసరఫరాల శాఖ, సిపిఓ డిపిఓ, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ , ఎస్సీ కార్పొరేషన్ కు ఒకటి చొప్పున వచ్చాయి.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాంగులకు పరికరాల అందజేతకలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు ఇద్దరు దివ్యాంగులకు పరికరాలు అందజేశారు. ఎల్లారెడ్డి పేట



మండలం గొల్లపల్లికి చెందిన దాసరి పవన్ అనే బాలుడు పుట్టుక తోనే నడవలేని స్థితిలో ఉన్నాడు. తనకు వీల్ చైర్ ఇప్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు విన్నవించాడు. తనకు మ్యానువల్ ట్రై సైకిల్ ఇప్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వేములవాడ లోని సాయి నగర్ కు చెందిన లేదేళ్ల రమేష్ విన్నవించాడు. కలెక్టర్ ఆదేశాల మేరకు దాసరి పవన్ కు వీల్



చైర్, లేదేళ్ల రమేష్ కు మ్యానువల్ ట్రై సైకిల్, సంక కర్ర (అక్సిల్ల క్రాచేస్ ) జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అందజేశారు. తమకు వీల్ చైర్, ట్రై సైకిల్ అందించి, ఆదుకున్న కలెక్టర్ కు వారు ఇద్దరు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజావాణికి దరఖాస్తులు 24

## స్వీకరించిన అదనపు కలెక్టర్ నగేష్‌జి

**మెదక్ మార్చి 3 :** జిల్లా సమీకృత కార్యాలయాలసముదాయంలోని ఆడిటోరియ ంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 24 దరఖాస్తులు వచ్చాయి. కార్య క్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరై ప్రజ ల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లా డారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు నిర్ణీత గడు వులోగా పరిష్కరించాలని ఆదేశిం చారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓఎల్లయ్య, సంబంధి



తశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**తూప్రాన్, మార్చి03,**
మనోహరబాద్ మండల పరిధిలోని లింగారెడ్డి పేట్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. అప్పుల బాధ తాళలేక పిట్ల రాజు(45) అనే వ్యక్తి వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. ఇటీవలే పెద్ద కుమార్తె కు పెళ్లి కుదిరింది. అంతలోనే అప్పుల బాధ తో మనస్తాపం చెంది గ్రామ సమీపంలో ని వ్యవసాయ పొలంలో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సంఘటన స్థలానికి



చేరుకున్న మనోహరబాద్ పోలీసులు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో ముందుండాలి

**దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి వాలీబాల్ పోటీల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :** దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు ములకపాడు క్రీడా మైదానంలో జరిగిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు ముగిశాయి.ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచనలు మేరకు దుమ్ముగూడెం పోలీసులు ఏర్పాటుచేసిన ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలలో 68 టీమ్ లు పాల్గొన్నాయి.కొత్తమారేడుబాక మరియు అంజుబాక టీం లు ఫైనల్ కు చేరుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ అధికారులు,సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఉత్కంఠభరితంగా సాగిన ఈ ఫైనల్ మ్యాచ్ ను ఆసక్తితో తిలకించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి,జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ గారి సారథ్యంలో పోలీస్ శాఖ తప్పున ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా భవిష్యత్తులో కూడా వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం పోలీసు శాఖ తరపున వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇప్పంచడంతో పాటు, నిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారికి కావలసిన సౌకర్యాలను అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం సిఐ అశోక్,ఇన్స్పెక్టర్స్ అశోక్,ఎస్సైలు వెంకటప్పయ్య,కేశవ మరియు తదితరులు పాల్గొన్నారు. మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో మొదటి బహుమతి గెలుచుకున్న కొత్త మారేడుబాక ,రెండవ బహుమతి గెలుచుకున్న అంజుబాక టీం లుఏఎస్పీ గారి చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు.

# అంగన్వాడీ సెంటర్లను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలి



**రాజన్న సిరిసిల్ల/తంగళ్ళపల్లి,**
అంగన్వాడీ సెంటర్లను ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచుకోవాలని మండల పరిధి లోని అంగన్వాడి ఆయాలకు డి డబ్ల్యు ఓ లక్ష్మీరాజం సూచించారు. తంగలపల్లి మండలం పరి ధిలో అంగన్వాడీ అయాలకి మీటింగు నిర్వ హించడం జరిగింది. ఈ సమావేశానికి డి డబ్ల్యు ఓ లక్ష్మిరా రాజం, సిడిపిఓ ఉమారాణి, సెక్టార్ సూపర్వైజర్లు సుస్మిత, నిర్మలదేవి లు అంగన్వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు. డి డబ్ల్యు ఓ మాట్లాడుతూ సెక్టార్ పరిధిలోగల ఆయమ్మలు సమయపాలన పాటించాలన్నారు. అంగన్వాడీనీ ఎల్లపుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని అ న్నారు. పిల్లలని శ్రద్ధగా చూసుకోవాలని గర్భిణీ బాలింతలకి రుచికరంగా వంట వండి అంగన్వాడీలో భోజనం పెట్టాలన్నారు. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన నిర్వహించాలని అన్నారు. అంగన్వాడీ టీచర్, ఆయా ప్రమోషన్ లో రిక్రూట్మెంట్ లో ఎలాంటి ప్రలోభాలకు లొంగ వద్దనీ అన్నారు.

# అంగన్వాడి ఆయాలకు అవగాహన సదస్సు

**తంగళ్ళపల్లి మార్చి 3:**
తంగలపల్లి మండలం పరిధిలో అంగన్వాడీ అయాలకి మీటింగు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డి డబ్ల్యు ఓ లక్ష్మిరా రాజం, సిడిపిఓ ఉమారాణి, సెక్టార్ సూపర్వైజర్లు సుస్మిత,నిర్మలదేవి లు అంగన్వాడీ హెల్పర్స్ పాల్గొన్నారు. డి డబ్ల్యు ఓ లక్ష్మిరాజం మాట్లాడుతూ సెక్టార్ పరిధిలోగల ఆయమ్మలు సమయపాలన పాటించాలన్నారు.అంగన్వాడీనీ ఎల్లపుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు.పిల్లలని శ్రద్ధ గా చూసుకోవాలని.గర్భిణీ బాలింత లకి రుచికరంగా వంట వండి అంగన్వాడీ లో భోజనం పెట్టాలన్నారు.పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన నిర్వహించాలని అన్నారు.అంగన్వాడీ టీచర్, ఆయా ప్రమోషన్ లో రిక్రూట్మెంట్ లో ఎలాంటి ప్రలోభాలకు లొంగ వద్దనీ అన్నారు.



# హమాలీ కార్మికులకు టవల్స్ అందజేసిన మాజీ ఉప సర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నం అనీల్ గౌడ్



**కరీంనగర్/ తిమ్మాపూర్, మార్చి 03**
తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఈరోజు హమాలీ కార్మికులకు పొన్నం అనీల్ గౌడ్ ఆద్వర్యంలో హమాలీ కార్మికులకు కాటన్ కండువాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం అనీల్ గౌడ్ మాట్లాడుతూ మార్చి మాసంలోనే ఎండాలు విపరీతంగా ఉన్నాయని గ్రామంలో ఉండే హమాలీ కార్మికులు కష్టాన్ని నమ్ముకుని నిత్యం ఎండలోనే కష్టపడుతారు, దాన్ని దృష్టిలో పెట్టుకుని కార్మికులందికి హై క్వాలీటి కాటన్ కండువాలు పంపిణీ చేయడం జరిగింది. కండువాలు అందించిన పొన్నం అనీల్ గౌడ్ కు హమాలీ కార్మికులందరూ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు నాంపల్లి తిరుపతి, సానగొండ నరసింహస్వామి, నాంపల్లి శంకర్, దుర్గం జంపయ్య, కొలకాని రాజయ్య, పెద్ద చంద్రయ్య, బీనపల్లి సంపత్, కొలిపాక శ్రీని వాస్, నాంపల్లి పర్శరాములు, కొలిపాక మధు, మానుపాటి లక్ష్మయ్య, నాంపల్లి శంకర్, బీనపల్లి బాలయ్య తో గ్రామానికి చెందిన హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# పోసాని కృష్ణ మురళికి 14 రోజుల రిమాండ్

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
నరసరావుపేట జిల్లా కోర్టులో పోసాని కృష్ణ మురళిని ప్రవేశ పెట్టారు పోలీసులు. టీడీపీ నేత కిరణ్ ఫిర్యాదుతో పోసానిపై నరసరావుపేటలో కేసు నమోదు అయింది.
నరసరావుపేట టూ టౌన్ పీఎస్‌లో 153, 504, 67 సెక్షన్ల కింద పోసానిపై కేసు నమోదు చేశారు. దీంతో పీటీ వారెంట్‌పై రాజంపేట సబ్‌జైలు నుంచి పోసానిని అదుపులోకి తీసుకున్న సరసరావుపేట పోలీసులు నరసరావుపేట జిల్లా కోర్టులో ప్రవేశ పెట్టారు. ఈ క్రమంలో నరసరావుపేట జిల్లా కోర్టు పోసాని కృష్ణ మురళికి 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో నరసరావుపేట సబ్ జైలుకు పోసాని కృష్ణ మురళిని తరలించారు పోలీసులు. మరోపక్క పీటీ వారెంట్ పై రేపు పోసానిని బాపట్ల తరలించనున్నారు పోలీసులు. నిజానికి రాజంపేట సబ్ జైల్ వద్ద ఉత్కంఠ నెలకొంది. గత నాలుగు రోజులుగా రాజంపేట సబ్



జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న పోసాని కృష్ణమురళిని పీటీ వారెంట్‌పై అదుపులోకి తీసుకోవడానికి 3 జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు వచ్చారు. నరసరావుపేట, అల్లూరి జిల్లా, అనంతపురం గ్రామీణ పోలీసులు రాజంపేట జైలు అధికారికి పీటీ వారెంట్లు ఇచ్చారు. తాము కోర్టు అనుమతి తీసుకున్నాం అని, ముందుగా తమకే పోసానిని అప్పగించాలని నరసరావుపేట పోలీసులు రాజంపేట జైలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎవరికి అప్పగించాలనే విషయంపై జైలు అధికారులు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన నిబంధనలు కూడా పరిశీలించారు. ఉన్నతాధికారుల అనుమతితో నరసరావుపేట పోలీసులకు పోసానిని అప్పగించారు.

# విలేకరి యాకుబ్ జ్యూస్ స్టాల్ ప్రారంభించిన ఎస్సై రమణా రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** లక్ష్మీదేవిపల్లి యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి కొరకు నూతన వ్యాపారాలు ప్రారంబి,ంచడం శుభ పరిణామమని లక్ష్మిదేవి పల్లి ఎస్సై రమణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సంజయ్ నగర్ పరిధిలో గల జాతీయ రహదారిపై విలేకరి యాకుబ్ పాషా(బడే) స్వ శక్తితో ఏర్పాటు చేసు కున్న జ్యూస్ స్టాల్ ను ప్రారంభించి, వ్యాపారం దిన దినాభివృద్ధి సాధి ంచి మంచి లాభాలు రావాలని అన్నారు.ఈ కా ర్యక్రమంలో లక్ష్మీదేవిపల్లి మండల యూత్ ప్రెసి డెంట్ జాలరపు ఈశ్వర్,కాంగ్రెస్ పార్టీ నాయ కులు జక్కపల్లి ప్రసాద్, బిల్లా, తాహెర్, సజ్జు, ఇమ్రాన్, విజయ్, మతిన్, ఆదాబ్ హైద రాబాద్ విలేఖరి శ్రీను, మెట్రో రాందాస్, డీసీఎం రమేష్, బొమ్మసాని సర్వేశ్వరరావు, దిల్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కూటమికి షాక్

## పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం

**విజయవాడ,మార్చి3:** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు విజయం సాధించారు. దాదాపు 11గంటల పాటు నిరంతరాయంగా కొనసాగిన ఓట్ల లెక్కింపులో కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మపై ఆయన రెండో ప్రాధాన్యత ఓట్లతో గెలుపొందారు. శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో ఎనిమిది మందిని ఎలిమినేట్ చేసిన అధికారులు.. విజేతను అధికారికంగా ప్రకటించనున్నారు. ఈ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఎనిమిది మందిని ఎలిమినేట్ చేశారు. మూడో స్థానంలో నిలిచిన పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ పక్రియలో భాగంగా గాదె శ్రీనివాసులు నాయుడు మ్యాజిక్ ఫిగర్‌ను సాధించి విజయం సాధించినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఉత్కంఠగా కొనసాగుతోంది. కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముందంజలో కొనసాగుతున్నారు. రెండో రౌండ్ ముగిసే సరికి ఆయన 20,746 ఓట్ల మెజార్టీ సాధించారు. మొదటి రౌండ్‌లో కూటమి అభ్యర్థి ఆలపాటికి 17,246 ఓట్లు, రెండో రౌండ్‌లో 17,506 ఓట్లు చొప్పున రాగా.. తన సమీప ప్రత్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు తొలి రౌండ్‌లో 7,156, రెండో రౌండ్‌లో 6,710 ఓట్లు చొప్పున సాధించారు. రెండు రౌండ్లు ముగిసేసరికి ఆలపాటి రాజాకు 20,746 ఓట్ల మెజార్టీ ఉంది. మొత్తంగా తొమ్మిది రౌండ్‌లలో ఓట్ల లెక్కింపు చేపట్టగా.. ఒక్కో రౌండ్‌లో 28వేల చొప్పున ఓట్లు లెక్కిస్తారు. ఇకపోతే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖ ఎమ్మెల్సీ స్థానంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో మొత్తం 10మంది బరిలో ఉండగా.. ఏడుగురి ఎలిమినేషన్ పూర్తయింది. పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరి ఎలిమినేషన్ పక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. విశాఖలోని ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వద్ద ఓట్ల లెక్కింపు పక్రియ కొనసాగుతోంది. ఇప్పటివరకు ఉన్న సమాచారం ప్రకారం.. పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులునాయుడు కు 7,272 ఓట్లు రాగా.. కూటమి అభ్యర్థి రఘువర్మకు దాదాపు 6,900, విజయగౌరికి 5,900 ఓట్లు వచ్చాయి. ఉత్తరాంధ్రలో మొత్తంగా 20,783 ఓట్లకు గాను 19,813 ఓట్లు మాత్రమే చెల్లినవిగా అధికారులు గుర్తించారు. 2.3శాతం ఓట్లు చెల్లనివిగా మిగిలాయి. ఈ స్థానానికి మ్యాజిక్ నంబర్ 10,068 ఓట్లుగా నిర్ణయించారు. పీఆర్టీయూ అభ్యర్థి శ్రీనివాసులు నాయుడు, కూటమి అభ్యర్థి రఘువర్మలలో ఎవరైతే మ్యాజిక్ ఫిగర్ సాధిస్తారో వారిని విజేతగా ప్రకటిస్తారు. రెండో ప్రాధాన్యత ఓట్లు కూడా సరిపోకపోతే.. మూడో ప్రాధాన్యతకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 11గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మొత్తంగా 243 పోస్టల్ బ్యాలెట్లకు గాను 201 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు చెల్లగా.. 42 చెల్లనివిగా గుర్తించారు. ఆ తర్వాత జనరల్ బ్యాలెట్ ఓట్లలో చెల్లుబాటైనవి, కానివిగా విడదీస్తున్నారు. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తంగా 2,18,902 ఓట్లు పోల్ అవ్వగా.. సాయంత్రం 5గంటల వరకు 1.05లక్షల ఓట్లను చెల్లుబాటైన, చెల్లుబాటుకాని ఓట్లుగా విభజించారు. ఇంకా మిగతావి వేరు చేయాల్సి ఉంది. ఈ పక్రియ పూర్తయ్యాక అసలైన లెక్కింపు ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు పక్రియలో దాదాపు 700మంది కౌంటింగ్ సిబ్బంది మూడు షిఫ్టుల్లో పాల్గొంటున్నారు.

# తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్,కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి.

### ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య.



**కరీంనగర్, మార్చ్ 03** ఈనెల 16న కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరుగు తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్, కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య కార్మికులకు పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ లోని ఏఐటియుసి కార్యాలయంలో మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను సమ్మయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా మంది భవన నిర్మాణ రంగాలలో పనిచేస్తున్నారని, వీరందరికీ సమగ్రమైన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా ఏఐటియుసి పోరాటాలు చేసిందని ఆ పోరాటాల ఫలితంగా 1996లో ఆనాటి యు.డి.ఎఫ్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకువచ్చిందని, అన్ని రాష్ట్రాల్లో నిర్మాణ పనుల్లో ఒక్క శాతం సెస్ వసూల్ చేసి నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని రూపొందించడం జరిగిందని సమ్మయ్య అన్నారు. 2009 లో ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ఏర్పాటు అయిందని, రాష్ట్రాల పునర్విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కూడా సంక్షేమ బోర్డు ఏర్పాటు జరిగిందని ఈ బోర్డు లో 18 లక్షల సభ్యత్వం నమోదు అయిందని, సెక్స్ ద్వారా బోర్డుకు 25 వందల కోట్ల రూపాయలు సమకూర్చబడుతాయని అన్నారు. ప్రస్తుతం ఉన్న చట్టాన్ని దేశవ్యాప్తంగా ఒకే పద్ధతిలో తీసుకురావాలని, గుర్తింపు కార్డుల రెన్యువల్స్, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా, సాధారణ మరణాలకు 5 లక్షల రూపాయలు, పని వేళల్లో అంగవైకల్యం కలిగితే 6 లక్షల రూపాయలు, కార్మికుల కుటుంబాల పిల్లలకు పెళ్లిళ్ల కోసం 50 వేల రూపాయలు, ప్రసవాలకు 50 వేల రూపాయలు ఇవ్వడంతోపాటు 57 సంవత్సరాల నుండి ప్రతి కార్మికునికి 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, అన్ని రాష్ట్రాల్లో పనిచేసే కార్మికులందరికీ ఒకే విధమైనటువంటి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాలను సమ్మయ్య డిమాండ్ చేశారు. బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు అందించాలని, నిరుపేద కార్మిక కుటుంబాలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ హాస్పిటల్ ను ఏర్పాటు చేయాలని, వలస కార్మికుల వల్ల ఇక్కడి కూలీలకు పని దొరకకుండా పోతుందని, ఇక్కడి కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని జిల్లా అధికార యంత్రాంగం దీనిపై చర్యలు తీసుకోవాలని బుచ్చన్న యాదవ్ సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈనెల 16న కరీంనగర్ నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరుగు బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలు జయప్రదం చేయడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్,కన్ స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శి గన్నవరం రమేష్, మారగోని ప్రవీణ్ కుమార్ గౌడ్ హాజరవుతున్నారని బుచ్చన్న యాదవ్,సమ్మయ్య తెలిపారు. వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో బిల్డింగ్ కన్ స్ట్రక్షన్ నాయకులు కన్నం సదానందం, అనిశెట్టి చంద్రయ్య, జంగం కొమురయ్య, పూదరి ఓదయ్య, ఎండి ఖాజాపాషా, గోదారి లక్ష్మణ్,గడ్డి ఐలయ్య, గుండవేని ప్రవీణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గుగ్గిల్ల శ్రీకాంత్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి



**రాజన్న సిరిసిల్ల/తంగళ్ళపల్లి, :** తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో మొన్నటి రోజు అనారోగ్యంతో మరణించిన మండల కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షుడు గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్ తల్లి భాగ్యలక్ష్మి. వారి కుటుంబాన్ని సోమవారం నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులకు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ నాయకులకు కాం గ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. వీరి వెంట మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, పొన్నాల పర్శరములు, జూపల్లి రాజేశ్వర్ రావు, బైరినేని రాము బైరి రమేష్, కొత్త రవి, మిరాల శ్రీనివాస్ యాదవ్, బొద్దులరమేష్, తదితరులు పాలొన్నార్గు,

# ప్రజావాణికి 37 ఫిర్యాదులు.



**సంగారెడ్డి :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనిజడ్పీసీఈఓ జానకిరాం రెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 37 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జడ్పీసీఈఓ తో పాటు సివిల్ సప్లై రాజేశ్వర్, డీపీఓ సాయి బాబా,కలెక్టరేట్ ఏవో పరమేష్,లకు విన్న విస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని ఆయన అధికా రులకు సూచించారు. ఈ కార్య క్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారి కబ్జాకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోండి..

### మున్సిపల్ కమిషనర్ కు బిజెపి నేత మాసం గణేష్ ఫిర్యాదు



**కరీంనగర్, మార్చ్ 03**
కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ 9వ డివిజన్ పరిధిలోగల పాండురంగ పంక్షన్ హల్ గల్లీ నుండి బైపాస్ కు వెళ్లే రహదారిని నేడు కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని సోమవారం రోజున బిజెపి నాయకులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ మున్సిపల్ కమిషనర్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. 20 ఏళ్లుగా ఆ ప్రాంతం మీదుగా రాకపోకలు కొనసాగించే ప్రజలను నేడు ఇబ్బందులకు గురి చేయడానికి ప్రయత్నిస్తున్నారనీ, ప్రస్తుతం ఇక్కడి రహదారి స్థలం తమదేనంటూ కొందరు బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఈ విషయంపై లోగడ నేను అధికారులకు ఫిర్యాదు చేసి, సామాజిక మాధ్యమంలో పోస్ట్ పెట్టినందుకు నన్ను కూడా బెదిరించే ప్రయత్నం చేశారని మాసం గణేష్ ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే ఇక్కడి రహదారి ని తాజా మాజీ ప్రజా ప్రతినిధి అందదండలతో కబ్జా చేయడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారనీ, పాండురంగ ఫంక్షన్ హాల్ నుండి బైపాస్ కి వెళ్లే రహదారిని కబ్జా కు గురి కాకుండా మున్సిపల్ ఆధ్వర్యంలో తక్షణం తగిన చర్యలు తీసుకొని, స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని, రహదారి కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు కోవాలని ఆయన డివిజన్ ప్రజల పక్షాన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ సంబంధిత శాఖ అధికారులను పిలిచి వెంటనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.

# ఇమాంపూర్ లో ఘనంగా రేణుకా ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు

### - మాజీ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం ..



**తూప్రాన్, మార్చి03,**
తూప్రాన్ మండలం పరిధిలోని ఇమాంపూర్ గ్రామంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం రేణుకా ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు ఘనంగా వైభవంగా కనుల పండువగా నిర్వహించారు. తాజా మాజీ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమాంపూర్ గ్రామ గౌడ సంఘం నాయకులు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావు పెళ్లిరోజు సందర్భంగా సాయి ట్రస్టులో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం



**తూప్రాన్, మార్చి03,**
మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు- మంజుల దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ బీజేపీ పట్టణ అధ్యక్షులు భూమన్న గారి జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సాయిబాబా దేవాలయంలో బీజేపీ శ్రేణులు ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. దేవాలయంకు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి తూప్రాన్ మండల నాయకులు పోతారాజ్ శరత్, మధు భారతీయ జనతా పార్టీ కార్య కర్తలు పాల్గొన్నారు.

# మేకలదిన్నె ఎలిమెంటరీ స్కూల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పెట్టడమే మరిచిపోయిన హెచ్ఎం...!!





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండల పరిధిలో మేకల దీన్నే పంచాయతీ పరిధిలో ఉన్న 1 నుంచి 5వ తరగతి వరకు చదివే ఎలిమెంటరీ స్కూల్ లో పిల్లలకి పెట్టవలసిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం గత వారం రోజుల నుంచి పెట్టడమే మరిచిపోయిన పాఠశాల హెచ్ఎం రావిపూడి నాగేశ్వరరావు. తను మాత్రం గుంటూరు నుంచి రోజు పాఠశాలకు వస్తూ తాను క్యారేజీ తెచ్చుకుంటూ పిల్లల సంగతి మరిచిపోతూ నన్నెవరూ అడుగుతారులే అనే చందాన వ్యవహరించటం గమనార్హం. మేకల దీన్నే పంచాయతీలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మీద తీవ్ర వ్యతిరేకత ఉందని, పిల్లలకి పెట్టాల్సిన కనీస స్కూలు సౌకర్యాలు కల్పించకపోవడం. స్కూల్లో టైం టు టైం ఉండకపోవడం మధ్యాహ్నం రెండు గంటలకే స్కూలు మూసి వెళ్లిపోవడం జరుగుతుంది అని అక్కడ ప్రజలు తెలియజేశారు. చిన్నపిల్లల్ని భోజనం పెట్టకుండా ఆకలితో అలమటించడం జరుగుతుంది. కనీసం స్కూల్లో బోర్డు కూడా లేకుండా మధ్యాహ్న భోజన పథకం బోర్డు కూడా లేదు, స్కూల్లో ఉండాల్సిన నియమ నిబంధనలు పాటించకపోవడం ఆ స్కూల్కే దక్కింది. అతనికి మండల విద్యాశాఖ అధికారులు కొమ్ము కాయటం గమనార్హం. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు అధికార పార్టీ వాళ్ళని, ప్రతిపక్ష పార్టీ వాళ్ళని, ఇబ్బంది పెట్టడం జరుగుతుందని ప్రజలు తెలియజేశారు. హెచ్ఎం బాధ్యతారహిత్యం వల్ల పిల్లలకి మధ్యాహ్న భోజన పథకం అందటం లేదు. ప్రభుత్వ పాఠశాలకు వచ్చేవాళ్లు పేద ప్రజల పిల్లలు కాబట్టి హెచ్ఎం పట్టించుకోవడం లేదు. ఈ హెచ్ఎం పాఠశాలలో సరిగ్గా పిల్లలకి చదువు చెప్పకపోవడం వల్ల పేదవారైనా పిల్లల తల్లిదండ్రులు అప్పులు చేసి మరి కారంపూడి ప్రవేట్ విద్యా సంస్థలకు పంపించడం జరుగుతుంది. పాఠశాలలో మొత్తం విద్యార్థులు 21 మంది ప్రతిరోజూ 10 మంది కంటే ఎక్కువ కూడా పిల్లలు రావాకపోవటం, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు పూర్తిస్థాయిలో రాకపోయినా పాఠశాల హాజరు పట్టికలో ఫుల్ ప్రజెంట్ వేసుకుంటున్నాడని గ్రామ ప్రజలు తెలియజేశారు. పై అధికారులకు తప్పుడు నివేదికలు సమర్పించుతున్నాడని గ్రామ ప్రజలు తెలియజేశారు. ఈ హెచ్ఎం మీద జిల్లా స్థాయి అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు చర్యలు, తీసుకోవాలని గ్రామ ప్రజలు అనుకుంటున్నారు.

# తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ



**రాజన్నసిరిసిల్ల/తంగళ్ళపల్లి,**
తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను వేములవాడ సిరిసిల్ల ఇంన్చార్జి శేషాద్రిని రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులను పరిశీలించి పీఎస్ పరిధిలో నమోదు అయిన కేసుల రికార్డులను తనిఖీ చేసి, పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న దొంగతనాలు, గంజాయి స్మగ్లింగ్, రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణా మరియు ఇతర కేసుల గురించి వివరాలు తెలుసుకొని వాటి నిర్మూలన సంబంధించిన సూచనలు చేశారు. అలాగే రంజాన్ పండుగ సందర్భంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

# ఆంధ్రప్రదేశ్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లు విడుదల

### వాట్సాప్ ద్వారా హాల్ టికెట్లు డౌన్లోడ్





**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
మార్చి 2025 పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు సంబంధించిన హాల్ టికెట్లు సోమవారం మధ్యాహ్నం నుండి పాఠశాల ప్రధానోపాధ్యాయుల లాగిన్ లో అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డా. కె.వి.శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల, మార్చి-2025 హాల్ టిక్కెట్లను వాట్సాప్ - మన మిత్ర ద్వారా విద్యార్థులు నేరుగా డౌన్లోడ్ చేసుకునేలా తొలిసారిగా ప్రక్రియ ప్రారంభించామన్నారు.వాట్సాప్ లో ఇలా డౌన్లోడ్ చేసుకోవచ్చుఅభ్యర్థులు వారి వాట్సాప్ ద్వారా 9552300009 కి “హాయ్ “ అనే సందేశాన్ని పంపాలి.“చూస్ సర్వీస్ “ లేదా “సేవను ఎంచుకోండి”పై క్లిక్ చేయాలి.తర్వాత “ఎడ్యుకేషన్ సర్వీసెస్ “ లేదా “విద్యా సేవలు”ని ఎంచుకోండి.తర్వాత “ఎస్ఎస్సి హాల్ టికెట్ “ని ఎంచుకోండి. తర్వాత విద్యార్థి “అప్లికేషన్ నెంబర్ “ / “చైల్డ్ ఐడి “ మరియు పుట్టిన తేదీని నమోదు చేసి, స్ట్రీమ్ను ఎంచుకుని, మీ వాట్సాప్ నంబర్లో మీ హాల్ టికెట్ను స్వీకరించడానికి “కంఫర్మ్ “పై క్లిక్ చేయండి. వివరాలు సరి చూసుకోవాలి.పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షల, మార్చి-2025 హాల్ టిక్కెట్లను వాట్సాప్ - మన మిత్ర ద్వారా విద్యార్థులు నేరుగా డౌన్లోడ్ చేసుకునేలా తొలిసారిగా ప్రక్రియ ప్రారంభించామన్నారు.వాట్సాప్ లో ఇలా డౌన్లోడ్ చేసుకోవచ్చుఅభ్యర్థులు హాల్ టికెట్లో విద్యార్థుల వివరాలైన పేరు, పుట్టిన తేదీ, మాధ్యమం, ఫోటో, సంతకం, సబ్జెక్టులు మొదలైనవన్నీ పూర్తిగా సరిచూడాలని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ డా.కె.వి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. అభ్యర్థి వివరాల్లో సబ్జెక్టు సరిపోలకపోతే, సంబంధిత ప్రధానోపాధ్యాయులు వెంటనే డీర్బిగోవేగ్జామ్స్ ఏయాహు .కామ్ లేదా డీర్ బిగోవేగ్జామ్స్ ఏపీస్కూలేదు .ఇన్ ఇమెయిల్ ద్వారా దిగువ సంతకం చేసినవారి దృష్టికి తీసుకురావాలని సూచించారు.డైరెక్టర్ ప్రభుత్వ పరీక్షల విభాగం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

# అయ్యోరిపల్లిలో బావిలో పడిన మహిళను ప్రాణాలతో రక్షించిన అగ్నిమాపక సిబ్బంది



**రాజన్న సిరిసిల్ల/వేములవాడ,** వేములవాడ మున్సిపల్ పరిధిలోని అయ్యోరుపల్లి గ్రామానికి చెందిన నేదూరి భారత అనే మహిళ ప్రమాదవశాత్తు బావిలో పడటంతో వెంటనే అగ్నిమాపక శాఖ అధికా రులకు స్థానికులు సమాచారం అందించారు. వేములవాడ ఎస్ ఎఫ్ ఓ అనిల్ కుమార్ ఆధ్వ ర్యంలో సిబ్బంది ఘటన స్థానిక చేరుకుని ప్రాణాలకు తెగించి మహిళను మంచం సహా యంతో బావిలో నుంచి బయటకు తీసి వెంటనే 108 లో అస్పత్రికి తరలించారు. ఈ సంద ర్భంగా స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమా వేశంలో ఎస్ ఎఫ్ ఓ అనీల్ కుమార్, లీడింగ్ ఫైర్ మన్ రాజేంద్రప్రసాద్, ఫైర్ మ్యాన్ శంకర్, ప్రేమ్ చంద్, ఉపేందర్, చంద్రశేఖర్ ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'విస్తరాకుల్లో భోజనం' వివాదంపై క్లారిటీ ఇచ్చిన మందకృష్ణ



**విజయవాడ** :ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మరోసారి వార్తల్లో నిలిచారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవడి పెళ్లి రిసెప్షన్‌లో జరిగిన ఘటనపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగు తోంది. ఈ వేడుకలో రాజకీయ ప్రముఖు లందరికీ రాగి కంచాల్లో భోజనం వడ్డించగా, మందకృష్ణ మాదిగకు మాత్రమే విస్తరాకులో భోజనం ఇచ్చారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలు వైరల్ కావడంతో, మందకృష్ణ స్వయంగా స్పందించి పూర్తి క్లారిటీ ఇచ్చారు.తనపై తప్పుడు ప్రచారం జరుగుతోందని మందకృష్ణ మాదిగ స్పష్టం చేశారు. ఈ వివాదంపై స్పందించిన ఆయన, తాను 150 మంది కార్యకర్తలతో కలిసి పెళ్లి రిసెప్షన్‌కు హాజరయ్యానని తెలిపారు. వెంకయ్య నాయుడు బయట ఉంటే స్వయంగా తనను తీసుకెళ్లి వాళ్ల మనవడికి పరిచయం చేయించి ఆశీర్వదింప చేశారని మందకృష్ణ తెలిపారు. తనకు విజయవాడలో ఒక షెడ్యూల్ ప్రకారం మీటింగ్ కు వెళ్లాల్సిన పని ఉండడంతో వీఐపీల కోసం వేచి ఉండకుండా తన కార్యకర్తలతో కలిసి భోజనం చేసి వేడుకను వీడినట్లు వివరించారు. కార్యకర్తలో కలిసి విస్తరాకుల్లో తినకపోతే నాకే అవమానం అంటూ మందకృష్ణ చెప్పుకొచ్చారు.

"నేను హడావుడిగా వెళ్లిపోయాక వీఐపీలు రాగి కంచాల్లో భోజనం చేశారు. నా తర్వాత జరిగిన సంఘటనను ఆధారంగా చేసుకుని, నాపై తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదు. ఇది నా వ్యక్తిగత అవమానం కాదని స్పష్టం చేయా లనుకుంటున్నాను," అని మందకృష్ణ మాదిగ చెప్పారు.ఈ వివాదంపై ఆయన క్లారిటీ ఇవ్వ డంతో ఈ వ్యవహారంలో ఆయనపై జరుగుతున్నదంతా పుకారు అని మరింత స్పష్టతకు వచ్చి ంది. తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, నిజానిజాలను తెలుసుకోవడం ముఖ్యం అని మందకృష్ణ స్పష్టం చేశారు.

# డీకే శివ కుమార్ అవినీతి.. చంద్రబాబు రేవంత్ లపై బీఆర్ఎస్ సంచలన ఆరోపణలు



**కర్ణాటక:**కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌పై ఇటీవల ఎమ్మెల్యే మునిరత్న నాయుడు సంచలన ఆరోపణలు చేశారు. మునిరత్న, లోకాయుక్తకు రాసిన లేఖలో డీకే శివకుమార్... ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు , తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బంధువుల వద్ద కమిషన్ తీసుకొని కర్ణాటకలో కాంట్రాక్టులు ఇప్పిస్తు న్నారని పేర్కొన్నారు.ఈ ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాంగ్రెస్ హైకమాండ్ డీకే శివకుమార్‌పై సీరియస్‌గా ఉందని సమాచారం. అయితే ఈ ఆరోపణలపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నే క్రిశాంక్ సంచలన ఆరోపణలు చేశారు.కర్ణాటకలో సొంత పార్టీ ఎమ్మెల్యేనే ఆరోపణలు చేస్తే, కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఎంక్వైరీ చేయడం లేదని మన్నే క్రిశాంక్ ప్రశ్నిస్తున్నారు. ఎవరో చనిపోతే కేటీఆర్ ఎందుకు ఈ విషయంలో విచారణ చేయమని అడగట్లేదు అని మాట్లాడిన రేవంత్ రెడ్డి, ఈ బెంగళూర్ కాంట్రాక్టుల విషయంలో రేవంత్ రెడ్డి తన పై విచారణ చేయమని అడుగుతాడా? అని మన్నే క్రిశాంక్ ప్రశ్నించారు.కేపీసీ కంపెనీకి కర్ణాటకలో రూ. 210 కోట్ల కాంట్రాక్ట్ లభించిన విష యాన్ని గుర్తు చేస్తూ, కేపీసీ సీఎండీ అనిల్‌కుమార్ , తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోద రుడు తిరుపతిరెడ్డి మధ్య ఎలాంటి డీల్ జరిగిందన్నది వెల్లడించాలని మన్నే క్రిశాంక్ ప్రశ్ని ంచారు.ఈ పరిణామాలు కర్ణాటక రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి. అది చంద్రబాబు, రేవంత్ రెడ్డికి ముడిపెట్టి బీఆర్ఎస్ సంచలన ఆరోపణలు చేసింది. మరి డీకే శివకుమార్‌పై వచ్చిన ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చూడాలి.

# సినిమాను చూసి ఆరేళ్ల పాపను చంపేసిన మైనర్



**మహారాష్ట్ర** :ఆరేళ్ల చిన్నారిని హత్య చేసిన ఉదంతంలో నెలకొన్న పీటముడి వీడిపోయింది. అయితే.. ఈ కేసును విచారించిన పోలీసులు సైతం షాక్ తినే అంశాలు విచారణలో వెలుగుచూశాయి. మహారాష్ట్రలోని పాలిఘర్ ప్రాంతానికి చెందిన ఆరేళ్ల బాలిక మిస్సింగ్ కేసు నమోదైంది. ఆరేళ్ల సదరు బాలిక శనివారం సాయంత్రం నుంచి కనిపించట్లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులకు బాధిత బాలికను బంధువైన పదమూడేళ్ల మైనర్ కుర్రాడు తనతో తీసుకెళుతున్న విషయాన్ని గుర్తించారు.అతడ్ని ప్రశ్నించగా పోలీసుల్ని తప్పుదారి పట్టేలా చేశారు. ఇదిలా ఉండగా.. స్థానిక శ్రీరామ్ నగర్ గుట్టలో గుర్తు తెలియని చిన్నారి డెడ్ బాడీ ఉండటం.. మిస్ అయిన చిన్నారేనని గుర్తించారు. దీంతో మరోసారి మైనర్ బాలుడ్ని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. అర్థం లేని సమాధానాలు చెప్పినప్పటికి.. చివరకు అసలు విషయాన్ని వెల్లడించారు.తన బంధువైన ఆరేళ్ల పాపను అందరూ ముద్దు చేయటాన్ని తట్టుకోలేకపోయాడు. ఈర్షకు గురైన అతడు.. బాలీవుడ్ మూవీ రామన్ రాఘవ్ మూవీలోని సీరియస్ కిల్లర్ ను స్ఫూర్తిగా తీసుకొన్నారు. చిన్నారికి మాయ మాటలు చెప్పి తనతో తీసుకెళ్లాడు. గుట్ట మీద తీసుకెళ్లి గొంతు కోసి హతమార్చాడు. ఆ తర్వాత బండరాయితో ఆమె ముఖాన్ని ఛిద్రం చేశాడు. మైనర్ బాలుడు చెప్పిన విషయాల్ని విన్న బాధిత కుటుంబం షాక్ కు గురైంది. తమతో ఉండే ఒక చిన్న పిల్లాడు ఇంత దారుణంగా చిన్నారిని హత్య చేయటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఉదంతం స్థానికంగా సంచలనంగా మారింది.

# బీఎస్పీని చీల్చే కుట్ర.. మేనల్లుడిని సాగనంపిన మాయావతి



**ఉత్తరప్రదేశ్:**'చేసిన డ్యామేజ్ చాలు.. ఇక పార్టీ నుంచి దయచేయు' అంటూ సొంత మేనల్లుడినే బీఎస్పీ నుంచి బహిష్కరించి షాక్ ఇచ్చింది ఆ పార్టీ అధినేత్రి మాయావతి. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి తీసుకున్న ఈ సంచలన నిర్ణయం చర్చనీయాంశమైంది. తన రాజకీయ వారసుడిగా ప్రచారం సాగిన మేనల్లుడు ఆకాష్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. పార్టీలోని అన్ని పదవుల నుంచి ఆయనను తొలగించిన మరుసటి రోజునే ఈ నిర్ణయం ప్రకటించారు. ఆకాష్ ఆనంద్‌కు పార్టీ షోకాజ్ నోటీసు పంపగా ఆయన స్పందన 'స్వార్థపూరితమైనది, అహంకారపూరితమైనది' అని మాయావతి తీవ్రంగా విమర్శించారు.- అశోక్ సిద్ధార్థ్ ప్రభావంమాయావతి ప్రకటన ప్రకారం.. ఆకాష్ ఆనంద్‌పై ఇప్పటికే బహిష్కరించబడిన మామ అశోక్ సిద్ధార్థ్ ప్రభావం ఉన్నట్లు స్పష్టమైంది. "ఆకాష్ తన చర్యలపై పశ్చాత్తాపం చెంది, రాజకీయ పరిపక్వతను ప్రదర్శించాలి. కానీ ఆయన అందుకు విరుద్ధంగా మామ అశోక్ తో కలిసి పార్టీని విభజించాలని కుట్ర చేస్తున్నారు. ఇది పశ్చాత్తాపం కాదు, స్వార్థం.. అహంకారానికి నిదర్శనం" అని మాయావతి ఎక్స్‌లో పేర్కొన్నారు.- బీఎస్పీ పునాది విలువలుబాబా సాహెబ్ డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ ఆత్మగౌరవ ఉద్యమం, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ అనుసరించిన క్రమశిక్షణా సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని, ఆకాష్ ఆనంద్‌ను పార్టీ నుంచి బహిష్కరించడం అనివార్యమైందని మాయావతి తెలిపారు. మామ అశోక్ సిద్ధార్థ్‌ను బహిష్కరించిన విధంగానే ఆకాష్ ఆనంద్ విషయంలో కూడా అదే నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. బహుజన్ సమాజ్ పార్టీలో విభజన కుట్రఇటీవల మాయావతి, ఆకాష్ ఆనంద్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు.

# రాష్ట్రంలో ఆ మూడు జిల్లాలే టాప్.. చివరి జిల్లా ఏదంటే?




**హైదరాబాద్** :దేశ అభివృద్ధి స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీపీ) పై ఆధారపడి ఉంటుంది. జీడీపీ పెరిగితే, దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుంది. ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం దేశ జీడీపీపై నివేదికను విడుదల చేస్తుంది. అంతే కాకుండా రాష్ట్రాలు , జిల్లాల వారీగా కూడా కేంద్ర ఆర్థిక శాఖ నివేదికలను అందిస్తుంది. తాజాగా విడుదలైన 202223 సంవత్సరానికి సంబంధించిన నివేదికలో, తెలంగాణలో కేవలం మూడు జిల్లాలు మాత్రమే ఆర్థికంగా ముందంజలో ఉన్నట్లు వెల్లడైంది. రాష్ట్రంలో మొత్తం 33 జిల్లాలు ఉండగా, వీటిలో మూడే అత్యుత్తమ స్థానాల్లో నిలిచాయి.1. రంగారెడ్డి జిల్లారంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌ను చుట్టుముట్టి ఉంటుంది. ఇది ఐటీ కారిడార్‌లు (గచ్చిబౌలి, మాదాపూర్), పారిశ్రామిక ప్రాంతాలు (షామీర్‌పేట్), రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి కీలక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చెందింది. ఈ జిల్లా రాష్ట్ర జీడీపీ లో కీలక పాత్ర పోషిస్తుంది. జిల్లా స్థూల జాతీయ ఉత్పత్తి (జీడీడీపీ) రూ.2.85 లక్షల కోట్లుగా ఉంది. ఇది రాష్ట్రంలో మొదటి స్థానాన్ని సాధించింది.2. హైదరాబాద్ జిల్లాహైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర రాజధాని మాత్రమే కాకుండా, ఆర్థిక కార్యకలాపాల ముఖ్య కేంద్రంగా ఉంది. ఇక్కడ ఐటీ, ఫార్మా, రియల్ ఎస్టేట్, సేవా రంగాలు అభివృద్ధికి దోహదం చేస్తున్నాయి. రాష్ట్ర స్థూల జాతీయ ఉత్పత్తిలో దాదాపు 54% వాటా ఈ జిల్లాకే చెందింది. హైదరాబాద్ జిల్లా జీడీడీపీ రూ.2.30 లక్షల కోట్లుగా ఉంది, ఇది రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది.ఈ జిల్లా హైదరాబాద్ మహానగరానికి సమీపంలో ఉండి, ఐటీ, తయారీ రంగాలు, వాణిజ్య కార్యకలాపాలతో వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఉప్పల్, కుషాయిగూడ వంటి ప్రాంతాలు దీని ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తున్నాయి. మెడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా జీడీడీపీ రూ.88,940 కోట్లుగా ఉంది, దీని వలన ఇది మూడో స్థానంలో నిలిచింది.- మిగతా జిల్లాల స్థితిగతులు:4. సంగారెడ్డి జిల్లాజీడీడీపీ: రూ. 35,717 కోట్లుకారణం: పారిశ్రామిక అభివృద్ధి , హైదరాబాద్‌కు సమీపంలో ఉండటం.5. నల్గొండ జిల్లాజీడీడీపీ: రూ. 27,304 కోట్లుకారణం: వ్యవసాయం , చిన్న తరహా పరిశ్రమలు.- చివరి స్థానంలో ఉన్న జిల్లా: ములుగు జిల్లాజీడీడీపీ: రూ. 3,500 కోట్లుకారణం: తక్కువ పారిశ్రామిక జిల్లా.. పరిమిత వాణిజ్య కార్యకలాపాలు.

ఈ జాబితాలో ప్రస్తావించిన టాప్ 5 జిల్లాలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. మిగిలిన జిల్లాల ఆర్థిక ఉత్పత్తి వాటా గణనీయంగా తక్కువగా ఉంది. ఈ ర్యాంకులు 'సోషియో%-%ఎకనామిక్ ఔట్‌లుక్ 2024' నివేదిక , ఇతర వనరుల ఆధారంగా రూపొందించబడ్డాయి.

# బార్డర్ దాటుతూ.. ఇజ్రాయెల్ కాల్పుల్లో కేరళ వాసి మృతి!



**కేరళ/తిరువనంతపురం** : జోర్డాన్ నుంచి అక్రమంగా ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించే ప్రయత్నంలో ఉన్న భారతీయుడిపై ఇజ్రాయెల్ భద్రతా దళాలు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో కేరళలోని తిరువనంతపురం జిల్లాకు చెందిన 47 ఏళ్ల థామస్ గాబ్రియేల్ ప్రాణాలు కోల్పోయారు. గాబ్రియేల్, కేరళలో రిక్షా డ్రైవర్‌గా పని చేస్తూ టూరిస్ట్ వీసాపై జోర్డాన్ వెళ్లారు. అయితే, అక్కడి నుంచి ఇజ్రాయెల్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించగా, భద్రతా సిబ్బంది కాల్పులు జరిపారు.భారత రాయబార కార్యాలయం గాబ్రియేల్ కుటుంబానికి ఈ-మెయిల్ ద్వారా ఈ విషయాన్ని తెలియజేసింది. ఫిబ్రవరి మొదటి వారంలో టూరిస్ట్ వీసాపై జోర్డాన్ వెళ్లిన గాబ్రియేల్, అక్కడి నుంచి ఇజ్రాయెల్‌కు వెళ్లాలని యత్నించారని, అయితే ఈ విషయం తమకు తెలియదని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.ఫిబ్రవరి 10న భద్రతా దళాలు గాబ్రియేల్‌ను ఆపేందుకు ప్రయత్నించగా, ఆయన సహకరించలేదని, అందుకే కాల్పులు జరపాల్సి వచ్చిందని ఈ-మెయిల్‌లో పేర్కొన్నారు. తలలో బుల్లెట్ తగిలి అక్కడికక్కడే మరణించారని, అనంతరం ఆయన మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. అయితే, ఏ ఆస్పత్రిలో ఉంచారనే విషయం తెలియజేయలేదని భారత రాయబార కార్యాలయం పేర్కొంది.గాబ్రియేల్ చివరిసారిగా ఫిబ్రవరి 9న కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడారని, అప్పటి నుంచి ఎలాంటి సంబంధం లేకుండా పోయిందని ఆయన బంధువులు తెలిపారు. "అతను సురక్షితంగా ఉన్నాడని అనుకున్నాం. కానీ, అకస్మాత్తుగా కాల్ చేసి కట్ చేశాడు. ఆ తర్వాత నుంచి ఎలాంటి సమాచారమూ లేదు," అని వారి కుటుంబ సభ్యుడు తెలిపారు.జోర్డాన్‌లోని భారత రాయబార కార్యాలయం ట్విట్టర్ ద్వారా, "దురదృష్టవశాత్తు ఒక భారతీయుడు ఈ ఘటనలో మృతిచెందాడు. మృతదేహాన్ని చేస్తున్నాం" అని పేర్కొంది.

# మండలిలో రుషికొండ... ఢీ అంటే రెడీ!



**విశాఖ** :శాసనమండలిలోనే బడ్జెట్ సమావేశాలు రాజకీయ రచ్చను రేపుతున్నాయి. మండలిలో వైసీపీ తరఫున లీడర్ ఆఫ్ అపోజిషన్ గా సీనియర్ నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఉన్నారు. ఆయన అధికార టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని తనదైన అనుభవంతో ఇరుకున పెడుతున్నారు.ఇదిలా ఉంటే సోమవారం జరిగిన మండలి సమావేశంలో విశాఖ రుషికొండ భవనాల వ్యవహారం మీద అధికార విపక్షాల మధ్య మాటల మంటలే చెలరేగాయి. ఏపీలో అమరావతి రాజధాని ప్రాంతంలో తాత్కాలిక భవనాలకు పెద్ద ఎత్తున ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేశారని వైసీపీ ఎమ్మెల్సీలు విపర్శించారు. దాంతో అధికార కూటమి నుంచి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం అయింది విశాఖలో రుషికొండ భవనాలకు ప్రజా ధనం దుర్వినియోగం చేయలేదా అని కూటమి పక్షం నుంచి విమర్శలు వచ్చాయి. దానికి బొత్స బదులిస్తూ రుషికొండ భవనాల విషయంలో అవినీతి జరిగింది అన్నది కనుక ఉంటే సమగ్రమైన విచారణ జరిపించాలని సవాల్ చేశారు. తప్పు ఎవరు చేసినా ప్రజల ముందు దోషులుగా నిలబెట్టాలని ఆయన కోరారు. అంతే తప్ప రుషికొండ మీద అవినీతి అని చెప్పడం బురద జల్లి పోవడమేంటి అని ఆయన నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వ భవనంగా దానిని నిర్మించామని కూటమి ప్రభుత్వం దానిని వాడుకోలేకపోతోందని బొత్స ఎద్దేవా చేశారు. రుషికొండ మీద పర్యావరణం దెబ్బ అని అంటున్నారని అంతకు ముందు అక్కడ టూరిజం వారి హరితా భవనాలు కట్టించలేదా అని ప్రశ్నించారు. రుషికొండ భవనాలను నిర్మించిన కాట్రాక్టర్లకు బిల్లులు ఎందుకు చెల్లించారని ఆయన ప్రశ్నించారు.దానికి మంత్రి అచ్చెన్నాయుడు బదులిస్తూ రుషికొండ భవనాలకు చెల్లింపు కాదని అదే కాంట్రాక్టర్ వేరే పనులు చేసినందున వాటికి మాత్రమే వంద కోట్లు చెల్లించామని చెప్పారు. తమది కక్ష సాధింపు ప్రభుత్వం కాదని అందుకే వైసీపీ హయాంలో నిర్మాణాలు చేసినా బిల్లులు చెల్లించామని అన్నారు.ఇదిలా ఉంటే అమరావతి సచివాలయం ఇతర భవనాలు తాత్కాలికమైనవి అని వాటి కోసం అప్పట్లో 10 లక్షల కోట్ల రూపాయలు చెల్లించి కట్టడం ప్రజా ధనం వృధా కాదా అని బొత్స ప్రశ్నించారు. తాత్కాలిక భవనాలు అని ఎవరు చెప్పారని కూటమి సభ్యులు నిలదీశారు. ఈ రోజున కూటమి ప్రభుత్వం శాశ్వత భవనాలు వేరే చోట టెండర్లు పిలిచినపుడు ఇవి తాత్కాలికమైనవి అవుతాయి కదా మీరే అంతా చేస్తూ చెబుతూ మమ్మల్ని అంటారేమిటి అని బొత్స అన్నారు.

ఈ భవనాలూ ఉంటాయి ఆ భవనాలూ ఉంటాయి. రెండూ ప్రభుత్వానివే రెండూ శాశ్వతమైనవే అని కూటమి నుంచి మంత్రులు బదులిచారు. పెద్ద ఇల్లు చిన్న ఇల్లు మాదిరిగా ఇన్ని కట్టడాలూ ఇన్ని భవనాలూ అవసరమా అని బొత్స నిలదీశారు. ఈ విధంగా ప్రభుత్వం ప్రజల సొమ్ము విచ్చలవిడిగా ఖర్చు చేయడం భావ్యమా అని కూడా ప్రశ్నించారు. మరి ప్రజా వేదిక ప్రజల సొమ్ముతో కట్టినదే కదా దానిని ఎందుకు కూల్చారు అని టీడీపీ ఎమ్మెల్సీ అనూరాధ విపక్ష వైసీపీని ప్రశ్నించారు. ఇలా సభలో బడ్జెట్ మీద చర్చ కంటే ఇతర అంశాలు రాజకీయ ప్రస్తావనలు సవాళ్ళూ ప్రతిసవాళ్ళ మీదనే చర్చ సాగడం విశేషం.మరో వైపు చూస్తే సభ నుంచి బయటకు వచ్చిన బొత్స మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ ప్రభుత్వం సరైన సమాధానాలు చెప్పలేక మండలిలో కుప్పిగంతులు వేసిందని విమర్శించారు. అవినీతి చేశామని వైసీపీ ప్రభుత్వం మీద విమర్శలు చేస్తున్నారని దేని విషయంలో అవినీతి జరిగిందో విచారణ జరిపించడంలో ఎందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు వెనకంజ వేస్తున్నారని ప్రశ్నించారు. తాము ప్రజల పక్షంగా ఉంటామని సభలో కూటమి సర్కార్ విధానాలను ఎండగడతామని స్పష్టం చేశారు. చట్ట సభలను రాజకీయాల కోసం కూటమి ప్రభుత్వ పెద్ద వినియోగించుకోవాలని చూస్తే తాము వారిని నిలువరిస్తామని ఆయన అన్నారు.

# గెలుపు బాటలో ఆలపాటి..

## వైసీపీని నమ్మి మునిగిన కేఎస్!



**కృష్ణా** :కూటమిని నమ్మి రంగంలోకి దిగిన వారు ఒకరు.. వైసీపీ నమ్ముకుని పోరుబాట పట్టిన వారు మరొకరు. ఇప్పుడు ఫలితం చూస్తే.. కూటమికే అనుకూలంగా ఉండడంతో వైసీపీని నమ్ముకుని రంగంలోకి దిగిన నాయకుడు.. ఈసురోమం టునాడు. ఇదీ.. తాజాగా ఏపీలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తెరమీదకు వచ్చిన అంశం. రెండు గ్రాడ్యుయేట్ స్థానాల్లో ఒకటి ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పరిధిలో ఉంది. ఈ నియోజకవర్గంలో కూటమి తరఫున మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకుడు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేశారు. తాజాగా ఆయన ఫామ్‌లో ఉన్నారు. బలమైన ఓట్లతో దూసుకుపోతున్నారు.ఇక, పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానంలో పోటీ ఉన్న మరో బలమైన నాయకుడు కేఎస్ లక్ష్మణరావు. ఈయన వైసీపీ అండతో రంగంలోకి దిగారు. కానీ, ఈయన పరిస్థితి డోలాయమానంలో పడిపోయింది. వాస్తవానికి వైసీపీ అండగా ఉండకపోతేనే.. ఆయనకు మేలు జరిగి ఉండేదేమో.. అన్న కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ స్థానంలో జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియంలో 28 టేబుళ్ళ లో మొదటి రౌండులో 28,312 ఓట్లు లెక్కింపు పూర్తి అయ్యే సమయానికి చెల్లుబాటు అయిన ఓట్లు 25242గా తేలగా.. చెల్లని ఓట్లు 3070గా తేల్చారు.వీరిలో కూటమి తరఫున పోటీలో ఉన్న అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ 17,194 ఓట్లు కైవసం చేసుకున్నారు. ఇక, వైసీపీ మద్దతుతో రంగంలోకి దిగిన పిడిఎఫ్ అభ్యర్థి కే ఎస్ లక్ష్మణరావు 7214 ఓట్లతో చాలా వెనుకబడ్డారు. ప్రధాన అభ్యర్థులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, కేఎస్ లక్ష్మణ రావు మధ్య 9980 ఓట్ల వ్యత్యాసం ఉండడంతో ఆలపాటి విజయం నల్లేరుపై నడకే అన్నట్టుగా పరిస్థితి మారింది. అంతేకాదు.. వైసీపీ మద్దతు కారణంగానే లక్ష్మణరావు వెనుకబడ్డారా? అనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతుండడం గమనార్హం. కాగా.. తుది ఫలితం వెల్లడించేందుకు సమయం ఉంది.

# వరంగల్ ఎయిర్ పోర్ట్ కు బీఆర్ఎస్ సహకరించలేదు.. బాంబుపేల్చిన రామ్మోహన్ నాయుడు!



భారత పౌర విమానయాన శాఖ గత వారం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండవ విమానాశ్రయాన్ని కేటాయిస్తూ.. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న వరంగల్ ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనను చివరకు ఆమోదించింది. ఈ విషయాన్ని పౌర విమానయాన మంత్రి రామ్ మోహన్ నాయుడు మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటుకు సహకరించలేదని, భూసేకరణకు సహాయపడలేదని వెల్లడించారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా గత ప్రభుత్వ వైఖరి ఉందని ఆయన దుయ్యబట్టారు.."వరంగల్ ఎయిర్ పోర్టుపై కాంగ్రెస్, బీజేపీ ఎవరైనా క్రెడిట్ తీసుకోవచ్చు, కానీ ప్రజలకు వాస్తవం తెలియాలి. వరంగల్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ ఆ ప్రాంతం యొక్క చారిత్రాత్మక ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. విమానాశ్రయాల ప్రాధికార సంస్థ దీన్ని అభివృద్ధి చేస్తుంది. మేము దీనిని 2.5 సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని మంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు.కొంతమంది బీఆర్ఎస్ నేతలు వరంగల్ ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్‌కు క్రెడిట్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్న వేళ.. సంబంధిత కేంద్రమంత్రి అసలు నిజాన్ని వెల్లడించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనకు వ్యతిరేకంగా వ్యవహ రించిన విషయాన్ని ఆయన స్పష్టంగా బయటపెట్టారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గతంలో ఉడాన్ స్కీమ్ కింద మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నప్పటికీ, అప్పటి రాష్ట్ర ప్రభుత్వ సహకారం అందలేదు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. పెద్ద విమానాలు ల్యాండ్ కావడానికి అదనంగా 280 ఎకరాలు కేటాయించాలని గత ప్రభుత్వాన్ని కోరినా వారు పట్టించుకోలేదన్నారు.జ్యోతిరాధిత్య సింధియా ఎంత కోరినా ల్యాండ్ ఇవ్వలేదని .. రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరైన సహకారం.. కదలిక రాలేదని రామ్మోహన్ నాయుడు తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కూడా ఇవ్వలేదని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇదే విషయం సూచిస్తే నవంబర్ లో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇచ్చి భూమి కేటాయించారని తెలిపారు. ప్రస్తుతం ఈ ఎయిర్‌పోర్ట్‌ను ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు. టెర్మినల్ బిల్డింగ్ డిజైన్ కాకతీయుల గొప్ప చరిత్రను ప్రతిబింబించేలా రూపొందించనున్నారు.వరంగల్ ఎయిర్ పోర్ట్ జాప్యంపై రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చాలా ఉదారంగా, రాజనీతిజ్ఞతతో వ్యవహరించారని రామ్ మోహన్ నాయుడు అన్నారు. "నేను బాధ్యతలు స్వీకరిస్తున్నప్పుడు, చంద్రబాబు గారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండింటిని సమానంగా చూడాలని సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నారు. దానికి అనుగుణంగా, తెలంగాణ ప్రజల కోరిక అయిన వరంగల్ ఎయిర్‌పోర్ట్‌ను మంజూరు చేశాం," అని నాయుడు తెలిపారు.

# కాంగ్రెస్ మహిళా నేత హిమాని కేసులో షాకింగ్ ట్విస్ట్.. నిందితుడు ఎవరంటే?

**హర్యానా :**హర్యానాలో కాంగ్రెస్ మహిళా నేత హిమాని నర్వాల్ దారుణ హత్యకు గురవడం తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ హత్య కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, హిమాని హత్య కేసులో సోమవారం ఓ వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు ఢిల్లీకి చెందిన వ్యక్తిగా గుర్తించబడగా, అతడు హిమాని సన్నిహితుడు అని పోలీసులు అనుమానిస్తున్నారు.– హిమాని హత్య కేసులో కీలక మలుపుహిమాని నర్వాల్ హత్య కేసులో అరెస్టయిన నిందితుడి వివరాలను పోలీసులు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. అయితే, అతని వద్ద నుంచి హిమాని మొబైల్ ఫోన్, ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు విచారణలో నిందితుడు హిమాని స్నేహితుడిగా, అత్యంత సన్నిహితుడిగా ఉన్నట్టు తేలింది. అంతేకాదు అతడు హిమాని నివాసానికి సమీపంలోనే ఉంటున్నాడని సమాచారం. హిమాని అతడిని బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసిందని కొన్ని ఆరోపణలు కూడా వెలువడుతున్నాయి. ఈ అంశంపై మరింత సమాచారం కోసం దర్యాప్తు కొనసాగుతోంది. హత్యకు దారితీసిన ఘటనహిమాని నర్వాల్ గత శనివారం హత్యకు



గురయ్యారు. హత్య అనంతరం దుండగులు ఆమె మృతదేహాన్ని సూట్ కేసులో మూటగట్టి ఓ నిర్మానుష ప్రాంతంలో పడేశారు. రోహతక్ జిల్లాలోని సంప్లా బస్టాండ్ సమీపంలో ఓ అనుమానాస్పదమైన సూట్ కేసు కనపడటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు కేసును పరిశీలించగా, అందులో హిమాని మృతదేహం బయటపడింది. మృతదేహంపై గాయాలున్నాయని, ప్రత్యేకించి మెడపై గాయాలు ఉన్నాయని పోలీసులు గుర్తించారు. దీంతో, ఇది హత్యేనని స్పష్టమైంది.– హిమనీ తల్లి సంచలన ఆరోపణలు హిమాని నర్వాల్ గతంలో కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్రలో చురుగ్గా పాల్గొన్నారు. ఆమె కాంగ్రెస్ పార్టీలో పదేళ్లుగా సేవలందించినట్లు తెలిసింది. హిమాని హత్యపై ఆమె తల్లి సవిత తీవ్ర ఆరోపణలు చేశారు. తన కూతురు కాంగ్రెస్‌లో ఎదుగుదలను తట్టుకోలేక కొందరు నేతలే హత్య చేయించారని ఆమె ఆరోపించారు. పార్టీలో కొంతకాలంగా గొడవలు, వాగ్వాదాలు జరుగుతున్నాయని, తన కూతురు తనతో చెప్పేదని తెలిపారు. హిమాని హత్యపై న్యాయం జరిగే వరకు ఆమె అంత్యక్రియలు చేయనని తల్లి స్పష్టం చేశారు.– దర్యాప్తు వేగవంతంహిమాని నర్వాల్ హత్య కేసును వీలైనంత త్వరగా ఛేదించేందుకు పోలీసులు ప్రత్యేక దర్యాప్తు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. సంప్లా డీఎస్పీ రజనీష్ కుమార్ మాట్లాడుతూ, బాధితురాలి కుటుంబం ఢిల్లీలో ఉండగా, హిమాని ఒంటరిగా హర్యానాలో ఉంటున్నారని వెల్లడించారు. ఈ హత్య కేసులో మరిన్ని నిజాలు త్వరలో వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.హిమాని హత్య కేసు రాజకీయంగా పెద్ద దుమారాన్ని రేపుతోంది.

# చరిత్రలో తొలిసారి చంద్రుడిపై ఒక ప్రైవేటు సంస్థ ల్యాండర్



**అమెరికా:**చంద్రుడిపై ఒక ప్రైవేటు సంస్థ సొంతంగా కాలు మోసింది. ప్రపంచ చరిత్రలో తొలిసారి చోటు చేసుకున్న ఈ ఘటనతో అంతరిక్ష ప్రయోగాలు.. మరీ ముఖ్యంగా చంద్రుడి మీద ఆవాసానికి జరుగుతున్న ప్రయత్నాల్లో మరో ముందడుగు పడినట్లుగా చెప్పాలి. అమెరికాకు చెందిన ఫైర్ ఫ్లై ఏరో స్పేస్ సంస్థకు చెందిన 'బ్లూ ఘోస్ట్' ల్యాండర్ ఆటోపైలట్ విధానంలో చంద్రుడిపై నెమ్మదిగా ల్యాండ్ అయ్యింది.చంద్రుడి ఈశాన్య కొనవైపు.. పురాతన అగ్నిపర్వత సానువుల్లో దీన్ని ల్యాండ్ చేసినట్లుగా చెబుతున్నారు. దశాబ్ద కాలం క్రితం పుట్టిన ఈ అంకుర సంస్థ తాజాగా హిస్టరీ క్రియేట్ చేసిందని చెప్పాలి. బ్లూ ఘోస్ట్ ల్యాండింగ్ లో పలు గండాల్ని తప్పించుకున్నట్లుగా ఫైర్ ఫ్లై ఏరో స్పేస్ సంస్థ చీఫ్ ఇంజనీర్ విల్ కోగన్ వెల్లడించారు. ఇప్పటివరకు పలు దేశాలకు చెందిన ప్రైవేటు సంస్థలు చంద్రునిపై ల్యాండర్లను దింపే విషయంలో ప్రయత్నించి ఫెయిల్ అయ్యాయి.ఆదుపు తప్పటం.. క్రాష్ ల్యాండింగ్.. కూలిపోవటం.. ఒరిగిపోవటం లాంటి అపశ్రు తులతో ఇంతకాలం చంద్రుడి మీద ఒక ప్రైవేటు సంస్థకు చెందిన ల్యాండర్ సేఫ్ గా ల్యాండ్ అయిన పరిస్థితి లేదు. అందుకు భిన్నంగా తాజాగా ఒక ప్రైవేటు సంస్థ ఈ ఘనతను సాధించటం విశేషం. మరో ఆసక్తికరమైన విషయం ఏమంటే.. ప్రపంచంలో ఎన్నో దేశాలు ఉన్నప్పటికి చంద్రుడిపై విజయవంతంగా ల్యాండర్ ను దించిన దేశాల జాబితా కూడా పరిమితమే. ఆ ఘనతను సాధించిన దేశాల్లో అమెరికా.. రష్యా.. చైనా.. భారత్.. జపాన్ లు మాత్రమే ఉన్నాయిఇంతకూ చంద్రుడిపై ల్యాండ్ అయిన ల్యాండర్ కు పెట్టిన బ్లూ ఘోస్ట్ పేరులో విశేషం ఏమిటన్నది చూస్తే.. అమెరిరకాలో అరుదైన పేడ పురుగు జాతి అయిన బ్లూ ఘోస్ట్ పేరును పెట్టారు. చంద్రుడిపై ల్యాండ్ అయిన అరగంటకే తాను ల్యాండ్ అయిన పరిసరాల ఫోటోల్ని తీసి అమెరికాలోని ఆస్టిన్ నగరంలో ఉన్న సంస్థ మిషన్ కంట్రోల్ కేంద్రానికి పంపింది. నాలుగు కాళ్ల ఈ ల్యాండర్ ఎత్తు 2 మీటర్లు కాగా వెడల్పు 3.5 మీటర్లు.జనవరి 15న ఫ్లోరిడాలోని అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి దీన్ని ప్రయోగించారు. చంద్రుడిపై ధూళిని ఈ ల్యాండర్ పరీక్షించనుంది. పది అడుగుల లోతు రంధ్రం చేసి అక్కడి మట్టిని పరిశీలించనుంది. నాసా వ్యోమగాముల స్పేస్ సూట్ పై పేరుకుపోయే చంద్రధూళిని దులిపేసే పరికరం పని తీరును కూడా అక్కడ టెస్టు చేశారు.ఇదిలా ఉండగా.. ఈ గురువారం ఇంట్యూటివ్ మెషీన్స్ సంస్థకు చెందిన నాలుగు మీటర్లు ఎత్తైన ల్యాండర్ ను ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నారు. దక్షిణ ధ్రువానికి వంద మైళ్ల దూరంలో దీన్ని ల్యాండ్ చేయాలని భావిస్తున్నారు. గత ఏడాది ఇదే ప్రాంతంలో ఒక ల్యాండర్ ను విజయవంతంగా దించినా.. ఆ క్రమంలో ఒక కాలు విరగటంతో అది నిరుపయోగంగా మారింది. రెండేళ్ల క్రితం ఈ సంస్థ ఒక ల్యాండర్ ను ప్రయోగించినా అది వేగంగా ఢీ కొని చంద్రునిపై కూలిపోయింది. జపాన్ కు చెందిన ఐస్పేస్ సంస్థ ల్యాండర్ కూడా త్వరలో చంద్రుడిపై ప్రయోగానికి సిద్ధమవుతోంది.

# "జనాలు అడుక్కోవడానికి అలవాటు పడ్డారు"

**మధ్యప్రదేశ్:**అక్కడితో కూడా ఆగకుండా.. ఇలా అడుక్కునేందుకు అలవాటు పడిన వారిపైక్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టం తేవాల్సిన అవసరం

దేశంలోని ప్రజలు అడుక్కోవడానికి అలవాటు పడ్డారంటూ... కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత మధ్యప్రదేశ్ పంచాయతీ, గ్రామాణభి వృద్ధి శాఖ మంత్రిగా ఉన్న ప్రహ్లాద్ సింగ్ తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇచ్చింది తీసుకోరు. ఇంకాకావాలి.. ఇంకా కావాలని దురాశకు పోతారు. ప్రభుత్వం నుంచి ప్రతీదీ అడుక్కోవడానికి అలవాటుపడుతున్నారు అని ఆయన వ్యాఖ్యానించా రు. అంతేకాదు.. ఇలా అడుక్కునే లక్షణం మానుకోవాలని గీతోపదేశం చేశారు. అక్కడితో కూడా ఆగకుండా.. ఇలా అడుక్కునేం దుకు అలవాటు పడిన వారిపైక్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టం తేవాల్సిన అవసరం ఉందన్నారు.హామీలు అమలు చేయమన్నందుకు..గత ఏడాది జరిగిన మధ్య ప్రదేశ్ ఎన్నికల్లో బీజేపీ విజయం దక్కించుకుంది. ఈ క్రమంలో బీజేపీ నాయకులు పలు హామీలు గుప్పించారు. అయితే.. కొన్నింటిని అమలు చేసినా.. చాలా



వరకు పెండింగులో ఉండిపోయాయి. ఈ నేపథ్యంలో తాజాగా మంత్రి ప్రహ్లాద్ సింగ్.. రత్నగిరి జిల్లా సుథలియా టౌన్‌లో పర్యటించారు. ఈ నేపథ్యంలో స్థానిక విపక్ష నాయకులతో కలిసి ప్రజలు ఆయనను ఎన్నికల హామీలపై ప్రశ్నించారు. అదేవిధంగా రహదారుల దుస్థితిని కూడా ప్రశ్నించారు. తమకు ఇస్తామన్న ఉచిత గ్యాస్ ఎప్పటి నుంచి ఇస్తారని, రోడ్లను ఎప్పుడు బాగు చేస్తారని మహిళలు నిలదీశారు. అప్పుడు మౌనంగా వెళ్లిపోయిన మంత్రి.. తర్వాత.. నిప్పులు చెరిగారు.అనంతరం.. రాణి అవంతి బాయ్ లోథి విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. ప్రజలకు అడుక్కోవడం అలవాటైపోం ఐందన్నారు. కష్టపడి సంపాయించుకుంటే.. ప్రభుత్వాల నుంచి అడుక్కో వడం తగ్గుతుందన్నారు. అంతేకాదు.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన త్యాగధునుల నుంచి వీరు పాఠాలు నేర్చుకోవాలని అన్నారు. ప్రజలకు తీసుకోవడమే తెలుస్తోందని.. ఇవ్వడం చేతకావడం లేదని విమర్శలు గుప్పించారు. ఇవ్వడం అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు.అడుక్కోవడం కాదు.. ఇవ్వడం నేర్చుకోండి అని సూత్రీకరించారు.అయితే.. ఈ వ్యాఖ్యలపై ప్రతిపక్షాల నుంచి తీవ విమర్శలు వచ్చాయి. దీంతో రంగంలోకి దిగిన మధ్య ప్రదేశ్ ప్రభుత్వం మంత్రి వ్యాఖ్యలు వ్యక్తిగత మని.. అవి బీజేపీకి, ప్రభుత్వానికి సంబంధించినవి కావని వివరణ ఇచ్చింది. అంతేకాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చేందుకు తాము కృత నిశ్చయంతో ఉన్నామని స్పష్టం చేసింది.

# ఏపీలో భవన నిర్మాణదారులకు గుడ్ న్యూస్..! సెల్ఫ్ డిక్లరేషన్ తోనే




**అమరావతి:**ఏపీలో భవన నిర్మాణదారులకు కూటమి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా భవన నిర్మాణ అనుమతుల కోసం గతంలో టౌన్ ప్లానింగ్ అధికారుల చుట్టూ తిరిగి లంచాలు సమర్పిం చుకునే పరిస్థితికి చెక్ పెట్టేందుకు వేగంగా చర్యలు తీసుకుంటున్న మున్సిపల్ శాఖ ఈ మేరకు కీలక అడుగు వేసింది. భవన నిర్మాణ దారుల కోసం కొత్త సాఫ్ట్ వేర్ ను అందుబాటులోకి తెచ్చింది. అంతే కాదు ఇందులో భవన నిర్మాణదారులకు ఆటోమేటిక్ అనుమతుల కోసం అవకాశం కల్పిస్తోంది.రాష్ట్రంలో ఇకపై 18 మీటర్ల ఎత్తు లోపు నిర్మించే భవనాలకు స్వీయ ధ్రువీకరణ పత్రం సరిపోతుందని మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ ఇవాళ ప్రకటించారు. ఈ మేరకు కొత్తగా అందుబాటులోకి తెచ్చిన సాఫ్ట్ వేర్ లో ఆప్షన్ ఇచ్చినట్లు ప్రకటన విడుదల చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారులతో సంబంధం లేకుండా సరైన పత్రాలు సమర్పిస్తే ఆటోమెటిక్ గా అనుమతులు పొందవచ్చని మున్సిపల్ మంత్రి తెలిపారు.వాస్తవానికి గత నెలలోనే దీనికి సంబంధించిన జీవో జారీ చేసినా, సాంకేతిక కారణాలతో కొత్త విధానం అందుబాటులోకి రాలేదు.ఇప్పుడు కొత్త సాఫ్ట్ వేర్ అందుబాటులోకి రావడంతో.. రిజిస్టర్డ్ ఇంజినీర్లు,ఆర్కిటెక్ట్ లు యజమానుల సమక్షంలో ఆన్ లైన్ లో సెల్ఫ్ సర్టిఫికేషన్ ఇస్తే చాలని మున్సిపల్ మంత్రి తెలిపారు. భవన నిర్మాణ అనుమతులను త్వరితగతిన జారీ చేసేలా ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చింది. అందుబాటులోకి వచ్చింది.

# తణుకులో అఘోరీ హల్ చల్ మహిళలతో అసభ్య ఛాటింగ్ చేసిన వ్యక్తిని..!



**గోదావరి జిల్లా :**తెలుగు రాష్ట్రాల్లో విస్తృత పర్యటనలు చేస్తూ హంగామా చేస్తున్న లేడీ అఘోరీ ఇవాళ ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో హల్ చల్ చేసింది. రాజేష్ నాథ్ అనే వ్యక్తి మహిళలతో అసభ్య ఛాటింగ్ చేస్తున్నాడన్న ఆరోపణలు చేస్తూ ఆయన ఇంటి ముందు నిరసనకు దిగింది. అక్కడితో ఆగకుండా అతన్ని అరెస్ట్ చేయాల్సిందేనంటూ అక్కడికి చేరుకున్న పోలీసులపై ఒత్తిడి చేస్తూ ఆత్మహత్యాయత్నం చేసింది. దీంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.రాజేష్ నాథ్ అనే వ్యక్తి మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడ్డారని అఘోరీ ఆరోపించింది. ఈ క్రమంలో అతనిపై తీవ్ర వ్యాఖ్యలు కూడా చేసింది. ఈ మేరకు మహిళలు తనకు ఫిర్యాదు చేశారని తెలిపింది. అఘోరీ మహిళలతో అసభ్యకరంగా చాటింగ్ చేసిన చాట్ తన దగ్గర ఉందని వెల్లడించిన అఘోరీ..పలువురు మహిళలు సైతం సెల్ఫీ వీడియోలు తీసి తనకు పంపించాలని కోరింది. దీంతో అఘోరీని నియంత్రించడం పోలీసులకు ఇబ్బందికరంగా మారింది.రాజేష్ నాథ్ పై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని, లేదా అతన్ని చంపుతానని లేదా తాను అయినా చస్తానంటూ అఘోరీ రెచ్చిపోయింది. అనంతరం తణుకు పట్టణ పోలీస్ స్టేషన్లో రాతపూర్వకంగా అతనిపై ఫిర్యాదు చేసింది. అనంతరం అఘోరి ఒంటిపై పెట్రోల్ పోసు కొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. దీంతో పోలీసులు ఆమెను అడ్డుకున్నారు. కొద్దిసేపు పోలీసులు, మహిళా అఘోరి నాగసాధుకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఆమెను అక్కడి నుంచి పంపేశారు. అఘోరీ ఫిర్యాదుపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

# ఉత్తరాంధ్ర టీచర్స్ పోరులో కూటమికి షాక్ పీఆర్టీయూ ముందంజ..!



**ఉత్తరాంధ్ర:**ఏపీలో తాజాగా రెండు గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు మరో టీచర్స్ కోటా ఎమ్మెల్సీ ఎన్నిక కూడా జరిగింది. ఇందులో కృష్ణా-గుంటూరు, గోదావరి జిల్లాల గ్రాడ్యు యేట్ కోటా ఎమ్మెల్సీ స్థానాలతో పాటు ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం కూడా ఉంది. ఈ మూడు సీట్లకు ఇవాళ ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఇందులో తక్కువ ఓట్లు ఉన్న ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం ఓట్ల లెక్కింపు ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఇందులో కూటమికి తొలి రౌండ్ లో ఎదురుదెబ్బ తగిలింది.ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ స్థానంలో పీఆర్టీయూ అభ్యర్థిగా గాదె శ్రీనివాసులు నాయుడు, కూటమి బలపరిచిన ఏపీటీఎఫ్ అభ్యర్థిగా పాకలపాటి రఘువర్మ, పీడీఎఫ్ అభ్యర్థిగా విజయగౌరి పోటీ చేశారు. ఈ ముగ్గురి మధ్య జరిగిన త్రిముఖ పోటీలో గాదె శ్రీనివాసులు నాయుడు ముందున్నారు. తొలి రౌండ్ ఓట్ల లెక్కింపులో ఎవరికీ గెలిచేంత ఆధిక్యం రానప్పటికీ శ్రీనివాసులు నాయుడు మాత్రం తన సమీప ప్రత్యర్థి, కూటమి అభ్యర్థి అయిన రఘువర్మ కంటే 400 ఓట్లకు పైగా ఆధిక్యం అందుకున్నారు."ఏపీలో మరో ఎమ్మెల్సీ పోరు-మండలి నోటిఫికేషన్ జారీ.."మొత్తం 20783 ఓట్లకు పోలింగ్ జరగగా.. ఇందులో 19813 ఓట్లు చెల్లేవిగా గుర్తించారు. ఇందులో తొలి రౌండ్ ఓట్ల లెక్కింపులో గాదె శ్రీనివాసులు నాయుడికి 7210 ఓట్లు రాగా.. కూటమి బలపరచిన ఏపీటీఎఫ్ అభ్యర్థి రఘువర్మకు 6835 ఓట్లు వచ్చాయి. మూడో స్థానంలో ఉన్న పీడీఎఫ్ అభ్యర్థి విజయగౌరికి 5810 ఓట్లు వచ్చాయి. దీంతో ఫలితం రెండో రౌండ్ లోనే తేలనుంది. మొత్తం లెక్కిస్తున్న ఓట్లలో 2.3 శాతం చెల్లనివిగా తేలడం విశేషం.

# పీవీ సునీల్ సస్పెన్షన్ ఆర్ఎస్ ప్రవీణ్, పీవీ రమేశ్ కీలక వ్యాఖ్యలు..!

**అమరావతి:**ఏపీలో వైసీపీ ప్రభుత్వంలో సీఐడీ ఛీఫ్ గా పనిచేసిన పీవీ సునీల్ కుమార్ ను కూటమి ప్రభుత్వం తాజాగా సస్పెండ్ చేసింది. ప్రభుత్వానికి సమాచారం ఇవ్వకుండా విదేశీ పర్యటనలు చేసారన్న ఆరోపణలపై క్రమశిక్షణా ఉల్లంఘన కింద ఆయన్ను సస్పెండ్ చేశారు. దీంతో డీఐజీ స్థాయి అధికారిని ఇలా సస్పెండ్ చేయడంపై మాజీ అఖిల భారత సర్వీసు అధికారుల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఐఏఎస్ పీవీ రమేశ్ తో పాటు పలువురు దీనిపై స్పందించారు.సునీల్ కుమార్ పర్మిషన్ లేకుండా విదేశాలకు వెళ్లారని చెప్పడం కోడి గుడ్డు మీద ఈకలు పీకడమే? డీఐజీ కాకుండా అడ్డుకునేందుకే పీవీ సునీల్ కుమార్ ను ఇలా కూటమి ప్రభుత్వం సస్పెండ్ చేసిందని




బీఆర్ఎస్ నేత, మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. ఆయన సెలవు తీసుకున్నప్పుడు ఈ విషయం ప్రభుత్వానికి తెలియదా అని ప్రశ్నించారు. ఆయనేమీ మీలా డిప్లమోటిక్ పాస్ పోర్టుతో ప్రజల డబ్బుతో విదేశాలకు వెళ్లలేదు కదా అని విమర్శలు గుప్పించారు. ఈ రూల్ మిగతా వారికి కూడా అమలు చేస్తే సగం మంది సస్పెండ్ అవుతారన్నారు. అక్కడితే ఆగకుండా చంద్రబాబు, లోకేష్ దావోస్ టూర్ పైనా ప్రవీణ్ కుమార్ ప్రశ్నలు గుప్పించారు.నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడే అధికారులను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలి. అటువంటి నేరాలకు పాల్పడే అధికారులను తగిన ప్రక్రియ తర్వాత సర్వీసు నుండి తొలగించాలి. తన సొంత భార్యపై తీవ్రమైన నేరాలు చేసిన అధికారిపై సెషన్స్ కోర్టులో విచారణ జరుగుతోంది. రాజకీయ ప్రోత్సాహం కారణంగామరోవైపు ఏపీలో మాజీ సీనియర్ ఐఏఎస్ పీవీ రమేశ్ మాత్రం పీవీ సునీల్ అరెస్టుపై భిన్నంగా స్పందించారు. నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడే అధికారులను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలన్నారు. అటువంటి నేరాలకు పాల్పడే అధికారులను తగిన ప్రక్రియ తర్వాత సర్వీసు నుండి తొలగించాలన్నారు. తన సొంత భార్యపై తీవ్రమైన నేరాలు చేసిన ఐపీఎస్ అధికారిపై సెషన్స్ కోర్టులో విచారణ జరుగుతోందని, రాజకీయ ప్రోత్సాహం కారణంగా ఆయన పదవిలో కొనసాగారని గుర్తుచేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఏపీలో మరో ఎమ్మెల్సీ పోరుమండలి నోటిఫికేషన్ జారీ..



**అమరావతి:**ఏపీలో మరో ఎమ్మెల్సీ పోరుకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఖాళీ అయిన రెండు గ్రాడ్యుయేట్, ఓ టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగి ఇవాళ ఓట్ల లెక్కింపు కూడా నిర్వహిస్తున్నారు. ఇవాళ రాత్రికి వీటి ఫలితాలు కూడా వెలువడనున్నాయి. ఆలోపే శాసనమండలిలో మరో ఐదుగురు ఎమ్మెల్సీ పదవీకాలం ముగియడంతో వారి రిటైర్మెంట్ పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ సీట్లకు త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి.ఈ నెల 29న ఏపీ శాసనమండలిలో ఐదుగురు సభ్యులు రిటైర్ అవుతున్నారు. వీరిలో జంగా కృష్ణమూర్తి, దువ్వారపు రామారావు, అశోక్?బాబు, బీటీ నాయుడు, యనమల రామకృష్ణుడు ఉన్నారు. వీరి రిటైర్మెంట్, ఎమ్మెల్సీ సీట్ల ఖాళీపై ఇవాళ మండలి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. వీళ్ల రిటైర్మెంట్ ను మండలి నోటిఫై చేశాకే ఎన్నికలు నిర్వహించాల్సి ఉండటంతో ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. దీంతో ఈ ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమగమైంది.ఇప్పటికే ఈ ఐదు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. దీని ప్రకారం ఇవాళ ఈ ఐదు సీట్లలో ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలవుతుంది.

అనంతరం నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుంది. ఈ నెల 10 వరకూ నామినేషన్లను స్వీకరిస్తారు. అనంతరం మార్చి 11న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఆ తర్వాత 13న నామినేషన్ల ఉపసంహరణ చేసుకోవచ్చు. మార్చి 20న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ఎన్నికలు నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు విడుదల చేస్తారు.

# విజయవాడ-చిలకలూరిపేట మధ్య ప్రయాణికులకు గుడ్ న్యూస్

**విజయవాడ:**కోల్ కతా-చెన్నై జాతీయరహదారిపై విజయవాడ నుంచి చిలకలూరిపేట మధ్య ప్రయాణాలు చేసే వారికి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ ఏ ఐ) గుడ్ న్యూస్ చెప్పింది. నానాటికీ రద్దీగా మారుతున్న ఈ బెల్ట్ లో ప్రయాణాలను మరింత సులభతరం చేసేలా ఓ అత్యాధునిక పరిజ్ఞానాన్ని అమల్లోకి తీసుకొస్తోంది. దీంతో ఇకపై ఈ రెండు నగరాల మధ్య ప్రయాణాలు చేసే వారికి ట్రాఫిక్ తో పాటు ఇతర సమస్యలకు చెక్ పడనుంది.ఎన్ హెచ్ ఏ ఐ దేశవ్యాప్తంగా ప్రధాన జాతీయ రహదారులపై ప్రయాణాల్ని మరింత సౌకర్య వంతంగా మార్చేందుకు అడ్వాన్సెడ్ ట్రాఫిక్ మేనేజ్ మెంట్ సిస్టమ్ (ఏటీఎంఎస్)ను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ కిలోమీటర్ కు ఓ సీసీ కెమెరా ఏర్పాటు చేస్తారు. వీటిని నిత్యం పరిశీలించేందుకు ఓ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటవుతుంది. ఇందులో సదరు జాతీయ రహదారిపై ట్రాఫిక్ పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేసి తమ టీమ్స్ తో నియంత్రిస్తారు.అలాగే ప్రమాదాలు జరిగితే వెంటనే గుర్తించి వాహనాలను రోడ్డుపై నుంచి పక్కకు తప్పిస్తారు. అలాగే వేగంగా వెళ్లే వాహనాలను గుర్తించి వాటికి జరిమానాలు కూడా విధించేందుకు స్పీడ్ గన్స్ ఏర్పాటు చేస్తారు. జాతీయ రహదారిపై ఎక్కడెక్కడ ఏయే వేగాలతో వెళ్లాలో నియంత్రణ బోర్డులు కూడా ఏర్పాటు చేస్తారు. దీంతో పాటు ఈ సిస్టమ్ ను పోలీసు కమాండ్ కంట్రోల్ కు లింక్ చేసి ఆటోమేటిగ్గా జరిమానాలు విధిస్తారు. దీంతో వాహనదారులు ఈ రోడ్డుపై అనుమతించిన వేగాలతోనే ప్రయాణాలు చేయాలి.ముందు విజయవాడ-చిలకలూరి పేట జాతీయ రహదారిపై ఈ సిస్టమ్ అమలు చేశాక, విజయవాడ పశ్చిమ బైపాస్ పైనా అమలు చేస్తారు.



గన్నవరం సమీపంలోని చిన్న అవు ట పల్లి నుంచి విజయవాడ శివార్లలో ఉన్న గొల్లపూడి వరకూ నిర్మిస్తున్న 48 కిలోమీటర్ల విజయవాడ బైపాస్ త్వరలో పూర్తి కానుంది. అనంతరం దీనిపైనా ఈ ట్రాఫిక్ సిస్టమ్ అమల్లోకి రానుంది. దీంతో నిబంధనల మేరకు ప్రయాణాలు చేసే వారికి ఇది మేలు చేస్తుందని చెప్తున్నారు.

# ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్..! కూటమికి టెన్షన్



**గుంటూరు :**తాజాగా ఏపీ శాసనమండలిలో ఖాళీ అవుతున్న మూడు సీట్లకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఇందులో రెండు గ్రాడ్యుయేట్ కోటా ఎమ్మెల్సీ సీట్లతో పాటు మరో టీచర్స్ ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీ సీటు ఉన్నాయి. కృష్ణా-గుంటూరు జిల్లాల, ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీట్లకు ఎన్నికలు జరిగాయి. అలాగే ఉత్తరాంధ్రలో టీచర్స్ ఎమ్మెల్సీ కోటా ఎన్నికలు జరిగాయి. వీటిలో టీడీపీతో పీడీఎఫ్, యూటీఎఫ్ పోటీపడ్డాయి. వైసీపీ పోటీకి దూరంగా ఉంది.ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ సీటుకు జరిగిన ఓట్ల లెక్కింపు విశాఖలోని ఆంధ్రా యూనివర్శిటీలో జరుగుతోంది. అలాగే ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు ఏలూరు సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జరుగుతోంది. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లను గుంటూరు ఏసీ కాలేజీలో లెక్కిస్తున్నారు. కృష్ణా-గుంటూరు ఎమ్మెల్సీ సీటుకు 25 మంది, గోదావరి జిల్లాల ఎమ్మెల్సీ సీటుకు ఏకంగా 35 మంది పోటీ పడ్డారు. ఈ రెండు సీట్లలో ప్రధాన పోటీ టీడీపీ, పీడీఎఫ్ అభ్యర్థుల మధ్యే ఉంది.ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ సీటుకు మాత్రం బహుముఖ పోటీ జరిగింది. ఇందులో టీడీపీ అభ్యర్థికి పోటీగా యూటీఎఫ్, పీడీఎఫ్ అభ్యర్థులు పోటీ పడ్డారు. దీంతో ఈ సీటులో ఫలితంపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ ఫలితాలన్నీ ఇవాళ అర్ధరాత్రి వరకూ తేలే అవకాశం ఉంది. అలాగే అధికార టీడీపీకి, కూటమికీ ఎదుర్కొంటోంది.

# రాజకీయాలకు దూరమన్నారు.. 'విజయసాయి' ఇలా ఆశ్చర్యపరిచారు!



**హైదరాబాద్ :**'ఊరికే రారు మహానుభావులు' అని.. రాజకీయల్లో ఆరితేరిన గండరగండరులు ఏదీ చేసినా విచిత్రమే.. అందులో అర్థం పరమార్థం ఉంటుందని అంటారు.. ఇప్పుడు వైసీపీ నుంచి అర్ధాంతరంగా వైదొలిగిన ఆ పార్టీ ఒకప్పటి నంబర్ 2 నేత విజయసాయిరెడ్డి మరోసారి తన చర్యలతో రాజకీయవర్గాలను ఆశ్చర్యపరిచారు. 'రాజకీయ సన్యాసం తీసుకుంటున్నా.. ఇక నాకు నచ్చిన వ్యవసాయం చేసుకుంటాను' అంటూ ఫాంహౌస్ లో ఫొటోలు దిగి వైదొలిగిన విజయసాయిరెడ్డి ఎవ్వరూ ఊహించని విధంగా ఉపరాష్ట్రపతి స్వాగత కార్యక్రమంలో పాల్గొని ఆయనను టీడీపీ ఎంపీతో కలిసి స్వాగతించడం ఏపీ రాజకీయ వర్గాల్లో ఇప్పుడు చర్చనీయాంశమైంది. విజయసాయిరెడ్డి అడుగులు ఎటువైపు పడబోతున్నాయి అనే దానిపై ఇప్పుడు హాట్ హాట్ చర్చలకు దారితీస్తోంది.

వైసీపీలో అధినేత వైఎస్ జగన్ తర్వాత నంబర్ 2 స్థాయిలో ఉన్న విజయసాయిరెడ్డి ఇటీవలే అర్ధాంతరంగా పార్టీ, ఎంపీ పదవులకు రాజీనామా చేసి వైదొలగడం అందరినీ షాక్ కు గురి చేసింది. రాజకీయాలకు ఇక దూరం అని ప్రత్యర్థులందరినీ ప్రస్తావించి రాగద్వేషాలకు అతీతంగా ఉంటానంటూ ఆయన ట్విట్టర్ లో ప్రకటించారు. అన్నట్టుగానే గత కొన్ని వారాలుగా రాజకీయ రంగంలో కనిపించలేదు. అయితే విజయసాయిరెడ్డి ఈరోజు ఆకస్మికంగా దర్శనమిచ్చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఈరోజు హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా ఆయనకు స్వాగతం పలికే కొద్దిమంది సభ్యుల్లో విజయ సాయిరెడ్డి కూడా ఉండటం విశేషం. ఈ మధ్యాహ్నం ఆయన హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలానికి చేరుకుని ఉపరాష్ట్రపతిని ఆహ్వానించారు.తెలుగు దేశం రాజ్యసభ సభ్యుడు సాన సతీశ్ కూడా ఈ స్వాగత కార్యక్రమంలో పాల్గొనగా.. విజయ సాయిరెడ్డి అతని పక్కనే నిలబడి ఉండడం హాట్ టాపిక్ గా మారింది. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏమిటంటే... విజయ సాయిరెడ్డికి ఈ సమావేశంలో పాల్గొనే అనుమతి ఎలా లభించింది అన్నదే. ఆయన రాజ్యసభ పదవికి రాజీనామా చేసి, వైఎస్సార్ కాంగ్రెస్ నుంచి వైదొలిగిన తరువాత ప్రోటోకాల్ హక్కులు ఇప్పుడు లేవు. అయితే, ఇప్పుడెలా ఆయన ఉపరాష్ట్రపతిని స్వాగతం పలికే అధికారిక సమావేశంలో హాజరయ్యారు? ఇదే ఇప్పుడు రాజకీయ విశ్లేషకులు ప్రశ్నిస్తున్న విషయం.రాజకీయాలకు వీడ్కోలు చెప్పినట్టు ప్రకటించిన అనంతరం.. ఈ విధంగా హై ప్రొటోకాల్ కార్యక్రమంలో విజయ హాజరవడం మారింది.

# మూడు రాజధానులపై వైసీపీ యూటర్న్ పునఃసమీక్ష?



**కర్నూలు:**వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అధికారంలో ఉన్న గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో అతి కీలకమైనది- మూడు రాజధానులు. అమరావతిని శాసన రాజధానిగా కొనసాగిస్తూనే.. విశాఖపట్నాన్ని కార్యనిర్వాహక, కర్నూలును న్యాయ రాజధానిగా బదలాయించాలని గతంలో భావించింది గానీ అది సాధ్యపడలేదు. వాస్తవ రూపాన్ని దాల్చలేదు.గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ ఘోరంగా ఓటమిపాలు కావడానికి- మూడు రాజధానుల విధానం కూడా ఓ కారణమంటూ అప్పట్లో వార్తలొచ్చిన విషయం తెలిసిందే. రాజధానులు చేయాలనుకున్న జిల్లాల్లో ఒక్క కర్నూలు మినహా మరెక్కడా కనీసం ఖాతా కూడా తెరవలేకపోయిందా పార్టీ. సీనియర్లు సైతం పరాజయాన్ని చవిచూశారు.ఈ ఓటమి నేపథ్యంలో మూడు రాజధానుల విధానాన్ని వైఎస్ఆర్సీపీ పునఃసమీక్షించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. దీనిపై తాజాగా మాజీ మంత్రి, శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడారు. ఇదే విధానాన్ని కొనసాగించడంపై ప్రతికూల వ్యాఖ్యలు చేశారు.తమ ప్రభుత్వ హయాంలో మూడు రాజధానుల విధానాన్ని తాము అనుసరించామని, అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఆ నిర్ణయాన్ని తీసుకున్నామని అన్నారు. ఇప్పుడు ఇదే అంశంపై తమ విధానం ఏమిటనేది ఇప్పటికప్పుడు చెప్పలేమని, పార్టీలో చర్చించి, నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. పార్టీలో డిస్కస్ చేసి చెబుతామని వివరించారు.విశాఖపట్నం రుషికొండలో జగన్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన పర్యాటక భవనాల నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఆరోపించడాన్ని బొత్స సత్యనారాయణ తప్పుపట్టారు.అవినీతి జరిగితే బిల్లులు ఎందుకు చెల్లించారంటూ ప్రశ్నించారు. అమరావతిలో తాత్కాలిక భవనాలకు వేల కోట్ల రూపాయలను ఎందుకు ఖర్చు పెట్టారంటూ మండలిలో ప్రశ్నించితే- రుషికొండతో ముడిపెడుతున్నారని విమర్శించారు. ఆ భవనాల నిర్మాణంలో నిజంగా అవినీతి జరిగితే విచారణ జరిపించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు.

# రంగంలోకి మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్, మార్చి 03:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేసేందుకు ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ కార్యచరణ చేపట్టారు. అందులోభాగంగా పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా వరుస సమీక్షాలను ఆమె నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం 2.00 గంటలకు మెదక్, సాయంత్రం 5.00 గంటలకు మల్కాజ్‌గిరి పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా ఆమె అధ్యక్షతన సమీక్ష నిర్వహించనున్నారు. అలాగే బుధవారం ఉదయం 11.00 గంటలకు కరీంనగర్, మధ్యాహ్నం 2.00 గంటలకు ఆదిలాబాద్, సాయంత్రం 5.00 గంటలకు పెద్దపల్లి పార్లమెంట్ల వారీగా నియోజకవర్గాల నేతలు పార్టీ కేడర్‌తో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు.మరోవైపు.. వరుసగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతోన్నాయి. ఈ ఎన్నికలు పూర్తయిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. అలాగే పార్టీ ఫిరాయింపుల కారణంగా.. ఉప ఎన్నికల వచ్చే అవకాశముంది. ఆ యా ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ఎలా ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించే అవకాముందని సమాచారం. అదే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అలాంటి వేళ.. జిల్లాల్లో నియోజకవర్గాల స్థాయిలో ఉన్న లోపాలను ఎలా సరి చేసుకోని ముందుకు వెళ్లాలనే అంశాలపై చర్చించ వచ్చు.

ఇంకోవైపు.. తెలంగాణ రాష్ట్ర పార్టీ వ్యవహారాల బాధ్యురాలిగా ఇటీవల మీనాక్షి నటరాజన్ బాధ్యతలు చేపట్టారు. ఆ క్రమంలో ఆ బాధ్యతలు చేపట్టేందుకు తొలిసారిగా ఆమె హైదరాబాద్ వచ్చారు. తన వస్తున్న సందర్భంగా నగరంలో భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. అలాగే గాంధీ భవన్‌తోపాటు ఆ ప్రాంగణంలో పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఫొటోలు మాత్రమే ఉండాలని ఆదేశించారు.ఈ నేపథ్యంలో ఈ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని పార్టీ కేడర్‌కు పీసీసీ అధినేత మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. అదీకాక.. ఈ బ్యానర్లు, ఫ్లెక్సీల వల్ల పార్టీ గెలుపు అసాధ్యమని ఇటీవల జరిగిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె స్పష్టం చేశారు. ప్రజల మధ్య వెళ్లి.. వారి సమస్యలను తెలుసుకొని.. వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి పార్టీ వ్యవహారాల బాధ్యులు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. ఇటీవల వరకు తెలంగాణ రాష్ట్రంలో పార్టీ వ్యవహారల బాధ్యురాలిగా దీపా దాస్ మున్షీ ఉన్నారు. ఆమె స్థానంలో మీనాక్షి నాటరాజన్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇటీవల నియమించిన సంగతి తెలిసిందే.

# రైతులకు 9 గంటల ఉచిత కరెంట్ పై మంత్రి గొట్టిపాటి సమాధానం ఇదే

**అమరావతి:** రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా... అన్నదాతలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. శాసనసభలో విద్యుత్ శాఖకు సంబంధించి సభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఉగ్ర నరసింహారెడ్డి, బండారు సత్యానందరావులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గొట్టిపాటి సోమవారం సభలో సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు, ఉచిత విద్యుత్ కు ఏడాదికి రూ. 12,400 కోట్లకు పైగా వ్యయం చేస్తుందని వివరించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే 22,709 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని తెలిపిన మంత్రి గొట్టిపాటి...మొత్తం 69,975 కనెక్షన్లను మంజూరు చేశామని స్పష్టం చేశారు. ఒక్కో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం కూటమి ప్రభుత్వం రూ. 2.60 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వివరించారు.డిస్కంల్లో విద్యుత్ ఉపకరణాల ధరలు తేడా ఉండడంపై గౌరవ సభ్యులు మాట్లాడిన విషయంపై మంత్రి గొట్టిపాటి స్పందించారు. వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిందని మంత్రి



విమర్శించారు. స్థంబాలు, ట్రాన్స్ మిషన్ లైన్లను అత్యధిక ధరలకు కొనుగోలు చేయడంతో మూడు డిస్కంల పరిధిలోని ధరల్లో వ్యత్యాసం ఏర్పడిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉపకరణాల కొనుగోలు ధరల్లో మార్పులు లేకుండా స్థిరీకరిస్తున్నట్లు స్పష్టం చేశారు.పీఎం కుసుమ్ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో...రైతులకు పగటి పూట పూర్తి స్థాయి విద్యుత్ సరఫరాలో కొన్ని ఆటంకాలు ఏర్పడిన విషయాన్ని మంత్రి గొట్టిపాటి సభలో ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో... ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల ప్రకారం పీఎం కుసుమ్ పథకం ద్వారా అతి త్వరలోనే రైతులకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ను నిరంతరాయంగా అందించే దిశగా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో సుమారు 4.50 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు అవసరం అని అంచనా వేసిన మంత్రి... ఇప్పటికే లక్ష పీఎం కుసుమ్ కనెక్షన్లకు మంజూరయ్యాయని తెలిపారు. మరో రెండు లక్షల కనెక్షన్లకు సంబంధించి కేంద్రం సానుకూలంగా స్పందించిందన్నారు. వీటికి సంబంధించి త్వరలోనే టెండర్ల ప్రక్రియ మొదలు పెడుతున్నామని ఆయన తెలిపారు.అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లతో చోరీలకు అడ్డుకట్ట...రైతులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలనూ పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. లో ఓల్టేజ్ తో పాటు అధిక లోడ్ సమస్యలను పరిష్కరించేందుకు మూడు డిస్కంల పరిధిలో త్వరలోనే 70 సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా పల్నాడు, ప్రకాశం, బాపట్ల ప్రాంతాల్లో జరుగుతున్న ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాలను నిలువరించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ట్రాన్స్ ఫార్మర్లలో ఉండే రాగి వైరు కోసమే దొంగతనాలు జరుగుతున్నాయన్నారు.ఇకపై అల్యూమినియం ట్రాన్స్ ఫార్మర్లను వినియోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అదే విధంగా ట్రాన్స్ ఫార్మర్ల దొంగతనాల విషయంలో వెంటనే కేసులు నమోదు అయ్యేలా చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించామని మంత్రి గొట్టిపాటి సభకు వివరించారు.

రాబోయే వ్యవసాయ సీజన్ సమయానికి రైతులకు విద్యుత్ శాఖ పరంగా ఎటువంటి ఇబ్బందీ లేకుండా పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి వివరించారు.

# మన్యం జిల్లా ఐటి విభాగం అధ్యక్షులు గా పూడి కృష్ణచైతన్య



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,మార్చి 3,**అనుబంధ విభాగాల అధ్యక్షుల లో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా ఐటి విభాగం అధ్యక్షులుగా పూడి కృష్ణ చైతన్య నియమించడమైనది. ఈ సందర్భంగా మాజీ ముఖ్య మంత్రి వైసీపీ అధినేత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కి,మాజీ డిప్యూటీ సీఎం పీడిక.రాజన్నదొరకి జిల్లా వైసీపీ అధినాయకులకు, సాలూరు పట్టణ వైసీపీ నాయకులకు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పటిష్టత కోసం తన శక్తి వంచన లేకుండా చేస్తానని మీడియాకు తెలిపారు.

# గురుకుల విద్యార్థినీల ప్రతిభకు నగదు ప్రోత్సాహ బహుమతి




**మఠంపల్లి : మార్చ్ 3,:** మఠంపల్లి గురుకుల పాఠశాల పదో తరగతి చదువుతున్న విద్యార్థినీలకు మార్చి నెలలో జరిగే వార్షిక పరీక్షలలో సాధించిన అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి ప్రోత్సాహం కింద 5000 రూపాయల నగదు బహుమతిని
యం. ప్రభాకర్ ప్రకటించారు. దీనికి సంబంధించిన చెక్కును పెండిపోలు రామచంద్రయ్య సమక్షంలో కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి కి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో. కళాశాల సిబ్బంది అందరూ పాల్గొన్నారు. ప్రీండిపోలు రామచంద్రయ్య బహుమతి ప్రకటించిన ప్రభాకర్ ను అభినందించారు.

# కుష్టి వ్యాధిగ్రస్తులకు సహాయం అందించుటకు మేము సైతం

**-మెంటాడ జెడ్పి హెచ్ స్కూల్ విద్యార్థులు**



**విజయనగరం జిల్లా మెంటాడ: మార్చి 3** సామాజిక స్పృహతో కుష్టు వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహాయం చేసే బాధ్యతను గుర్తు చేసి, ప్రోత్సహించి, అవకాశాన్ని కల్పించిన ఉపాధ్యాయులకు మెంటాడ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. కుష్టి వ్యాధి వలన కలుగు అంగ వైకల్యం నివారణకు తల్లిదండ్రుల సహాయంతో ఉపాధ్యాయుల సహకారంతో తమకు కలిగినదాంటిలో సుమారు 15,847/- రూపాయలు లెప్రా సొసైటీ సంస్థ పండింగ్ ఎగ్జిక్యూటివ్ లెంక రమణ కు సోమవారం ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సిహెచ్ అరుణ ద్వారా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు అరుణ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశలోనే ఇతరులకు సహాయం చేసే గుణమును అవలంబించుకోవడం సంతోష్ దాయకమని ప్రతి ఒక్కరూ మంచి మనసు కలిగి ఇటువంటి వారికి సహాయం చేయాలని కోరారు అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ అందజేత

**-పేదరికం నిర్మూలన చదువుతోనే సాధ్యం...పసునూరి రఘు**
**-మెకానిక్ గా పనిచేస్తూ వచ్చిన వాటిలో కొంత భాగాన్ని పేద విద్యార్థులకు సహాయం అందిస్తున్న చెన్నారావుపేట వాస్తవ్యులు రఘు**



**చెన్నారావుపేట: 3 మార్చి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 38 మంది విద్యార్థులకు చెన్నారావుపేట వాస్తవ్యులు పసునూరి రఘు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తేజావత్ జయ మాట్లాడుతూ: తాను చదువుకున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల శ్రేయస్సు కొరకు పరీక్షల మెటీరియల్ పంపిణీ చేయడం వారి దాతృత్వానికి నిదర్శనం అన్నారు. మెకానిక్ గా పని చేసుకుంటూ తన సంపాదనలో కొంత భాగము పేద విద్యార్థులకు సహాయం చేయడం మిగతా వారికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. దాత పసునూరి రఘు మాట్లాడుతూ: అంబేద్కర్ స్ఫూర్తిగా పేద విద్యార్థులకు చేయూతను అందిస్తున్నానన్నారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ తో పాటు ఇతర పుస్త కాలను కూడా తనవంతుగా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసునూరి రఘుతో పాటు పి.సామ్యూల్ కె.వంశీ, ఉపాధ్యాయులు శ్రీరామ్, సునీత, రాగి శశిధర్, కె. సంతోష్ కు మార్, పిన్నింటి బాలాజీ రావు, ఏ.ఉదయ్ కుమార్, ఎల్.మొగిలి, సిహెచ్.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# నడికూడ గ్రామ ఎస్సీ కాలనీలో ప్రజలు నీటి కొరత తీర్చిన జడ్పీటీసీ గాలి రవి కుమార్



**గుర్రంపోడు: ఫిబ్రవరి 3** :గుర్రంపోడు మండలం నడికూడ ఎస్సీ కాలనీ లో రామాలయం గుడి దగ్గర మా కాలనీ ప్రజలకు ప్రధానమైన నీటి ఆధారం ఈ బోర్ కాలిపోయి 20 రోజులుగా నీటి తిప్పలను ఎదుర్కొకున్నాము. గుర్రంపోడ్ జడ్పీటీసి గాలి రవి కుమార్ దృష్టికి తీసుకపోగా తక్షణమే స్పందించి తన సహాయం తో మోటర్ అల్లించి,కొత్త స్టార్టర్ డబ్బా మోటర్ కి సంబంధించిన ఇతర సామాగ్రి తో సోమవారం ఉదయం గ్రామ సిబ్బంది తో బోర్ ఫిట్ చేయడం జరిగింది. ఫోన్ చేయగానే మాకు అన్ని విధాలుగా సహాయ - సహకారాలు అందిస్తున్న గాలి రవి కుమార్ కి మా ప్రజలు పక్షాన నీటి కొరత తీర్చారు వారికి హృదయ పూర్వక ధన్యవాదములు గ్రామస్తులు తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఉన్న లోపాలను సవరించి అన్ని కులాలకు న్యాయం చేయాలి

**ఈ నెల 14 న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక**
**సూర్యాపేట జిల్లా కేంద్రంలో డప్పుల తో మహా ప్రదర్శన**



**సూర్యాపేట జిల్లా: మార్చ్ 3** సూర్యాపేట జిల్లా బాబు జగ్జీవన్ రావు భవన్ లో ఎమ్మార్పీఎస్ - ఎంఎస్పి అనుబంధ సంఘాల సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎం.ఎస్.పి.ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ, ఎం ఎస్ పి. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ..ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణ నివేదికలో ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు సామాజిక న్యాయం జరగలేదు. అట్టి నివేదికలో ఉన్న లోపాలను సవరణ చేసి అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని వారి వారి జనాభాధామాషా ప్రకారం వాటా కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ అదే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ర్యటనలో భాగంగా ఈనెల 14 న సూర్యాపేట జిల్లా కేంద్రంలో డప్పుల తో నిర్వహించబోయే మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కొరకై,సూర్యాపేట జిల్లాలోని ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు డప్పును చంకన వేసుకొని రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యం.ఇ.ఎఫ్. జాతీయ సీనియర్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, సూర్యాపేట నియోజకవర్గం కోఆర్డినేటర్స్ ఎర్ర వీరస్వామి మాదిగ, ఎం జె ఎఫ్ జిల్లా నాయకుల ఒగ్గు విశాఖ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, గంట బిక్షపతి మాదిగ, మాదాసు గోపి మాదిగ, వినోద్ మాదిగ,బొడ్డు విజయ్ మాదిగ, బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, మొలుగురి రాజు మాదిగ, బయ్యారపు రవీంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యపేట టౌన్ అధ్యక్షులు బొజ్జ వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ, సూర్యాపేట రూరల్ మండల అధ్యక్షులు తాటిపాముల నవీన్ మాదిగ, చివ్వేంల మండల అధ్యక్షులు కొంగల సతీష్ మాదిగ, పొట్టి పొంగు సతీష్ మాదిగ,ఆవిరినేని మహేష్ మా దిగ, మాదాసు శశి మాదిగ,కష్టాల యాకోబు మాదిగ,మాతంగి గోపి చందు,ప్రశాంత్ మాదిగ, మీసాల గోపి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధార్థ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం




**చెన్నారావుపేట: 3 మార్చి** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్లో సోమవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకుని వెళ్తున్న విద్యార్థులకు వీడ్కోలు తెలుపుతూ పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యార్థ సంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ: విద్యార్థులు కష్టపడి చదివితేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని,
విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు గొప్ప పేరు తేవాలని, బాల్యం నుండే మంచి అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, మేడి రమేష్ గౌడ్, దామెర గణేష్, వల్ల వేణు, గూగులోతు బద్రు, వైనాల రాజు, కళ్యాణ్, ఆరే.రాజు, పొన్నం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల : మార్చి 3 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రసన్న గార్డెన్స్ ఫంక్షన్ హాల్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణారావు. అనంతరం ఫంక్షన్ హాల్ యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలియజేశాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఫంక్షన్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# యాద్గార్పల్లి హైస్కూల్లో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




**పాతిక సంవత్సరాల తర్వాత కలుసుకున్న పాత మిత్రులు**

**మిర్యాలగూడ, డివిజన్ మార్చి 03) :**ఓనమాలు నేర్చుకున్న దగ్గర నుండి పదవ తరగతి వరకు వారంతా కలిసి చదువుకున్న మిత్రులు పై చదువులు జీవన ఉపాధి అంటూ ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. తమ అనుబంధాన్ని గుర్తు చేసుకునేందుకు తిరిగి పాతిక సంవత్సరాలు తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకున్నారు. ఆ పాత మధుర జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. తమకు విద్య బోధన చేసిన గురువులను ఘనంగా సన్మానించారు. ఆనందోత్సవాల మధ్య పాతికేళ్ళు వెనక్కి వెళ్లి ఆనాటి రోజులను గుర్తు చేసుకుని ఆనందపారవశ్యంలో మునిగితేలారు. ఈ అహ్లాదకర సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గార్పల్లి హైస్కూల్లో కనిపించి, కనువిందు చేసింది. 1999 -2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థినీ - విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. దురదూర ప్రాంతాలలో స్థిరపడిన వారంతా ఒకే చోట ఏకమై తమ పాత జ్ఞాపకాలను, మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. తమ కుటుంబ సభ్యులను పరిచయం చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బిక్షపతి, నాగార్జున రెడ్డి, కవిత, సుహాసిని లను ఘనంగా సన్మానించారు.
ఆటపాటలతో విందు భోజనాలతో ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఈకార్య్ర కంలో విద్యార్థిని - విద్యార్థులు పిచ్చమ్మ,పద్మ, వాని,సంధ్య, ప్రణీత,సోములమ్మ,శ్రీదేవి, మట య్య,టీ సైదులు, ఎం సైదులు,నక్క ప్రసాద్, రవి,నాగేందర్,ప్రభాకర్, నాగయ్య,మహేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ఆదివాసుల లావుని భూములు కొనగోలు నిలిపి వేయాలని

**ఏం ఆర్ ఓ, జీపీ సెక్రటరీ కి వినతి పత్రం అందుగుల గూడా గ్రామస్తులు**
**పేసా చట్టం రాయి సెంటర్ సభ్యులు అధికారులకు పిర్యాదు**



**బెజ్జూర్ :మార్చి 03,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం అందుగుల గూడా గ్రామపంచాయతిలో పేసా చట్టం ప్రకారం, ఏజెన్సీ పరిధిలోకి వస్తుంది, క్రయవిక్రయాలు జరుపరాదు, గత నాలుగు రోజులనుండి క్రయవిక్రయాలు జరిగినట్లు గ్రామస్తులకు తెలియగానే గ్రామపంచాయతీ సెక్రటరీ వెంట్రావు దృష్టికి వెళ్లగా వెంటనే స్పంధించి క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టాగా అట్టి భూమి ప్రభుత్వ భూమి వ్యవసాయం చేసుకొని జీవనోపాది కోసం ఇచ్చిన భూములని, డబ్బా ం-బెజ్జూర్ ప్రధాన రహదారికి అనుకోని పర్దాన్ గూడ దగ్గరవ్యసాయభూమిని ఏజెన్సీ పరిధిలోనీ భూములు క్రాయావిక్రయాలు జరుప రాదని, స్థలము వద్ద వెళ్లి చూడగాగుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్లతో నల్ల మట్టి, మొరం రోడ్డుకు సమానంగా నింపుతున్నారని వారు కొత్తవ్యక్తులుగా ఉన్నారని కార్యదర్శి చెప్పారు. వెంటనే గ్రామస్తులు అందరు ఐక్యత అయి తీర్మానం ప్రవేశపెట్టిసెక్రటరీ కి ఇచ్చారు. వెంటనే స్పందించి పై అధికారులకు గ్రామస్తులతో కలిసి ఏం ఆర్ ఓ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్య క్రమంలో పేసా చట్టం అధ్యక్షులు సిడెం బాబురావు, ఎర్మా నారాయణ తలండి ఈశ్వర్, ఉప సర్పంచ్, కొమరం శ్రీనివాస్, ఆలం మధుకర్, గేడం నందరం, కోరే త సుధాకర్, విజయ్ సెక్రటరీ వెంకట్రావు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా కంచర్ల విజయేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**గుర్రంపోడు: ఫిబ్రవరి 3 :**
:కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల విజయేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలోని జడ్పిటిసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు బాణాసంచాలు పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ మాట్లాడుతూ. సోమవారం పుట్టినరోజు జరుపుకుంటున్న కంచర్ల విజయేందర్ రెడ్డి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని,
భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు సయ్యద్ మియ, రావులపాటి భాస్కర్, మదర్ షా, పగిళ్ల లాలయ్య, బలుగూరి నగేష్, గుండెబోయిన కిరణ్, మోపురి యాదగిరి రెడ్డి, రావుల సైదులు, ఆర్,ఎస్, రావుల ఏడుకొండలు, గోవర్ధన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చి బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి

**భూక్యహరి నాయక్ మార్క్ పేడ్ ద్వారా మిర్చి కింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వమే కొనుగోలు చేయాలి**



**గార్ల: మార్చి 3, :**గార్ల మండలంలోని కోట్యానాయక్ తండ , ముత్తి తండా గ్రామాలలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మిర్చి కల్లాలను సందర్శించరు . ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ రైతులను కలిసి మిర్చి పంటకు గిట్టుబాటు ధర విషయంలో ఎకరాకు ఎంత పెట్టుబడి ఖర్చు వస్తుంది రైతుకు ఎటువంటి ధర ఉంటే గిట్టుబాటు అవుతుంది అనే వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. భారతదేశంలో రైతే వెన్నెముకగా చెప్తున్నా సందర్భంలో రోజురోజుకీ రైతుకు గిట్టుబాటు ధర విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మద్దతు ధరను కల్పించకుండా మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వ్యవసాయం చేయాలంటే ముందుకు రాని ఈ తరుణంలో రైతు కష్టపడి పండించే పంటలకు మద్దతు ధర 25వేల రూపాయలు ఇచ్చి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు భూక్య శ్రీను, ధరావత్ వెంకన్న, ఇస్లావత్ మంగీలాల్ ,భూక్యా వెంకన్న,రవి, రైతులు ధరావత్ బిక్కు, గుగులోతు సక్కు, భూక్య రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్ పెన్నుల వితరణ



**గార్ల:మార్చి 03, :** త్వరలో జరగబోయే పబ్లిక్ పరీక్షలను ఉద్దేశించి ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు పరీక్ష ఫ్యాడ్, పెన్నులను డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( డి ఎస్ ఎఫ్ ఐ) ఆధ్వర్యంలో విద్యార్థులకు రాష్ట్ర నాయకుడు శాంతి కుమార్ చేతుల మీదుగ అందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు శాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యను కష్టపడి నేర్చుకొని ఇష్టంగా పరీక్షలను రాయాలని సూచించారు.విద్యార్థులు ఎవరు కూడా అధర్య పడకూడదని తెలిపారుదాంతోపాటు సాయికుమార్, సూర్య ప్రకాష్ లు మాట్లాడుతూ డిఎస్ఎఫ్ఐ అంటే పోరాటాలే కాదు విద్యార్థులకు ఏం కావాలన్నా మా వంతు సహకారం చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుందర్ పాఠశాల స్టాప్ రమేష్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# తునికి ఆకు రోలింగ్ పనులను వెంటనే ప్రారంభించాలి

జీ. సక్రు




**గార్ల :మార్చి 3, :** గత కొన్ని సంవత్సరాలుగా తునికిఆకు టెండర్లను వేయడంలో ఆలస్యం అయినందున ఆదివాసి ప్రజలకు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడినందున రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తక్షణమే టెండర్లను వెంటనే ప్రారంభించాలని సోమవారం ఉదయం అఖిల భారత రైతు కూలీ సంఘం( ఏఐకేఎంఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో గార్ల తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ధర్నా అనంతరం ఏఐకేఎంఎస్ అఖిలభారత రైతుకులి సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జీ .సక్రు మాట్లాడుతూ

ఆదివాసుల జీవనాధారమైన రెండవ పంట తునికి ఆకుపంటని ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితంగా టెండర్ల పనులు సకాలంలో ప్రారంభించకపోవడంతో ఆదివాసులు నష్టపోవాల్సి వస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు.

డిమాండ్స్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 ఆకుల తుని ఆకు కట్టకు రూ 6 రూపాయల చొప్పున చెల్లించాలి తునికాకు కళ్ళమీద జరిగే అన్ని రకాల పనులు కూలి రేట్లు ఉల్టా పల్టా రేట్లు పాత రేట్ల మీద 30% అదనంగా పెంచి ఇవ్వాలి.కళ్ళేదారులు గిర్ధవార్ల జీతాలు ఎగుమతి దిగుమతుల వంటి అన్ని రకాల పనులకుపాత రేట్లపై అదనంగా ధరలను పెంచివ్వాలి.తునికి ఆకు సేకరణ సందర్భంలో సంభవించే అన్ని రకాల ప్రమాదాలకు తగిన నష్టపరిహారం చెల్లించాలి. చెల్లించచి,ప్రాణాలు కోల్పోయిన వారికి 25 లక్షలు దెబ్బలు తగిలిన వారికి రెండు లక్షలు ఎక్స్రేషియా చెల్లించా పెండింగ్ లో ఉన్న బోనసులు వెంటనే చెల్లించాలనీ వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీసంఘం నాయకులు మట్టపల్లి వీరభద్రం,సూత్రపు మనోహర్, న్యూ డెమోక్రసీ మండల నాయకులు రవి,సిహెచ్ .గణేష్,జి .శంకర్, ఎం .సీతారాం,మాలోత్ మాన్య,బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## యాసంగిలో పంటలకు సాగునీటిలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి అధికారులను ఆదేశించారు



తేదీ, మార్చి 03, 2025, **నిర్మల్** :పట్టణంలోసోమవారం సాయంత్రం హైదరాబాదు సచివాలయం నుంచి యాసంగిలో సాగు నీరు, వసతి గృహాల తనిఖీ, సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధం, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, యాసంగిలో సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాల వారీగా సాగు చేస్తున్న పంటల విస్తీర్ణానికి సంబంధించి వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ వసతి గృహాలను జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామ, మండల స్థాయి కార్యాలయాలలో మొదలుకొని, జిల్లాస్థాయి కార్యాలయాలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆదేశించారు.కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వేసవిలో పంటలకు సాగు నీటిని అందించే విధంగా చర్యల

## బేటి బచావో బేటి పడావో ప్రముఖ్యతపై డిగ్రీ విద్యార్థినులతో ఇంటరాక్ట్ అయిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**తేదీ, మార్చ్, 03, 2025**
**నిర్మల్:**పట్టణంలోని సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సమావేశం నిర్వహించారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం ఆవ శ్యకత తెలీయజేసేందుకై జిల్లాలోని పలువురు డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థి నులతో సోమ వారం కలెక్టరేట్లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర ˘మంలో భాగంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ విద్యార్థినులను వివిధ అంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలు అన్ని రంగాలలో రాణించాలని, జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పరిపాలన విధానం, భవిష్యత్తు ప్రణాళిక, మహిళా సాధికారత ,బేటి బచావో బేటి పడావో ప్రాముఖ్యత, తదితర అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగలక్ష్మి, సవిత, మిషన్ శక్తి బృంద సభ్యులు, విద్యార్థినులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ పామ్ రైతులు ఆందోళన చెందనవసరం లేదు

## ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆయిల్ పామ్ విస్తీర్ణ పథకములో భాగంగా

**తేదీ, మార్చ్, 03, 2025 సోమవారం నిర్మల్ జిల్లా :**లో గత (3) సంవత్సరాలుగా ఆయిల్ పామ్ పంటను ప్రోత్స హించడం జరుగుతుంది. అందులో భాగంగా మొదటి సంవత్సరం (2022-23) లో 1322 రైతులు 3567 ఎకరాలలో మరియు 2023-24 లో 1548 మంది రైతులు 3498 ఏకరాలో మరియు 2024-25 సంవత్సరములో 423 రైతులకు గాను 1073 ఏకరాల్లో సాగు చేస్తున్నారు.ఆయిల్ పామ్ పంట 36 నెలల తరువాత గెలలు కోత కి రావడం జరుగుతుంది అనగా జూన్ 2025 నెల తరువాత 3500 ఎకరాల లో తోటలు దిగుబడి కి రానున్నవి.మొదటి సంవత్సరం ఏకరాకు సరాసరి 2 టన్నుల దిగుబడి వచ్చే అవకాకాశం ఉన్నది. మన నిర్మల్ జిల్లా కి అధికారికంగా ప్రీ యూనిక్ కంపనీ ద్వారా ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటు కు ప్రభుత్వం
అనుమతి ఇవ్వటం జరిగినది. వీరు సకాలంలో పరిశ్రమ ఏర్పాటు చేయనప్పటికిని ఆయిల్ పామ్ పంటలోని ప్రతి గెలను ప్రీ యూనిక్ కంపనీ కొనవాలసి ఉంటుంది. దీని కొరకు రానున్న రోజుల్లో ఆయిల్ పామ్ గెలల కొనుగోలు కేంద్రాలను మండలాల వారిగా ఏర్పాటు చేయించడం జరిగుతుందిఅట్టి కేంద్రాలను జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యములో ప్రీ యూనిక్ కంపనీ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున రైతులు ఆందోళన చెందనవసరం లేదు.ఆయిల్ పామ్ తోటల్లో పండిన
ప్రతి గింజను, (గెలను) ప్రీ యూనిక్ కంపెనీ ద్వారా కేంద్రాలలో కొనుగోలు చేయడం జరు తుంది. కావున రైతులు నిర్భయంగా ఉండాలని కోరడమైనది. సదరు ప్రీ
యూనిక్ కంపనీ కి వీలైనంత త్వరగా పరిశ్రమ (ఫ్యా క్టరీ) పనులు ప్రారంభించాలని ఆదేశించడమైనది.కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్, నిర్మల్ జిల్లా.

# అనుమానాస్పదంగా వివాహిత మృతి



**పెంచికల్ పేట్ :మార్చి 03 :**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం,పెంచికల్ పేట్ మండలం లో అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. లోడ్పల్లి గ్రామానికి చెందిన గుర్ల లలిత (35) అనే వివాహిత గ్రామ సమీప పంట చేన్లో మామిడి చెట్టు వద్ద అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. సోమవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం అటుగా వెళ్లిన మృతురాలి అత్త లక్ష్మి మృతదేయాన్ని చూసి కుటుంబీకులకు పోలీసులకు సమాచారం అందించింది. సమాచారం అందుకున్న పోలీసులు హుటా హుటిగా సంఘటన స్థలానికి సీఐ శ్రీనివాసరావు ఎస్సై కొమురయ్య చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూ టీమ్స్ సహాయంతో విచారణ జరిపారు. మృతదేహాన్ని పోస్ట్మాస్టర్ నిమిత్తం కాగజ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

మృతురాలి తల్లి తాను బాయి తన బిడ్డను అల్లుడు గణేశే హతమార్చాడని గత కొన్ని రోజులుగా అనుమానంతో వేధిస్తున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ జరుగుతున్నట్లు తెలిపారు. మృతురాలికి
ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు.

# రోజూ గుప్పెడు ఇవి తింటే చాలు..

## 17 రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ

జీవిత ప్రయాణంలో ప్రతి మలుపులోనూ ఎన్నో ప్రశ్నలు మనల్ని వెంటాడుతుంటాయి. కానీ, మన ఆరోగ్యం విషయానికి వస్తే, సమాధానం మన ప్లేట్‌లోనే దాగి ఉంది! మనం తినే ప్రతి ముద్ద, మన కణాల నిర్మాణానికి పునాది వేస్తుంది. అది ఆరోగ్యాన్ని పెంచే అమృతమా, లేక వ్యాధులను ఆహ్వానించే విషమా అనేది మన చేతుల్లోనే ఉంది.శరీరానికి నిజమైన సూపర్ ఫుడ్స్
నేటి వేగవంతమైన జీవనశైలిలో, ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఎర్ర మాంసాలు , చక్కెర పానీయాలు మన దైనందిన జీవితంలో భాగమైపోయాయి. ఇవి రుచికి బాగుండొచ్చు కానీ, వీటి ప్రభావం మాత్రం భయంకరమైనది. ఈ ఆహారపు అలవాట్లు కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే నిరాశ చెందాల్సిన అవసరం లేదు. ప్రకృతి మనకు అద్భుతమైన రక్షణ కవచాన్ని కూడా ఇచ్చింది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు , ఆరోగ్యకరమైన కొవ్వులు వంటి పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు యాంటీఆక్సిడెంట్లను , కణాలను దెబ్బతినకుండా రక్షించే సమ్మేళనాలను అందిస్తాయి. ఇవి మన శరీరానికి నిజమైన సూపర్ హీరోలు!చిన్నవే .. కానీ మేలులో అపారం:"ప్రతి భోజనం ఆరోగ్యం , హాని మధ్య ఒక ఎంపిక" అని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారంతో సహా జీవనశైలి మార్పుల ద్వారా 30-50% క్యాన్సర్ కేసులను నివారించవచ్చని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం



సమాజాన్ని పట్టిపీడిస్తున్న వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. డ్రై ఫ్రూట్స్ వివిధ రకాల క్యాన్సర్లను నివారించడంలో సహాయపడతాయని కనుగొన్నారు. డ్రై ఫ్రూట్స్... చిన్నవిగా కనిపించే ఈ ఆహార పదార్థాలు, మన ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం అపారం!
జీవితకాలం పెంపు :"70 సంవత్సరాలు , అంతకంటే ఎక్కువ వయస్సు గల వారిపై జరిపిన అధ్యయనంలో ఆసక్తి విషయాలు వెలుగులోకి వచ్చాయి. రోజువారీ నట్స్ వినియోగం ఆరోగ్యకరమైన జీవితకాలంతో సంబంధం కలిగి ఉందని కనుకొన్నారు. ఈ అధ్యయనంలో 9,916 మంది పాల్గొన్నారు. వారిలో సాధారణ తీసుకోవడం లేనిది, అరుదుగా, వారానికి లేదా రోజువారీగా వర్గీకరించారు. వారానికి మూడు లేదా అంతకంటే ఎక్కువ సేర్విన్గ్స్ నట్స్ తీసుకోవడం వల్ల మరణాలు, క్యాన్సర్ మరణాలతో పాటు అన్ని కారణాల మరణాల ప్రమాదాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు గట్టిగా చెబుతున్నారు.
17 రకాల క్యాన్సర్ల ప్రమాద ముప్పును రక్షణ:ప్రతిరోజూ గుప్పెడు డ్రై ఫ్రూట్స్ తినడం వలన రొమ్ము, పెద్దప్రేగు , క్లోమ క్యాన్సర్లతో సహా ఏకంగా 17 రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు , ఖనిజాలు పుష్కలంగా ఉన్న బాదం, వాల్‌నట్స్, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ ఆక్సీకరణ ఒత్తిడి , మంటను తగ్గిస్తాయి. ఈ ఆక్సీకరణ ఒత్తిడి , మంటలే క్యాన్సర్ అభివృద్ధికి ప్రధాన కారకాలు .వాల్‌నట్స్‌లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, పాలీఫెనోల్‌లు ఉన్నాయి, ఇవి కణితి పెరుగుదలను నిరోధిస్తాయి. బాదం , ఎండుద్రాక్ష ఫైబర్ అధికంగా ఉంటాయి, ఇది ప్రేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది . పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మీ ఆహారంలో డ్రై ఫ్రూట్స్ మిశ్రమాన్ని చేర్చడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా క్యాన్సర్‌కు వ్యతిరేకంగా సహజమైన, పోషక-నిండిన రక్షణగా కూడా పనిచేస్తుంది. కనుక మీ ఆహారపు అలవాట్లు అంతంత మాత్రంగా ఉన్నా, డ్రై ఫ్రూట్స్ మాత్రం మీ ఆరోగ్యానికి ఒక వరంలా పనిచేస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. కాబట్టి ఇప్పుడే మీ ఆహారపు అలవాట్లను మార్చుకోండి, డ్రై ఫ్రూట్స్‌ను మీ డైట్‌లో చేర్చుకోండి . ఆరోగ్యకరమైన, క్యాన్సర్ లేని జీవితాన్ని మీ సొంతం చేసుకోండి!

# ఊబకాయం ఎందుకు వస్తుంది?

## తగ్గటానికి ఏం చెయ్యాలి? తెలుసుకోండి!

ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు ఊబకాయంతో బాధపడుతున్నారు. ఊబకాయం కారణంగా చాలామంది చిన్న వయసులోనే అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఊబకాయంతో పాటు వచ్చే సమస్యలతో కొంతమంది చిన్న వయసులోనే ప్రాణాలు కూడా కోల్పోతున్నారు. అయితే అసలు ఊబకాయం రావడానికి కారణాలు ఏమిటి? ఎందువల్ల ఊబకాయం వస్తుంది? అన్నది ప్రస్తుతం
తెలుసుకుందాం.ఊబకాయం ఇందుకేప్రస్తుతం ఇళ్లల్లో వండుకునే వారి సంఖ్య బాగా తగ్గుతుంది. సమయానికి కడుపు నింపుకోవడం కోసం బయట దొరికే ఇన్స్టెంట్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ తింటున్నారు. చాలామంది అయితే ఆహారంలో వాడే హానికరమైన మసాలాలు, నూనెల కారణంగా మన శరీరానికి అవసరానికి మించిన క్యాలరీలు అందడం వల్ల కొవ్వు పెరిగిపోతుంది. ఇక ఈ పేరుకుపోయిన కొవ్వును కరిగించడం కోసం కనీసం వ్యాయామమైనా చేయాలి.నిద్రలేమితో
ఊబకాయం సమస్య
ఉరుకుల పరుగుల జీవితంలో వ్యాయామానికి కూడా సమయం లేకుండా చాలామంది ఇబ్బంది పడుతున్నారు. శరీర భాగాలు ప్రతిరోజూ కదిలించకపోతే వ్యాయామం చెయ్యకపోతే కచ్చితంగా ఉబకాయ బాధితులుగా మారతారని చెబుతున్నారు. అంతేకాదు శరీరానికి సరిపడా నిద్ర లేకపోయినా ఊబకాయం సమస్య వస్తుందని చెబుతున్నారు. ఒత్తిడితోనూ ఆందోళనతోను ఊబకాయ బాధితులుగా మారతారని హెచ్చరిస్తున్నారు.ఊబకాయ బాధితులు కావొద్దంటే ఇలా చెయ్యండిఊబకాయ బాధితులుగా మారకుండా ఉండాలి అంటే



ముఖ్యంగా ఈ విషయాలపైన శ్రద్ధ వహించాలి. తీసుకునే ఆహారం పట్ల అవగాహన ఉండాలి. ప్రతిరోజు మనం ఏం తింటున్నాం? ఏం తినకూడదు? అనే విషయాలు తెలుసుకోవాలి. ఆకుకూరలు, కూరగాయలతో పాటు పోషకాహారాన్ని ఎంచుకొని తినాలి. ఇక వ్యాయామం చేయడం ద్వారా బరువు తగ్గి శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.
ఈ అలవాట్లతో ఊబకాయానికి చెక్‌రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ప్రతిరోజు నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందే భోజనాన్ని పూర్తిచేయాలి. రాత్రి వేళల్లో ఫోన్ వాడకం తగ్గించి 7 , 8 గంటల పాటు నిద్రపోయేలా చూసుకోవాలి. ఒత్తిడి తగ్గించుకోవడానికి ప్రశాంతంగా ఉండడానికి ధ్యానం, యోగ వంటివి చేయాలి. ఇలా చేస్తే ఊబకాయం సమస్య నుండి కాస్త ఉపశమనం లభిస్తుంది. ఊబకాయ సమస్యను అధిగమించాలి అనుకునేవారు ఎందుకు బరువు పెరుగుతున్నామనేది తెలుసుకోవాలి. తదనుగుణంగా బరువు తగ్గే మార్గం చూడాలి.

## మహిళా సాధికారత కోసం బీసీ సేన కదలిక షాద్ నగర్‌లో కమిటీ ఏర్పాటు!

**మహిళలను రాజకీయంగా ప్రోత్సహించే లక్ష్యంతో బీసీ సేన మహిళా కమిటీ**



**షాద్ నగర్ మార్చ్03:**సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో బీసీ సేన మహిళా కమిటీ బీసీ సేన నియోజక వర్గ అధ్యక్షులు చంద్ర శేఖరప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు జరిగింది నియోజక వర్గ అధ్యక్షులుగా బాస వరలక్ష్మి ని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ విచ్చేసి మాట్లాడుతూ, మహిళా సాధికారితపై, బీసీ వర్గాల అభివృద్ధిపై తమ కట్టుబాటు వెల్లడించారు. అధ్యక్షురాలు మాట్లాడుతూ, "బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా, మహిళలు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ముందుకు సాగేలా మా బీసీ సేన శక్తివంతంగా పనిచేస్తుందని షాద్ నగర్ నియోజకవర్గంలో మహిళా కమిటీ ఏర్పాటు కావడం ఒక ముఖ్యమైన ముందడుగు. ఇది మహిళా శక్తికి నూతన దిశను అందిస్తుంది" అని పేర్కొన్నారు. అలాగే, ప్రభుత్వాన్ని కోరుతూ బీసీ రిజర్వేషన్లు, మహిళా సాధికారిత కోసం మరింత బలమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. "బీసీ సేన ఎల్లప్పుడూ న్యాయ పోరాటాల్లో ముందుంటుంది. మహిళల హక్కుల కోసం నిరంతరం పని చేస్తుంది" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్, షాద్ నగర్ కన్వీనర్ సత్యం,టౌన్ అధ్యక్షులు తంగేడు పల్లి శంకర్, కోశాధికారి చందులాల్ ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు శివ,పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్,కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ తదితర బీసీ సేన నాయకులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయులు ప్రేరణ శిక్షణ కార్యక్రమాన్ని తరగతి గదులకు తీసుకెళ్లండి. కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట్ జిల్లా** :జిల్లా స్థాయిలో నూతన ఉపాధ్యాయులకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నారాయణపేట నందునిర్వహించిన మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి కలెక్టర్, శ్రీమతి సిక్తా పట్నాయక్ హాజరై విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంపొందించడంలో నూతన ఉపాధ్యాయ ులల పాత్ర ఎంతో కీలకమైందని. టెక్స్ట్ బుక్ ను ,హ్యాండ్ బుక్కును వర్క్ బుక్ ను అలైన్ చేస్తూ వెనుకబడిన విద్యార్థులు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ జిల్లాను ఎస్ ఎల్ ఎన్ కార్యక్రమంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. జిల్లాలోని కొంతమంది ఉపాధ్యాయులు పనితీరు విన్నుత్నంగా ఉందని, అట్టి ఉపాధ్యాయులను ప్రశంసిస్తూనే, ఇటీవల నిర్వహించిన మిడ్లైన్ పరీక్షలో విద్యార్థుల ఫలితాలు మరింత ఆశ జనకంగా ఉండాల్సిందని , ఇకనుంచి తప్పనిసరిగా పాఠశాల సందర్శన సమయంలో తరచుగా మిమ్మల్ని కలుస్తుంటానని తెలియజేశారు. ఈ కార్య్ర కమంలో ప్రేరణాత్మకమైన తన అనుభవాలను పంచుకుంటూ, ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్ప తనాన్ని శ రాజేశ్వర్ జిహెచ్ఎం వేపుర్ చెప్పారు. డిఈవో గోవిందరాజులు మాట్లాడుతూ ఏ రకమ్రైన బోధనా పద్ధతి తరగతికి సరిపోతుందో అందుకు అనుగుణంగా పలు ఉదాహరణలు తీసుకొని బోధించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ అధికారి కోర్స్ డైరెక్టర్ విద్యాసాగర్, కోర్సు కోఆర్డినేటర్ కృష్ణారెడ్డి, మద్దూర్ ఎంఈఓ బాల కిష్టప్ప గారు, ఏ ఎస్ ఓ శ్రీనివాస్, వివిధ సబ్జెక్టుల డిఆర్పీలు శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, రాఘ వేంద్ర, విశ్వనాథ్ రెడ్డి, సుధీర్, అపర్ణ, శశిధర్ రెడ్డి, అనిత , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశయం గొప్పదైతే సంకల్పం కూడా సహకరిస్తుంది

**ఆలయ పునర్నిర్మాణం ఆశయమైతే ఎలాంటి కష్టానికైనా సంకల్పం తోడ్పడుతుంది గుడి పునర్నిర్మానంలో తన వంతు పాత్ర పోషిస్తున్న మాజీ సర్పంచ్ ఎల్లమ్మ నర్సింలు మరియు గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జెట్ట రమేష్**



**షాద్ నగర్ మార్చ్03** :ఆశయం గొప్పదైతే సంకల్పం కూడా సహకరిస్తుందని గట్టిగా నమ్మి రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని మోత్కులగూడ గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎల్లమ్మ నర్సింలు మరియు గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు. జెట్ట రమేష్ ఇరువురు తమ వంతు పాత్ర పోషిస్తూ గ్రామంలోని హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు. మోత్కుల గూడ గ్రామంలోని హనుమాన్ దేవాలయము ఎన్నో ఏళ్లుగా పురాతన స్థితిలోనే ఉందని, ఎన్ని ప్రభుత్వాలు మారిన, ఎందరెందరో నాయకులు గెలిచినా కూడా గుడి పునర్నిర్మాణ విషయంలో శ్రద్ధ తీసుకోకపోవడంతో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా నూతన గుడి నిర్మాణం మాత్రం చేపట్టడానికి ఎవరికి ముందుకు రాని తరుణంలో నర్సింలు రమేష్ లు ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయం. ఎందరేందరో మహానుభావుల వద్ద నుండి గుడి పునర్నిర్మాణవిషయంలో భారీగా విరాళాలు సేకరించి గుడిని అత్యద్భుతంగా తీర్చిదిద్దడంలో వీరిద్దరి కృషి ఎనలేనిదని గ్రామస్తులు అంటున్నారు. గ్రామంలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా, పార్టీలకతీతంగా దేవాలయ పునర్నిర్మాణ విషయంలో అందరూ తోడ్పాటు అందించాలని, దేవాలయం ఏ ఒక్కరి సొంతం కాదు, ఇది పూర్తి గ్రామ ప్రజలందరికీ అభిప్రాయంతో నిర్మాణం చేపడుతున్న విషయంలో గ్రామస్తులందరూ సహకరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# చదువుతున్న బాల బాలికలు విజయవంతంగా పూర్తి చేయాలి

**ఐ టి డి ఏ, పి ఓ, బి. రాహుల్**



**భద్రాచలం** :గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న బాల బాలికలు పదవ తరగతి వరకు కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి తదుపరి కోర్సులు ఏమి చదివితే ఎటువంటి ప్రయోజనం ఉంటుందన్న ఆలోచనకు వచ్చి జీవితంలో సాధించాల్సిన గోల్ ఒకటి ఏర్పాటు చేసుకొని ముందుకు పోతే అనుకున్నది సాధించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ విద్యార్థినిలకు సూచించారు. సోమవారం నాడు దుమ్ముగూడెం మండలం రామచంద్రుని పేట గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రేరణ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలే కాక ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఇప్పటినుండే కెరిర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో విద్యా ఉద్యోగ సమాచారం కోసం ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇది ఎంతగానో విద్యార్థులకు విద్యార్థులకు ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాలబాలికల్లో అంతర్గతంగా దాగి ఉన్న టాలెంట్ను గుర్తించి వారిలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని, పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు తదుపరి కోర్సులపై వారికి పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థినిలు తప్పనిసరిగా పదవ తరగతి కాగానే ఒక గోల్ ఏర్పాటు చేసుకొని సామర్థ్యాలను పెంచుకోవాలని, ప్రతిరోజు పాఠశాలల్లో పెట్టిన చార్టులు గమనించి వాటిలోని సారాంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. కెరీర్ గైడెన్స్ పై మీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ శాఖల లో పనిచేసే నిష్ణాతులైన ఉద్యోగస్తులు వారు ఉద్యోగాలు ఎలా పొందారు వాటికి సంబంధించిన సాధక బాధల గురించి విపులంగా వివరించారని, ప్రతి ఒక్కరు శ్రద్ధగా విన్నారు, కాబట్టి భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారు ఇప్పటినుంచే ప్రణాళికల రూపొందించుకొని ముందుకు పోవాలని అన్నారు. చాలామంది విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఏమి కాదల్చుకున్నారో చాలా విపులంగా చెప్పారని, చాలా సంతోషం మీ తల్లిదండ్రులు మీ మీద ఎంతో నమ్మకముతో మీ భవిష్యత్తు బాగుపడాలని కాయకష్టం చేసుకుంటూ మిమ్మల్ని చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి కోరిక నెరవేర్చాలని అన్నారు. నేను చదువుకునే రోజుల్లో నా యొక్క గోలు పైలెట్ కావాలని అనుకునేవాడినని, కానీ ఎనిమిదో తరగతి వరకు చదివే రోజులలో ఐఏఎస్ ఆఫీసర్ మా పాఠశాలకు రావడం వలన ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఐఏఎస్ కావాలని అనుకున్నానని, కానీ అనుకోని సమయంలో విద్యుత్ శాఖలో ఏఈగా విధులు నిర్వహించానని, నా యొక్క స్నేహితుని సలహా వలన ఆయన ఇచ్చిన స్ఫూర్తితో నేను ఐఏఎస్ ప్రిలిమినరీ పరీక్షలు రాసి ఐఏఎస్ గా సెలెక్ట్ అయ్యానని, కావున విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి అనుకున్నది సాధించే వరకు పట్టుదలగా చదివి మంచి ఉద్యోగాలు సాధించుకొని జీవితంలో స్థిరపడాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏపీఓ మరియు స్పెషల్ ఆఫీసర్ సున్నం రాంబాబు, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏటీడీఓ అశోక్ కుమార్, ఎంఈఓ సమ్మయ్య, తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణ, హెచ్ఎంలు నరసింహారావు, బట్టు రాములు, సోమశేఖర్, నరేందర్, సర్వేశ్వర దొర మరియు వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది

**ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**ఘనంగా శ్రీ రాగా స్కూల్ 20వ ఫౌండేషన్ డే వేడుకలు**



**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 3** :దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్త గూడెం మున్సిపల్ పరిధిలోని మేదర బస్తిలో ఉన్న శ్రీ రాగా స్కూల్ లో 20వ ఫౌండేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ వార్షికోత్సవం కార్యక్రమానికి ఎంఎల్ఏ కూనంనేని



సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో వుందని ఉపాధ్యాయ వృత్తిలోకి రావడం ఎంతో అదృష్టమని ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో తమ విద్యార్థులను ఆ దిశగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తాను ఈ రాజకీయాల్లోకి రాకముందు రామవరంలో స్కూల్ ను నడిపించడం జరిగిందని స్కూల్ జీవితం చాలా సంతృప్తిని చ్చిందని తెలిపారు. సేవా ధోరణితో శ్రీ రాగా స్కూల్ గత 20 సంవత్సరాలుగా నడిపిస్తున్న నిర్వాహకులు మల్లారపు వర ప్రసాద్ కవితలను అభినందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా కరస్పాండెంట్ మాల్లారపు వర ప్రసాద్ మల్లారపు కవితలు కేక్ కట్ చేసి వేడుక సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు విద్యార్థులకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. సాధించిన విజయాలు ఓటములను గుర్తు చేసుకుంటూ రాబోయే రోజుల్లో తమ విద్యార్థులు విలువైన జీవితాన్ని ఉన్నతమైన స్థానాన్ని పొంది శ్రీ రాగా స్కూల్ కి చీఫ్ గెస్టు లుగా రావాలనేది తమ కోరిక అని పేర్కొన్నారు. గత 19వ వార్షికోత్సవానికి శ్రీ రాగా ఓల్డ్ స్టూడెంట్ సిహెచ్ గోపినాథ్(చార్టెడ్ అకౌంటెంట్)గా రావడం జరిగిందని 20వ వార్షికోత్సవానికి మల్లారపు కీర్తి బెంగ్లూర్ లో ఎంఏ ఇంగ్లీష్ ముగించుకొని అక్కడే ఇంటర్నేషనల్ స్కూల్ లో వైస్ ప్రిన్సిపాల్ గా చేస్తూ ఈ "శ్రీ రాగా స్కూల్ 20వ ఫౌండేషన్ డే వేడుకలకు చీఫ్ గెస్ట్ గా రావడం ఎంతో ఆనందమయంగా ఉందన్నారు. అదేవిధంగా వేడుకల్లో హై కోర్టు అడ్వకేట్ గాదె రవిశంకర్, శ్రీనగర్ గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు మదరకోల కిషోర్, ఇంపాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ జేవి బాబు, ప్రముఖ కవి మ్యాథ్స్ సీనియర్ ఉపాధ్యాయులు చిట్టి మధుసూదన్ రావు, హనుమంత్ పాల్గొని పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్వేశ్వర రావు, రాంబాబు, సంధ్య, కౌసర్, రాంసింగ్, రేష్మ, నౌశీన్, సురేష్ కుమార్, గాయత్రి, అనుష, జ్యోతి, ధనలక్ష్మి, నాగమణి,శోభారాణి, జ్యోతిక విద్యార్థులు పాల్గొన్నారు.

## మోత్కూల గూడ హనుమాన్ దేవాలయం నిర్మాణానికి 26,000/ రూపాయలు విరాళం

**గ్రామ ఉప సర్పంచి జెట్ట శివకుమార్ దేవాలయానికి విరాళం**



**షాద్ నగర్ మార్చ్03:**రంగారెడ్డి జిల్లా,నం దిగామ మండల, మోత్కూల గూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయం నిర్మాణానికి సోమవారం నా గ్రామానికి చెందిన జెట్ట హనుమయ్య కుమా రుడు జెట్ట శివకుమార్ ఉప సర్పంచ్ తమ వంతు రూ 26,000 /-ఇరవై ఆరు వెయ్యిల రూపాయలు విరాళం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలోని హనుమంతుని కృప అందరి పై ఉండాలని అంటూ గ్రామ హనుమాన్ దేవాలయ నిర్మాణానికి తన వంతు సేవ చేసే భాగ్యం లభిం చడం తన పూర్వజన్మ సుస్మితంగా భావించారు.

ఈ సృష్టిలో ఆధ్యాత్మికతకు ఉన్న శక్తి మరొ కటి లేదని అన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో మోత్కూల గూడ గ్రామ పెద్దలు స్థానిక నాయ కులు యువకులు తదితరులు ఆలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని కొని యాడారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి,గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి హాల్ టికెట్ల విడుదల

పదో తరగతి పరీక్షలకు ప్రభుత్వం చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా పరీక్షలకు హాజరయ్యే విద్యా ర్థులకు ఈసారి హాల్ టికెట్లను విడుదల చేశారు. ఈ హాల్ టికెట్లు ఎక్కడెక్కడ డౌన్ లోడ్ కోసం అందుబాటులో ఉంటాయో వివరాలను కూడా వెల్లడించారు. విద్యా మంత్రి నారా లోకేష్ స్వయంగా ఈ మేరకు ట్వీట్ చేశారు. ఇందులో డియర్ ఎస్సెస్సీ స్టూడెంట్స్ అంటూ మొదలుపెట్టి వివరాలను వెల్లడించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు మార్చి 17 నుంచి 31 వరకూ నిర్వహించనున్నారు. వీటికి హాజరయ్యే విద్యార్థుల కోసం హాల్ టికెట్లను అధికారిక వెబ్ సైట్ తో పాటు మన మిత్ర వాట్సాప్ ఛానల్ ద్వారా కూడా విడుదల చేశారు. అధికారిక వెబ్ సైట్హాల్ టికెట్లను అప్ లోడ్ చేస్తున్నారు. అలాగే మన మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009ను సేవ్ చేసుకుని హాయ్ అని టైప్ చేస్తే విద్య సేవలు వస్తాయి. ఇందులో పదో తరగతి హాల్ టికెట్లను క్లిక్ చేస్తే వివరాలు వస్తాయి.

## ఆపదలో ఉన్న వారికి రక్తం దానం చేసినా లయన్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ముత్యంరెడ్డి




**తేదీ, మార్చ్, 03, 2025 సోమవారం నిర్మల్ జిల్లా** : బైంసా పట్టణంలోని శ్రీసా యి హాస్పిటల్ నర్సింగ్ హోమ్ మహారాష్ట్రకు చెందిన ఒక పేషెంట్ ఎమర్జన్సీ ఓ పాజిటివ్ రక్తం అవసరంఉండగా డాక్టర్ వృత్తి లొ ఉన్న పెద ప్రజలకు సేవ చేస్తు తను సమాజం కోసం తన వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో బ్లడ్ డోనేర్స్ గ్రూపు నిర్వాకుడు సురేష్ ఫోన్ చేసిన వెంటనే డాక్టర్ ముత్యం రెడ్డి,స్పందించి జీవందన్ బ్లడ్ బ్యాంక్ వచ్చి తన అమూల్యమైన ఓ పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది. ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగింది. రక్తం ఇచ్చిన దాత డాక్టర్ ముత్యం రెడ్డి కి పేషెంట్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరారు. రక్తదానం ద్వారా మూడు ప్రాణాలను కాపాడవచ్చు. 18 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ప్రతి వ్యక్తి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటవచ్చు. ఈ సంఘటన ద్వారా డాక్టర్ ముత్యము రెడ్డి, చూపించిన ఆదర్శం సమాజంలో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తుంది...ఆపదలో మేమున్నాం అంటున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ అండ్ టీం భైంసా.

## ఏకగ్రీవంగా మరిపెడ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులు గా మూడు శ్రీకుమార్**

**ప్రధాన కారదర్శి గా మొగులుగాని మహేందర్**

**ఉపాధ్యక్షులుగా తప్పెట్ల సురేష్**



**మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని జర్నలిస్ట్ కాలనీ లో సమావేశమైన మీడియా సభ్యులు నూతన ప్రెస్ క్లబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బోడ నాగేందర్,అధ్యక్షులుగా మూడు శ్రీకుమార్, ప్రధాన కార్యదర్శిగా మొగులుగాని మహేందర్, కోశాధికారిగా డాక్టర్. భాష్కర్ణి శ్రీనివాస్ రాజు లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తప్పెట్ల సురేష్, బానోత్ ప్రవీణ్ నాయక్ , గండి నాగరాజు, సహాయ కార్యదర్శులుగా బాశిపంగు వెంకన్న, చిలువేరు ఉపేందర్, సమాచార కార్యదర్శి చింత వెంకన్న,ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడ శ్రీనివాస్, ఈసీ మెంబర్లుగా దేవరశెట్టి లక్ష్మీనారాయణ, పులుసు సతీష్, షేక్ యాకుబ్, ఎండీ అఫ్జల్ ఖాన్, అలువాల ఉమేష్, లు ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా గాడిపెల్లి శ్రీశైలం, గంధసిరి రవి వ్యవహారించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీ కుమార్ మాట్లాడుతూ ఈ కమిటీ ఎన్నికకు సహకరించిన ప్రతీ మీడియా మిత్రునుకి ధన్యవాదాలు తెలిపారు ,

## ప్రమాదవశాత్తు కారులో మంటలు

**ప్రయాణికులు దిగడంతో తప్పిన ముప్పు**

**యాదగిరిగుట్ట,మార్చి3:** గజ్వేల్ నుంచి భువనగిరి వెళ్లే దారిలో ప్రమాదవశాత్తు కారులో మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తం కావడంతో తృటిలో ప్రాణాపాయం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. యాదగిరిగుట్టకు దైవ దర్శనం కోసం కొందరు కారులో బయల్దేరారు. తుర్కపల్లి సమీపంలోకి రాగానే కారు ముందు భాగం నుంచి పొగలు వచ్చాయి. ఇది గమనించిన డ్రైవర్.. కారులోని ప్రయాణికులను అప్రమత్తం చేశారు. అందరూ వెంటనే కారులోంచి దిగిపోవడంతో ముప్పు తప్పింది. ఘటనపై స్థానికులు పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజిన్‌తో అక్కడికి చేరుకున్న సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అదే సమయంలో అటుగా ప్రయాణిస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఎవరికైనా ప్రమాదం జరిగిందా? అని ఆరా తీశారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఇందిరమ్మ ఇళ్లకు లేఅవుట్ వేసిన అధికారులు



**మద్దూరు, (మార్చి 03) :** కొత్తపల్లి మండలంలోని గోకుల్ నగర్ గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి మూడు ఇండ్లకు లేఅవుట్ మార్కింగ్ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఎంపీడీవో కృష్ణారావు, ఎంపీఓ రామన్న,
పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ జనార్దన్, మాజీ సర్పంచ్ మీరన్ మరియు ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న కోటకొండ ను మండాలంగా ప్రకటించాలి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్



**నారాయణపేట్ జిల్లా :**అన్ని అర్హతలు ఉన్న కోటకొండ ను మండలం గా ప్రకటించాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెలలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కోటకొండ ను ముఖ్యమంత్రి నోటీ నుండి ప్రకటిస్తానని అనేక సందర్భాల్లో ఎమ్మెల్యే పర్నిక రెడ్డి గారు మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి గారు అనేక సందర్భాల్లో మీడియా ముఖంగా బహిరంగంగానే ప్రకటించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాల్సి ఉండే అన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశను నిరాశ చేశారన్నారు . ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, స్థానిక ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారు, నారాయణపేట జిల్లా కలెక్టర్ గారు స్పందించి జిల్లాలోని పెద్ద గ్రామపంచాయతీ అయిన కోటకొండ ను మండల కేంద్రంగా వెంటనే ప్రకటించాలి అన్నారు. జిల్లా కలెక్టర్ గా మీరు చొరవ తీసుకొని కోటకొండ ను మండలం గా ప్రకటించాలని కోరుతూ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తు కార్యాచరణ ఉద్యమాలు చేపడతామని అన్నారు. కార్యక్రమంలో నీలి దాము ,సలీం,మౌలాలి పాల్గొన్నారు.

## హత్య కేసును మిస్టరిని చేదించిన మణుగూరు పోలీసులు

### నిందితుడు వినోద్ సింగ్ అరెస్ట్
### వివరాలు వెల్లడించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి




**మణుగూరు :**మణుగూరు : దుర్గా ఇన్ఫ్రా కంపెనీ కార్మికుడు ముని ప్రసాద్ విశ్వకర్మ (32 ) హత్య కేసు మిస్టరీ ని పోలీసులు ఛేదించారు. దుర్గా ఓసి కంపెనీలో మెకానిక్ హెల్పర్ గా పనిచేస్తున్న ముని ప్రసాద్ విశ్వకర్మ ఫిబ్రవరి 27 రాత్రి కంపెనీ క్యాంపు సమీపంలో హత్యకు గురయ్యారు. కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మణుగూరు ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా డీఎస్పీ వంగ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తన బృందాలతో దర్యాప్తును ముమ్మరం చేశారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ లతో శరవేగంగా అనుమానితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎస్సై మేడ ప్రసాద్, ఎస్సై రంజి త్, ట్రైన్ ఎస్సై మనిషాలతో కలిసి మూడు బృందాలుగా ఏర్పడిన పోలీస్ లుఅనుమానిత ప్రదేశాలను పరిశీలించి,నిందితుని గుర్తించి అరెస్ట్ చేశారు. సోమవారం మణుగూరు డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు

## ఆత్మకూర్లో భూ కబ్జాలపై ప్రత్యేక కమీషన్తో విచారణ జరిపించాలి: సిపిఐ



**వనపర్తి జిల్లా :**ఆత్మకూరులో భూకబ్జాలపై ప్రత్యేక కమిషన్ వేసి విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. సోమ వారం వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని కలిసి మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు ఆత్మకూరు పట్టణం బాబా నగర్ కాలనీ టీఎన్జీవో భవన్ పక్కన 20 ఫీట్ల రోడ్డును ఆక్రమించి షాపులు నిర్మిస్తున్నారని కమీషనర్ టి పి ఓ ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఫిర్యాదు చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో 5 రోజులపాటు నిర్మాణాలు ఆపాలని, ఆక్రమణదారుపై చర్య తీసుకోవాలని నిరసన దీక్ష చేపట్టినా చర్య తీసుకోలేదని వారిని సస్పెండ్ చేయాలని కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వ భూములను సబ్ రిజిస్టర్ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని దృష్టికి తెచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కబ్జాలపై కలెక్టర్కు వివరించామని తగు చర్య తీసుకుంటామని సానుకూలంగా స్పందించారన్నారు. ఆత్మకూరులో ప్రైవేట్ వెంచర్లు వేసినప్పుడు 10 శాతం భూమిని ప్రజల సౌకర్యం కోసం ఖాళీగా ఉంచగా, ఆ భూములను కొందరు కబ్జా చేశారన్నారు. స్మశాన వాటిక భూములను కూడా ఆక్రమించారన్నారు కబ్జా చేసిన భూములకు సబ్ రిజిస్టర్ అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారన్నారు. బంగారు శ్రీనివాసులు రోడ్డున ఆక్రమించి నిర్మిస్తున్న రెండు షాపుల నిర్మాణాన్ని ఆపాలని కమీషనర్ కు టౌన్ ప్లానింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని, నిర్మాణం కొనసాగుతూనే ఉందన్నారు. కారకులైన కమీషనర్ టిపిఓ సబ్ రిజిస్టార్ లను సస్పెండ్ చేయాలన్నారు. చర్య తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి జే రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపాలకృష్ణ ,శ్రీహరి, మండల నేతలు లక్ష్మీనారాయణ చిన్న కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి సమస్యలను పరిష్కరించాలి

## కాంట్రాక్ట్ కార్మికుల పట్ల ఓబి కంపెనీలు దురుసుగా ప్రవర్తిస్తున్నాయి

**12 గంటల పని విధానం అమలు రద్దు చేయాలి**
**బి టి పి ఎస్ లో కాంట్రాక్ బిల్లులు వెంటనే చెల్లించాలి..**
**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**
**అన్నవరపుకనకయ్య , ఏ జె రమేష్**





**మణుగూరు :**మణుగూరు: వేసవి రాకముందే మణుగూరు మున్సిపాలిటీ 22 వార్డులలో 14 గ్రామపంచాయతీ లలో మంచినీటి సమస్యలు తలెత్తుతున్నాయని వెంటనే వాటిని పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు క:నకయ్య ఏజె రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మణుగూరు మున్సిపాలిటీలో శివలింగాపురం బాపనకుంట తదితర ఐదు గ్రామాలలో గత పది రోజుల నుండి మంచి నేటి సరఫరా నిలిచిపోయింది అన్నారు మున్సిపాలిటీ అధికారులు స్పందించడం లేదన్నారు మున్సిపల్ ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణ పనులు శాస్త్రీయంగా లేకపోవడం కారణంగా మంచినీటి సరఫరా ప్రజలకు చేరడం లేదన్నారు లంకమల్లారం, వెంకటపతి నగర్ 3వ బజార్ పగిడేరు ఇతర పంచాయతీలలో మంచినీరు వచ్చే వారికి మాత్రమే నీరు సకాలంలో వస్తున్నాయని రానివారికి పూర్తిగా రావడం లేదన్నారు వెంటనే పైపు లైన్ నిర్మాణం లోపాలను సరిచేసి అందరికీ మంచినీటి సరఫరా చేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు ఆదివాసి గ్రామాలలో ప్రజలు ఇంకా వాగులు వర్రెలపై ఆధారపడి మంచినీటిని ఉపయోగించుకుంటున్నారని తెలిపారు దీని కారణంగా ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని తెలిపారు సింగరేణిలో ఓబి కంపెనీలైన దుర్గ, మహాలక్ష్మి లలో కాంట్రాక్ట్ కార్మికుల పట్ల ఓబి కంపెనీలు దురుసుగా ప్రవర్తిస్తున్నాయని అన్నారు సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడం లేదన్నారు దీని కారణంగా కార్మికులు తీవ్ర ఒత్తిడి మరియు ఇబ్బందులకు గురవుతున్నారు అని తెలిపారు 12 గంటల పని విధానాన్ని అమలు చేసి కార్మికులను శ్రమ దోపిడి చేస్తున్నారని తెలిపారు సరైన వసతి సౌకర్యాలు లేక ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. సింగరేణి పని ప్రదేశాలలో డంప్ యార్డులలో వేసవికాలంలో నీళ్లు చల్లి దుమ్ము లేవకుండా చూడాలని హెచ్చరించారు విపరీతమైన దుమ్ము బొగ్గు చూర కారణంగా కాంట్రాక్ట్ కార్మికులు ,కార్మికులు స్థానిక ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు భద్రాద్రి పవర్ ప్లాంట్ లో చిన్న కాంట్రాక్టర్ల కు బిల్లులు రాణి కారణంగా కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించలేక పోతున్నారని అన్నారు దీంతో నెలలు గడుస్తున్న జీతాలు రాక కాంట్రాక్ట్ కార్మికులు ఆర్థికంగా అవస్థలు పడుతున్నారని అన్నారు బిల్లులు రాని కారణంగా తొమ్మిది నెలల నుండి కాంట్రాక్టర్లు కార్మికులకు జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు బిల్లులను వెంటనే పెండింగ్ లో ఉన్న బిల్లులను మంజూరు చేయించి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ప్రశ్నించిన వారిపై బిటిపిఎస్ అధికారులు కక్ష సాధింపు చర్యకు పాల్పడుతున్నారని అన్నారు. మార్చి 9న కామ్రేడ్ కాసాని ఐలయ్య సంస్మరణ సభను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, గద్దల శ్రీనివాసరావు, మండల కార్యదర్శులు సత్ర పల్లి సాంబశివరావు, పి నరసింహ రావు,, కొమరం కాంతారావు, దుబ్బా గోవర్ధన్, మడివి రమేష్, మణుగూరు మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, మడి నరసింహారావు, బొల్లం రాజు, పిట్టల నాగమణి, తోట పద్మ, పల్లపు నాగేశ్వరరావు, సుధాకర్ కుంజ రాజు తదితరులు పాల్గొన్నారు

# పార్టీ కోసం కష్టపడ్డా వారికే పదవులు ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం.పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా :**కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకోని రావడానికి ఎంతో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే పదవులు ఇష్టమని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోడిసీసీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అధ్యక్షత న జిల్లా పంచాయతీ రాజ్ సంఘటన్ రివ్యూ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షులు రాచమల్లు సిద్దేశ్వర్ మరియు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి లు హాజరై మాట్లాడారు.గత ప్రజా వ్యతిరేక పాలన లో పార్టీ పరంగా కొట్లాడి పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించాలని కొత్తగా వచ్చిన టిపిసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ద్వారా నేరుగా గ్రామ పంచాయతీలకు నిధులు అందించాలని భావించి అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ఐదు అంచెల విధానాన్ని దేశ తట ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కానీ గత పదేళ్లలో రాష్ట్రంలోని బీఆర్ ఎస్, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించకుండా గ్రామ పంచాయతీలు నిర్లక్ష్యానికి గురయ్యాయి అన్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఇటు రాష్ట్రాన్ని అటు దేశాన్ని అప్పుల కుప్పగా మార్చరన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామ పంచాయతీ ల అభివృద్ధికి కృషి చేస్తున్నారని,ఆరు గ్యారెంటీ పథకాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడే విధంగా పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కష్టపడ్డ వారికే టికెట్లు ఇచ్చి వారిని గెలిపించే బాధ్యత తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వార్ల విజయ్ కుమార్, మద్దూర్ పిఎసిఎస్ చైర్మన్ జి నరసింహ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రసన్నారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు శివకుమార్, ఇలా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎండి గౌస్, వివిధ మండలాల అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎండి సలీం,జి. సుధాకర్ నరహరి,కోట్ల రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,యూసఫ్ తాజ్, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ లో వచ్చిన సమస్యలు పరిష్కరిస్తాం ఐ టి డి ఏ పివో బి. రాహుల్



**భద్రాచలం :**మారుమూల గిరిజన గ్రామాల నుండి వివిధ సమస్యల ల పరిష్కారానికి గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజనుల యొక్క దరఖాస్తులను పరిశీలించి వారి యొక్క సమస్యల పరిష్కరించేలా సంబంధిత యూనిట్ అధికారులు చొరవ చూపాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.సోమవారం నాడు ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ ప్రతి దరఖాస్తుదారుని యొక్క సమస్యలు పరిష్కరించే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల అనుమతి కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, మరియు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, తమ పంట భూములలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, ఒంటరి మహిళలకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఏవో సున్నం రాంబాబు, ఏడి అగ్రికల్చర్ భాస్కరన్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్,ఏపీఓ పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, కొండరెడ్ల విభాగం అధికారి మనిధర్, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, మిషన్ మామ్ భగీరథ ఏఈఈ నారాయణ రావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, జేడీఎం హరికృష్ణ, వివిధ విభాగాలకు చెందిన నరేందర్, భద్రమ్మ, హెచ్ ఈ ఓ లింగానాయక్, భార్గవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల తదితరులు పాల్గొన్నారు.

## మద్దూరు మండలానికి హైమాస్ట్ లైట్లు మంజూరు



**మద్దూరు, (మార్చి 03) :** మద్దూరు మండలానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో 14 హైమాస్ట్ లైట్లు మంజూరైనట్లు మద్దూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నరసింహ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా కడ ఆఫీసర్ వెంకటరెడ్డికి, కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తిరుపతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ధనలక్ష్మీ యోగంతో ఈ వారం ఈ రాశు లవారి పంట పండుతుంది!



వేద జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ వారం గురు, చంద్రుల కలయిక వల్ల గజకేసరి రాజయోగం ఏర్పడుతుంది. అదేవిధంగా గురువు, శుక్రుడు స్థానాల మార్పు, చంద్రుడు, కుజుడు మధ్య సంబంధాల కారణంగా ధనలక్ష్మి యోగం ఏర్పడుతుంది. ఈ ధనలక్ష్మీ యోగం కారణంగా వివిధ రాశుల వారికి అదృష్టం కలిసి రాబోతుంది. ఈ వారం ధనలక్ష్మి యోగంతో లబ్ధిని పొందే ఆ రాశులు ఏమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం .

## చంద్రబాబు ఛాంబర్‌కు పవన్ కళ్యాణ్

### బడ్జెట్ కేటాయింపులు, అభివృద్ధి పనులపై చర్చ
### - ఐదు ఎమ్మెల్సీ పదవులపైనా ఇరు నేతల చర్చ

**అమరావతి,మార్చి3:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నాయని పవన్ అభిప్రాయ పడినట్లు తెలుస్తోంది. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు ఛాంబర్‌కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. ఆయన ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర బడ్జెట్, వివిధ శాఖలకు కేటాయింపులపై చర్చించారు. అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను బ్యాలెన్స్ చేస్తూ కేటాయింపులు ఉన్నట్లు పవన్ అభిప్రాయపడ్డారు. మే నెల నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు సంబంధించిన అంశాలు ఈ భేటీలో చర్చకు వచ్చాయి. ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక అంశంపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. దాదాపు గంటపాటు వీరి భేటీ కొనసాగింది. మే నుంచి ప్రారంభించే తల్లికి వందనం, అన్నదాత పథకాలపై భేటీలో చర్చించారు. అలాగే, ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీల ఎన్నికపైన ఇద్దరి నేతల మధ్య చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనా సమావేశంలో చర్చించారని సమాచారం.

# రోహిత్ లావుగా ఉంటాడు.. కాంగ్రెస్ మహిళా నేత షాకింగ్ కామెంట్




ఇంటర్నెట్ డెస్క్: కాంగ్రెస్ మహిళా నేత, అధికారిక ప్రతినిధి షామా మొహమ్మద్.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను శరీరాకృతిని విమర్శిస్తూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం కాంట్రవర్సీకి తెరలేపాయి. బీజేపీ విమర్శలు ఎక్కుపెట్టడంతో కాంగ్రెస్ చిక్కుల్లో పడినట్లైంది. ఈ వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదన్న హస్తం పార్టీ.. .ఆ మహిళా నేతను తన పోస్టు డిలీట్ చేయాలని సూచించింది కాంగ్రెస్ నేత షామా మొహమ్మద్ అకస్మాత్తుగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను టార్గెట్ చేస్తూ పోస్టు పెట్టారు. "రోహిత్ శర్మ ఓ క్రీడాకారుడిలా కాకుండా లావుగా ఉంటాడు. అతడు కచ్చితంగా బరువు తగ్గాలి. అసలేమాత్రం ఆకట్టుకునేలా ఉండని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఒక్కరే" అంటూ పరుష వ్యాఖ్యలు చేశారు.ప్రజలకు అడుక్కోవడం అలవాటైంది: కేంద్ర మాజీ మంత్రిఈ వ్యాఖ్యలు క్షణాల్లో వైరల్ కావడంతో బీజేపీ నేతలు ఆమెపై విమర్శలు గుప్పించారు. రోహిత్ ప్రపంచస్థాయి క్రీడాకారుడు అంటూ మద్దతుగా నిలిచారు. అయితే, షామా మాత్రం తన కామెంట్స్‌ను గట్టిగా సమర్థించుకున్నారు. "మునుపటి టీమిండియా కెప్టెన్లతో పోలిస్తే రోహిత్‌కు అంతటి ప్రపంచస్థాయి ఏముంది? అతడో సాధారణ స్థాయిగల కెప్టెన్. క్రీడాకారుడిగా కూడా అతడిది సాధారణ స్థాయియే. అదృష్టం కొద్దీ టీమిండియా కెప్టెన్సీ లభించింది" అంటూ కామెంట్ చేశారు. ఆ తరువాత ఆ పోస్టు తొలగించినప్పటికీ తన వ్యాఖ్యలను సమర్థించుకునే ప్రయత్నం చేశారు. 'నేను ఎవరినీ బాడీ షేమింగ్ చేయలేదు. క్రీడాకారులు ఫిట్‌గా ఉండాలని మాత్రమే అన్నాను. అతడు బరువు ఎక్కువగా ఉన్నాడని అనిపించింది. అదే విషయాన్ని చెప్పాను" అని ఆమె అన్నారు.

ఈ వ్యాఖ్యలపై బీజేపీ మరింత ఆగ్రహం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ అధికారిక ప్రతినిధి బాడీ షేమింగ్‌కు దిగారని, ప్రపంచకప్ విజేతను దారుణంగా అవమానించారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల హస్తం పార్టీని వీడి బీజేపీలో చేరిన రాధికా ఖేర్ కాంగ్రెస్‌ను తీవ్ర స్థాయిలో విమర్శించారు. క్రీడాకారులను కాంగ్రెస్ దశాబ్దాలుగా అవమాన పరుస్తోందని అన్నారు. ఆశ్రితపక్షపాతం ప్రదర్శించే పార్టీ సొంతంగా పైకెదిగిన క్రీడాకారుడిని విమర్శిస్తుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. రోహిత్ ఇండియాను విజేతగా నిలిపితే రాహుల్ గాంధీ తన పార్టీ నిర్వహణలో తడబడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఉనికికోల్పోకుండా చూసుకోవాలని జైరామ్ రమేశ్‌కు కూడా చురకలంటించారు.మరోవైపు, కాంగ్రెస్ ఈ కాంట్రవర్సీకి దూరం జరిగే ప్రయత్నం చేసింది. "దేశానికి క్రీడాకారులు చేసిన సేవకు కాంగ్రెస్ అత్యున్నత గౌరవం ఇస్తుంది" అని ఆ నేత పవన్ ఖేరా అన్నారు. రోహిత్‌ను విమర్శిస్తూ పెట్టిన పోస్టును తొలగించాలని షామాను వెల్లడించారు.

# కివీస్‌నూ పడగొట్టి.. అజేయంగా నిలిచి..



**దుబాయ్:** చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ వేటలో భారత వన్డే జట్టు అదరగొడుతోంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణిస్తూ ప్రత్యర్థుల పనిబడుతున్న రోహిత్ సేన ఆదివారం న్యూజిలాండ్‌ను 44 పరుగుల తేడాతో ఓడించింది. దీంతో గ్రూప్ 'ఎ'లో ఆరు పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచిన భారత్.. ఈనెల 4న జరిగే తొలి సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడనుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్ (79), హార్దిక్ పాండ్యా (45), అక్షర్ పటేల్ (42) రాణించారు. హెన్రీ 5 వికెట్లు తీశాడు. ఛేదనలో కివీస్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌటైంది. కేన్ విలియమ్సన్ (81) ఒంటరి పోరాటం చేయగా, శాంట్నర్ (28) చివర్లో ఫర్వాలేదనిపించాడు. పేసర్ హర్షిత్ స్థానంలో జట్టులోకి వచ్చిన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (5/42) ఐదు వికెట్లతో భేష్ అనిపించాడు. కుల్దీప్ (2/56)కు రెండు వికెట్లు దక్కాయి. వరుణ్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

కేన్ మినహా..: మందకొడిగా మారిన పిచ్‌పై 250 పరుగుల ఛేదన కివీసకు సవాల్‌గా మారింది. కేన్ విలియమ్సన్ మాత్రమే భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. మిగతా బ్యాటర్ల నుంచి అతడికి పెద్దగా సహకారం అందలేదు. నాలుగో ఓవర్‌లోనే ఓపెనర్ రచిన్ (6)ను హార్దిక్ అవుట్ చేశాడు. ఆ తర్వాత కేన్ జాగ్రత్తగా ఆడుతూ ఓపెనర్ యంగ్‌తో రెండో వికెట్‌కు 32, మిచెల్ (17)తో మూడో వికెట్‌కు 44, లాథమ్ (14)తో కలిసి నాలుగో వికెట్‌కు 40 పరుగులు జోడించాడు. ఈక్రమంలో తను అర్ధసెంచరీ కూడా పూర్తి చేశాడు. అయితే మధ్య ఓవర్లలో స్పిన్నర్లు ఆధిపత్యం చూపారు. దీంతో సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతూ వచ్చింది. దీనికితోడు 36వ ఓవర్‌లో హిట్టర్ ఫిలిప్స్ (12), బ్రేస్‌వెల్ (2)లను వరుణ్ అవుట్ చేయడంతో కివీస్ 159/6తో ఒత్తిడిలో పడింది. ఇక ఓపిగ్గా క్రీజులో నిలిచిన విలియమ్సన్ వికెట్‌ను అక్షర్ తీయడంతో ప్రత్యర్థి ఆశలు వదులుకుంది. వరుణ్ టెయిలెండర్ల పనిబట్టడంతో మరో 4.3 ఓవర్లుండగానే మ్యాచ్ ముగిసింది.

శ్రేయాస-అక్షర్ జోడీ నిలకడ: టాస్ కోల్పోయిన భారత్ తొలిసారి బ్యాటింగ్‌కు దిగింది. అయితే పవర్‌ప్లేలోనే ఓపెనర్లు గిల్ (2), రోహిత్ (15), విరాట్ (11) వికెట్లను కోల్పోయింది. ఈ దశలో శ్రేయాస-అక్షర్ జోడీ ఆదుకోగా.. చివర్లో హార్దిక్ వేగం ఓ మాదిరి స్కోరుకు కారణమైంది. ఫామ్‌లో ఉన్న గిల్‌ను మూడో ఓవర్‌లోనే హెన్రీ ఎల్బీ చేశాడు. రోహిత్, విరాట్ వరుస ఓవర్లలో పెవిలియన్‌కు చేరడంతో భారత్ 30/3 స్కోరుతో ఇబ్బందుల్లో పడింది. కానీ శ్రేయాస్ బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. తనకు మరో ఎండ్ నుంచి అక్షర్ అద్భుత సహకారం అందించాడు. పిచ్ నెమ్మదిగా మారడంతో వికెట్‌ను చేజారనీయకుండా ఈ జోడీ 8 ఓవర్లపాటు సింగిల్స్‌కే పరిమితమైంది. 17వ ఓవర్‌లో శ్రేయాస్ షార్ట్ పిచ్ బంతులను హ్యాట్రిక్ ఫోర్లుగా మలిచి స్కోరులో కదలిక తెచ్చాడు. ఆ వెంటనే స్పిన్నర్లు కట్టడి చేయడంతో ఆచితూచి ఆడాల్సి వచ్చింది. దీంతో శ్రేయాస్ 75 బంతుల్లో తన కెరీర్‌లో నెమ్మదైన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అయితే రచిన్ బౌలింగ్‌లో అక్షర్ అవుట్ కావడంతో నాలుగో వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. కాసేపటికే ఓరౌర్కీ షార్ట్ పిచ్ బంతికి శ్రేయాస్ క్యాచ్ అవుటయ్యాడు. రాహుల్ (23), జడేజా (16) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగిన వేళ హార్దిక్ డెత్ ఓవర్లలో వేగం చూపాడు. 49వ ఓవర్‌లో వరుసగా 4,4,6తో 15 రన్స్ సమకూరాయి. ఆఖరి ఓవర్‌లో హార్దిక్, షమి (5)లను అవుట్ చేసిన హెన్రీ ఐదు వికెట్లను పూర్తి చేసుకున్నాడు.స్కోరుబోర్డుజిభారత్: రోహిత్ (సి) యంగ్ (బి) జేమిసన్ 15బీ గిల్ (ఎల్బీ) హెన్రీ 2బీ విరాట్ (సి) ఫిలిప్స్ (బి) హెన్రీ 11బీ శ్రేయాస్ (సి) యంగ్ (బి) ఓరౌర్కీ 79బీ అక్షర్ (సి) విలియమ్సన్ (బి) రచిన్ 42బీ రాహుల్ (సి) లాథమ్ (బి) శాంట్నర్ 23బీ హార్దిక్ (సి) రచిన్ (బి) హెన్రీ 45బీ జడేజా (సి) విలియమ్సన్ (బి) హెన్రీ 16బీ షమి (సి) ఫిలిప్స్ (బి) హెన్రీ 5బీ కుల్దీప్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు: 10బీ మొత్తం: 50 ఓవర్లలో 249/9. వికెట్ల పతనం: 1-15, 2-22, 3-30, 4-128, 5-172, 6-182, 7-223, 8-246, 9-249. బౌలింగ్: హెన్రీ 8-0-42-5బీ జేమిసన్ 8-0-31-1బీ ఓరౌర్కీ 9-0-47-1బీ శాంట్నర్ 10-1-41-1బీ బ్రేస్‌వెల్ 9-0-56-0బీ రచిన్ 6-0-31-1.న్యూజిలాండ్: యంగ్ (బి) వరుణ్ 22బీ రచిన్ (సి) అక్షర్ (బి) హార్దిక్ 6బీ విలియమ్సన్ (స్టంప్) రాహుల్ (బి) అక్షర్ 81బీ మిచెల్ (ఎల్బీ) కుల్దీప్ 17బీ లాథమ్ (ఎల్బీ) జడేజా 14బీ ఫిలిప్స్ (ఎల్బీ) వరుణ్ 12బీ బ్రేస్‌వెల్ (ఎల్బీ) వరుణ్ 2బీ శాంట్నర్ (బి) వరుణ్ 28బీ హెన్రీ (సి) విరాట్ (బి) వరుణ్ 2బీ జేమిసన్ (నాటౌట్) 9బీ ఓరౌర్కీ (బి) కుల్దీప్ 1బీ ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 45.3 ఓవర్లలో 205 ఆలౌట్. వికెట్ల పతనం: 1-17, 2-49, 3-93, 4-133, 5-151, 6-159, 7-169, 8-195, 9-196, 10-205. బౌలింగ్: షమి 4-0-15-0బీ హార్దిక్ 4-0-22-1బీ అక్షర్ 10-0-32-1బీ వరుణ్ 10-0-42-5బీ కుల్దీప్ 9.3-0-56-2బీ 1.

# మళ్లీ నష్టాలే.. 73 వేల దిగువకు పడిపోయి కోలుకున్న సెన్సెక్స్..



శుక్రవారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు సోమవారం కూడా అదే బాటలో కొనసాగాయి. లాభాలతో ప్రారంభమై నష్టాల్లోకి వెళ్లిపోయాయి. గత కొన్ని వారాల్లో సెన్సెక్స్ ఏకంగా 12500 పాయింట్లకు పైగా కోల్పోవడం విశేషం. గత శుక్రవారం అమెరికా మార్కెట్లు లాభాలతో ముగియడంతో సోమవారం దేశీయ సూచీలు లాభాలతో ప్రారంభమయ్యాయి. అయితే ఆ లాభాలు ఎక్కువ సేపు నిలవలేదు. సెన్సెక్స్ ఒక దశలో 72, 800 దిగువకు పడిపోయింది. మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకుంది. (%దీబంఅఅవంం చీవషం).శుక్రవారం ముగింపు (73, 198)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 220 పాయింట్లకు పైగా లాభంతో రోజును ప్రారంభించిన సెన్సెక్స్ ఆ తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో 400 పాయింట్లకు పైగా కోల్పోయి 72, 784 వద్ద ఇంట్రాడే కనిష్టానికి చేరుకుంది. మధ్యాహ్నం తర్వాత మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో కాస్త కోలుకుంది. ముఖ్యంగా చివరి గంటలో కొనుగోళ్లు జరిగాయి. చివరకు సెన్సెక్స్ 112 పాయింట్ల నష్టంతో 73, 085 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. ఒక దశలో 100 పాయింట్లకు పైగా కోల్పోయి చివరకు 5.4 పాయింట్ల స్వల్ప నష్టంతో 22, 119 వద్ద స్థిరపడింది.సెన్సెక్స్‌లో ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్, సుప్రీమ్ ఇండస్ట్రీస్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఆర్ఈసీ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఏంజెల్ వన్, బీఎస్ఈ లిమిటెడ్, ఇండియన్ రెన్యుబుల్ ఎనర్జీ, ఎమ్‌సీఎక్స్ ఇండియా షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 68 పాయింట్లు లాభపడింది. బ్యాంక్ నిఫ్టీ 230 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది.

# ఉద్యోగులకు ఓలా షాకింగ్ న్యూస్.. వెయ్యి మందిపై వేటుకు సిద్ధం..?




ఎలక్ట్రిక్ టూవీలర్ తయారీ సంస్థ ఓలా మరోసారి ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. లాభాలను పెంచుకునే క్రమంలో ఓలా మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. గడిచిన కొన్ని త్రైమాసికాల్లో ఓలా సంస్థ వరుసగా నష్టాలనే నమోదు చేస్తోంది. దీంతో నష్ట నివారణ చర్యలో భాగంగా ఓలా యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 1,000 మంది ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులను తొలగించాలని యోచిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయిప్రొక్యూర్‌మెంట్, కస్టమర్ రిలేషన్స్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సహా పలు విభాగాల్లో ఈ కోత ఉండనున్నట్లు సమాచారం. దాదాపు ఐదు నెలల్లోనే ఓలా ఎలక్ట్రిక్ రెండోసారి ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతోంది.

# సెమీస్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్.. స్వదేశానికి వచ్చేసిన కీలక మెంబర్



ఛాంపియన్స్ ట్రోఫీ - 2025 హెూరాహెూరీగా జరుగుతున్న సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌లో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో సంచలనాలు నమోదు అవుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహిస్తున్న పాకిస్థాన్ సెమీస్‌కు చేరకుండానే ఇంటి దారి పట్టింది. మరో వైపు ఇంగ్లాండ్ వంటి పటిష్టమైన జట్టును ఓడించి ఆఫ్ఘనిస్తాన్ సంచలనం సృష్టించింది. ఇక టోర్నమెంట్‌లో ఒక్క మ్యాచ్ కూడా గెలవకుండానే ఇంగ్లీష్ టీం తమ పోరాటాన్ని ముగించింది.ఇండియాతో పాటు, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు సెమీ ఫైనల్‌కు చేరుకున్నాయి. టీమిండియాతో ఆస్ట్రేలియా తలపడుతుండగా, సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు పోటీ పడనున్నాయి. మంగళవారం టీమిండియా,ఆస్ట్రేలియా జట్ల మధ్య తొలి సెమీ ఫైనల్ జరగనుండగా, బుధవారం సౌతాఫ్రికా, న్యూజిలాండ్ జట్ల మధ్య రెండో సెమీ ఫైనల్ జరగనుంది. గెలిచిన జట్లు ఫైనల్లో తలపడనున్నాయి.ఆస్ట్రేలియాపై టీమిండియా గెలిస్తే ఫైనల్ మ్యాచ్ దుబాయ్‌లో జరుగుతుంది.ఒకవేళ ఈ మ్యాచ్‌లో భారత జట్టు ఓడిపోతే ఫైనల్ మ్యాచ్ పాకిస్థాన్‌లో నిర్వహించనున్నారు.ఇదిలా ఉంటే సెమీ ఫైనల్‌కు ముందు టీమిండియాకు బ్యాడ్ న్యూస్ అందింది. భారత క్రికెట్ జట్టు మేనేజర్ ఆర్.దేవరాజ్ ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి మధ్యలోనే తప్పుకున్నారు. ఆదివారం ఆయన తల్లి కమలేశ్వరి మరణించడంతో దేవరాజ్ జట్టును వీడి హైదరాబాద్‌కు వచ్చేశారు. తల్లి అంత్యక్రియల్లో దేవరాజ్ పాల్గొనడానికి దేవరాజ్ ఛాంపియన్స్ ట్రోఫీ మధ్యలోనే స్వదేశానికి వచ్చేశారు.దేవరాజ్ ప్రస్తుతం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కార్య దర్శిగా కొనసాగుతున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఆయన దుబాయ్‌కు వెళ్లడం జరిగింది.

# కేకేఆర్‌కు కొత్త రైడర్



మచ్ అవైటెడ్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ 18వ ఎడిషన్ గడువు దగ్గరపడుతోంది. మార్చి 22వ తేదీన తొలి మ్యాచ్ జరుగనుంది. 2024లో ఐపీఎల్ టైటిల్ గెలుచుకున్న కోల్‌కత నైట్ రైడర్స్.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీ కొట్టనుంది. నైట్ రైడర్స్ హెూమ్ పిచ్ ఈడెన్ గార్డెన్స్ దీనికి వేదిక.2008 నాటి తొలి సీజన్ తరువాత ఈ రెండు జట్లు తొలి మ్యాచ్‌లో ఎదురుపడటం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మే 20వ తేదీన తొలి క్వాలిఫయర్ ఉంటుంది. 21వ తేదీన ఎలిమినేటర్, 23వ తేదీన రెండో క్వాలిఫయర్ షెడ్యూల్ అయ్యాయి. ఇక 25వ తేదీన ఫైనల్స్ మ్యాచ్ జరుగుతుంది. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్‌కు హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదిక.గత ఏడాది ఛాంపియన్‌గా నిలిచిన కేకేఆర్‌లో కీలక మార్పులు చేర్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఆ సీజన్ వరకూ కేప్టెన్‌గా వ్యవహరించిన శ్రేయాస్ అయ్యర్ ఇప్పుడు జట్టులోనే లేడు. ఈ సీజన్‌లో అతను పంజాబ్ కింగ్స్ తరఫున ఆడనున్నాడు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన వేలం పాట సందర్భంగా అతన్ని కొనుగోలు చేసిందా జట్టు ఫ్రాంఛైజీ.26.75 కోట్ల రూపాయలకు శ్రేయాస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకుంది.

అతని రాకతో పంజాబ్ కింగ్స్‌కు కేప్టెన్ కొరత తీరిపోయినట్టయింది కేప్టెన్సీ ట్యాగ్ కోసమే అయ్యర్‌ను అంత ధర పెట్టి కొనుగోలు చేసింది. 2024 సీజన్ వరకూ అతను కోల్‌కత నైట్ రైడర్స్‌కు ప్రాతినిథ్యాన్ని వహించాడు. ఈ సీజన్‌లో జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు.అదే ఆశ ఇప్పుడు పంజాబ్ కింగ్స్‌లోనూ ఉంది. కప్‌ను అందుకోవాలనే చిరకాల కోరికను శ్రేయాస్ అయ్యర్ నెరవేర్చగలడని భావించింది. ఇప్పటి దాకా ఐపీఎల్ ఛాంపియన్‌షిప్‌గా నిలవని జట్లల్లో పంజాబ్ కింగ్స్ ఒకటి. 2008 నుంచీ ఇప్పటివరకు ఈ జట్టు ఒక్కసారి కూడా కప్‌ను గెలవలేదు. ఈ సారి ఆ కలను నెరవేర్చుకోవాలనే పట్టుదలతో ఉంది.

# విదర్భ.. మూడోసారి



**నాగ్‌పూర్:** సీజన్ ఆసాంతం అదరగొట్టిన విదర్భ ప్రతిష్మాత్మక రంజీట్రోఫీని దక్కించుకుంది. కేరళతో జరిగిన ఫైనల్ ఆదివారం డ్రాగా ముగియగా..మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యంతో విదర్భ జట్టు చాంపియన్‌గా నిలిచింది. మ్యాచ్ మూడోరోజున విదర్భకు 37 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ లభించడంతోనే..టైటిల్ ఎవరిదో దాదాపు ఖరారైంది. మొదటి ఇన్నింగ్స్‌లో 379 రన్స్ చేసిన విదర్భ..కేరళను తొలి ఇన్నింగ్స్‌లో 342 పరుగులకు ఆలౌట్ చేసింది. ఇక..ఓవర్‌నైట్ స్కోరు 249/4తో ఐదో, చివరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన విదర్భ ఆట నిలిపివేసే సమయానికి 375/9 స్కోరు చేసింది. కిందటి రోజు 132 పరుగులతో ఆడుతున్న కరుణ్ నాయర్ తన స్కోరుకు మరో మూడు పరుగులే జోడించి అవుటయ్యాడు. దర్శన్ నల్‌కండే (51) అజేయ అర్ధ శతకం సాధించాడు.కేరళ స్పిన్నర్ ఆదిత్య సర్వాటే 4 వికెట్లు పడగొట్టాడు. విదర్భ బ్యాటర్ డానిష్ మలేవార్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా, విదర్భకే చెందిన లెఫ్టామ్ స్పిన్నర్ హర్ష్ దూబే (69 వికెట్లు, 476 పరుగులు) 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస'గా నిలిచారు. కాగా, విదర్భ జట్టు రంజీట్రోఫీని గెలవడం ఇది మూడోసారి. 2017-18, 2018-19లో వరుసగా రెండుసార్లు ఆ జట్టు విజేతగా నిలిచింది. గతేడాది ఫైనల్లో ముంబై చేతిలో ఓడిన విదర్భ రన్నర్‌పతో సరిపెట్టుకుంది. ఈసారి విజయ్ హజారే ట్రోఫీ వన్డే టోర్నీలో విదర్భ రన్నర్‌పగా నిలవడం విశేషం.రూ. 3 కోట్ల రివార్డువిజేతగా నిలిచిన తమ జట్టుకు విదర్భ క్రికెట్ సంఘం రూ. 3 కోట్లు నజరానాగా ప్రకటించింది. టోర్నీలో 69 వికెట్లతో చరిత్ర సృష్టించిన స్పిన్నర్ హర్ష్ దూబేకు అదనంగా రూ. 25 లక్షలు అందజేయనుంది. అలాగే కరుణ్ నాయర్, యశ్ రాథోడ్‌లకు చెరో రూ. 10 లక్షలు ప్రకటించింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఆమెతో నా తొలి ముద్దు ఎప్పటికి మర్చిపోలేను

## - నాగ చైతన్య

హీరో నాగచైతన్య, హీరోయిన్ సమంతల బంధం గురించి అందరికి తెలిసిన విషయమే. ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట.. కొన్ని సంవత్సరాలకే విడాకులు తీసుకోవడం జరిగింది. తెలుగు ఇండస్ట్రీలో సమంత -నాగ చైతన్య జంట బెస్ట్ పెయిర్‌గా నిలుస్తుందని అంతా భావించారు. కానీ వీరి మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుని ఎవరి జీవితాన్ని వారు కొనసాగిస్తున్నారు.అయితే విడాకుల విషయంలో అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి.. సమంతది తప్పంటే.. లేదు నాగ చైతన్యదే తప్పని సోషల్ మీడియా వేదికగా యుద్ధం చేసుకున్నారు.విడాకులపై నాగ చైతన్య ఎప్పుడు మాట్లాడింది లేదు. కానీ సమంత మాత్రం తన సినిమాల విడుదల సమయంలో పరోక్షంగా విడాకులపై స్పందిస్తూ వస్తున్నారు. అయితే వారిద్దరు తిరిగి కలిస్తే చాలా బాగుంటుందని అభిమానులు కోరుకున్నారు.అయితే వీరి విడాకులపై అభిమానులు రెండు వర్గాలుగా విడిపోయి



విమర్శలు చేసుకున్నారు. నాగ చైతన్య మరో అమ్మాయితో రిలేషన్‌లో ఉన్నారనే సమంత విడాకులు తీసుకుందని ఆమె అభిమానులు ఆరోపించగా, నటనకు దూరంగా ఉండాలని నాగ చైతన్య చెప్పినప్పటికీ సమంత వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతోనే ఆమె నుంచి విడిపోయారని చైతన్య అభిమానులు వాదించారు. అయితే నాగ చైతన్య శోభిత ధూళిపాళతో ప్రేమ వ్యవహారం నడిపి, ఆమెను వివాహం చేసుకున్నాడు. సమంత మాత్రం సింగిల్‌గానే ఉన్నారు. విడాకులు తీసుకున్న తర్వాత ఇద్దరూ తమ తమ జీవితాల్లో బిజీగా మారిపోయారు. విడాకులు తీసుకున్న తరువాత ఈ జంట నేరుగా కలిసింది లేదు.ఇదిలా ఉంటే గతంలో నాగ చైతన్య మాట్లాడిన వీడియో ఒకటి ఇప్పుడు వైరల్‌గా మారింది. పెళ్లి తర్వాత నాగ చైతన్య రానా నిర్వహించిన ఓ షోలో పాల్గొన్నారు.ఆ సమయంలో ఆయన తన తొలి ముద్దు అనుభవం గురించి వెల్లడించారు. తొమ్మిదో తరగతిలోనే మొదటి ముద్ద ఇచ్చిన విషయాన్ని నాగ చైతన్య బయటపెట్టారు."ఆ ముద్దు నా జీవితమంతా పని చేసింది" అని నవ్వుతూ నాగ చైతన్య చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ఓ అభిమాని నాతో మాట్లాడుతూ ..సమంత కంటే మీరే తెల్లగా ఉన్నారని చెప్పడం కూడా నాకు మర్చిపోలేని జ్ఞాపకమని నాగ చైతన్య తెలిపారు. ఈ ఇంటర్వ్యూ జరిగే సమయానికి నాగ చైతన్య, సమంత కలసే ఉన్నారు. వీరిద్దరు కలిసి నటించిన మొదటి సినిమా ఏ మాయ చేశావేలోనే ఈ జంట ఓ రేంజ్‌లో రెచ్చిపోయారు. ఈ మూవీలో చైతూ, సమంత రొమాన్స్ సీన్లు ఉంటాయి.

# అప్పుడు అన్నారు.. ఇప్పుడు అమలు చేశారు

95 ఏళ్ళుగా ఆస్కార్ అవార్డుల్లో ఈ కేటగిరీలనే 'బిగ్ ఫైవ్' భావిస్తూ వస్తున్నారు. అయితే రెండు సంవత్సరాల క్రితం విఖ్యాత హాలీవుడ్ దర్శకులు స్టీవెన్ స్పీల్ బెర్గ్, జేమ్స్ కేమరాన్ వంటివారు ఇకపై ఏ సినిమా అవార్డుల్లోనైనా 'బిగ్ సెవెన్' ను పరిగణించాలని పేర్కొన్నారు.
సాధారణంగా ఏ సినిమా అవార్డుల్లోనైనా ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటి, ఉత్తమ నటుడు, ఉత్తమ స్క్రీన్ ప్లే అన్నవే ముందు వరుసను ఆక్రమిస్తూ ఉంటాయి.
అందువల్లే 95 ఏళ్ళుగా ఆస్కార్‌అవార్డుల్లో ఈ కేటగిరీలనే 'బిగ్ ఫైవ్' భావిస్తూ వస్తున్నారు. అయితే రెండు సంవత్సరాల క్రితం విఖ్యాత హాలీవుడ్ దర్శకులు స్టీవెన్ స్పీల్ బెర్గ్, జేమ్స్ కేమరాన్ వంటివారు ఇకపై ఏ సినిమా అవార్డుల్లోనైనా 'బిగ్ సెవెన్' ను పరిగణించాలని పేర్కొన్నారు. ఎందుకంటే ఓ సినిమా రూపకల్పనకు ప్రప్రథమంగా కావలసినది కథ, ఆ తరువాత నిర్మాత, ఆ పై దర్శకుడు. వారికి కావలసిన తగిన నటీనటులు, వారి నటనను తెరకెక్కించే సినిమాటోగ్రఫి ప్రేక్షకులను మెప్పించేలా షూట్ చేసిన సినిమాను పొందుపరిచే ఎడిటింగ్ కూడా అత్యంత అవసరమని దిగ్దర్శకులు భావించారు. అప్పటి నుంచీ 'బిగ్ సెవెన్'అనే పదం విశేషంగా వినిపిస్తోంది. అంతకు ముందు 'బిగ్ ఫైవ్'కే పరిమితమైన మాట, గత యేడాది నుండి సినిమాటోగ్రఫి, ఎడిటింగ్ విభాగాలను కూడా జత చేసుకొని 'బిగ్ సెవెన్' మారింది. అంతేకాదు అమెరికాలోని అత్యధికులకు 'నంబర్ సెవెన్' అన్నది లక్కీ నంబర్. దేవుడు సృష్టి ఆరంభంలోనే



ఏడు రోజులను నిర్ధారించినందువల్ల 'ఏడు' అన్నది లక్కీ నంబర్ గా భావిస్తారు. అది మతపరమైన విశ్వాసం కాగా, జార్జి మిల్లర్ అనే మానసిక వైద్యనిపుణుడు మనిషి మస్తిష్కం ఏకకాలంలో ఏడు విషయాలను గుర్తు పెట్టుకోగలదని నిర్ధారించారు. అమెరికాలోనే కాకుండా ప్రపంచంలోని అత్యధిక దేశాలలో 'ఏడో' నంబర్ కు ఎంతో ప్రాధాన్యముంది. మన భారతీయులకు కూడా 'సప్త' అన్నది ఎంతో ప్రధానమైనది. అంత ప్రాముఖ్యం ఉన్న ఏడో నంబర్ ఈ సారి ఆస్కార్ అవార్డ్స్ లో 'బిగ్ సెవెన్'గా ఏడు కేటగిరీలను పేర్కొన్నారు. అంతకు ముందు బిగ్ ఫైవ్ గా ప్రాచుర్యంలో ఉన్న "బెస్ట్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్, బెస్ట్ యాక్ట్రెస్, బెస్ట్ స్క్రీన్ ప్లే"తో పాటు ఈ సారి "బెస్ట్ సినిమాటోగ్రఫి, బెస్ట్ ఎడిటింగ్" ను కూడా కలిపి 'బిగ్ సెవెన్' అంటున్నారు.మరి 97వ ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో 'బిగ్ సెవెన్'గా నిలచిన విజేతలెవరో చూద్దాం! ఈ సారి బెస్ట్ పిక్చర్ గా షాన్ బేకర్ తెరకెక్కించిన 'అనోరా' చిత్రం నిలచింది. ఆ సినిమా దర్శకుడు షాన్ బేకర్ బెస్ట్ డైరెక్టర్ అవార్డును సొంతం చేసుకున్నారు. ఇక అదే చిత్రంలో నటించిన మిక్కీ మేడిసన్ బెస్ట్ యాక్ట్రెస్ గా ఆస్కార్ ను అందుకున్నారు. బెస్ట్ స్క్రీన్ ప్లే (ఒరిజినల్) విభాగంలోనూ 'అనోరా' సినిమా ద్వారా షాన్ బేకర్ నిలిచారు. మరింత విశేషంగా 'అనోరా' సినిమాతోనే షాన్ బేకర్ బెస్ట్ ఎడిటర్ గానూ గెలిచారు. ఇలా 'బిగ్ సెవెన్'లో 'అనోరా' సినిమాయే ఐదు అవార్డులు సొంతం చేసుకోవడం 97వ ఆస్కార్ వేడుకలో ఓ విశేషంగా నిలచింది. ఇక బెస్ట్ యాక్టర్ గా 'ద బ్రూటలిస్ట్'లో నటించిన ఆడ్రియెన్ బ్రాడీ, బెస్ట్ సినిమాటోగ్రాఫర్ గా 'ద బ్రూటలిస్ట్'కు పనిచేసిన లోల్ క్రాలే విజేతలుగా నిలిచారు. అయితే బెస్ట్ అడాప్టెడ్ స్క్రీన్ ప్లే విభాగంలో 'కాన్ క్లేవ్' సినిమాద్వారా పీటర్ స్ట్రాఘన్ ఎన్నికయ్యారు.

## అప్పుడు వాల్ట్ డిస్నీ.. ఇప్పుడు షాన్ బేకర్ సరికొత్త రికార్డు

ఎన్ని సినిమా అవార్డులు ప్రపంచ వ్యాప్తంగా జనాన్ని అలరిస్తున్నా - ఆస్కార్ అవార్డ్స్‌అం దించే కిక్కే వేరని చెప్పాలా! వరల్డ్ వైడ్ సినీ ఫ్యాన్స్ ను ఈ సారి జరిగిన 97వ ఆస్కార్ వేడుకలు కూడా అలాగే అలరించాయి. ఇందులో చిత్ర విచిత్రాలు జరిగాయి. 13 నామినేషన్స్ పొందిన నాన్- ఇంగ్లిష్ మూవీగా రికార్డ్ క్రియేట్ చేసిన ఫ్రెంచ్ మూవీ 'ఎమిలియా పెరేజ్' కేవలం రెండు అవార్డులతో సంతృప్తి చెందాల్సి వచ్చింది. ఈ సినిమా ఉత్తమ చిత్రం, ఉత్తమ అంతర్జాతీయ చిత్రం రెండు విభాగాల్లోనూ నామినేషన్స్ పొందింది. అందువల్ల బెస్ట్ ఇంటర్నేషనల్ పిక్చర్ అవార్డును కైవసం చేసుకుంటుందని పలువురు భావించారు. అయితే కేవలం ఉత్తమ సహాయనటి, ఉత్తమ సంగీతం (ఒరిజినల్ సాంగ్)తో సరిపుచ్చుకోవలసి వచ్చింది. ఉత్తమ నటుడు ఆడ్రియెన్ బ్రాడీ తన కెరీర్ లో రెండు సార్లు బెస్ట్ యాక్టర్ గా నామినేషన్ పొందారు. రెండు సార్లూ విజేతగా నిలవడం విశేషం! ఇక 'అనోరా' సినిమాతో బెస్ట్ డైరెక్టర్ గా నిలచిన షాన్ బేకర్ ఓ సరికొత్త రికార్డును సృష్టించారు.షాన్ బేకర్ తన కెరీర్ లో మొట్టమొదటిసారి 'అనోరా' చిత్రంతో నాలుగు అకాడమీ నామినేషన్స్



సంపాదించారు. ఆ నాలుగు అవార్డులను సొంతం చేసుకోవడం విశేషం! అంతేకాదు ఆస్కార్ అవార్డుల వేడుకలో ఒకేసారి ఒకే సినిమాతో నాలుగు అవార్డులు దక్కించుకున్న ఏకైక వ్యక్తిగానూ నిలిచారు షాన్ బేకర్. 'అనోరా' సినిమా ద్వారా బెస్ట్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్ ప్లే రైటర్, బెస్ట్ ఎడిటర్ అవార్డులను షాన్ సొంతం చేసుకున్నారు. గతంలో వాల్ట్ డిస్నీ 1953 సంవత్సరంలో ఒకే వేడుకలో నాలుగు అవార్డులు సొంతం చేసుకున్నారు. అయితే వాల్ట్ వేర్వేరు సినిమాల ద్వారా నాలుగు ఆస్కార్లు అందుకోవడం గమనార్హం! అప్పట్లో బెస్ట్ యానిమేషన్, బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్, బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్, బెస్ట్ టూ రీల్ షార్ట్ - విభాగాల్లో వాల్ట్ డిస్నీ నాలుగు ఆస్కార్లను సొంతం చేసుకున్నారు.
షాన్ బేకర్ ఒకే సినిమా 'అనోరా'తోనే అందునా నాలుగు ప్రధాన విభాగాల్లో విజేతగా నిలవడమన్నది విశేషాలకే విశేషం! అలా 97వ ఆస్కార్ వేడుకల్లో షాన్ బేకర్ ఓ అరుదైన చరిత్రను లిఖించారు.

# నటీనటుల తీరు మారకపోతే.. ఎలా సరిచేయాలో తెలుసు..

నేషనల్ క్రష్ రష్మికపై కర్ణాటకలోని మండ్యాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ ఫైర్ అయ్యారు, ఆమె తీరును విమర్శిస్తూ తాజాగా జరిగిన ప్రెస్‌మీట్‌లో పలు వ్యాఖ్యలు చేశారు. బెంగళూరు వేదికగా జరుగుతోన్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు ఆమె అంగీకరించలేదని ఆరోపించారు. ఆమెకు సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు. కెరీర్‌ను ఇచ్చిన ఇండస్ట్రీని గౌరవించడం ఆమె తెలుసుకోవాలని ఆయన అన్నారు. "కిరిక్ పార్టీ' సినిమాతో కెరీర్ ప్రారంభించారు నటి రష్మిక. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు హాజరు కావాలని కోరుతూ గతేడాది మేము ఎన్నోసార్లు ఆమెను సంప్రదించాం. ఆమె రానని.. కర్ణాటక వచ్చేంత సమయం తనకు లేదని చెప్పింది. అంతేకాకుండా, మా ఇల్లు హైదరాబాద్‌లో ఉంది. కర్ణాటక ఎక్కడో నాకు తెలియదు అన్నట్లు ఆమె మాట్లాడింది. నాకు తెలిసిన మరి కొంత మంది కూడా సుమారు పది సార్లు ఆమెను కలిసి ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. కానీ ఆమె మాత్రం సుముఖత



వ్యక్తం చేయలేదు. కన్నడ చిత్ర పరిశ్రమ భాష పట్ల ఆమె అగౌరవంగా వ్యవహరిస్తున్నారు. ఆమెకు సరైన పాఠం నేర్పించాల్సిన అవసరం లేదా?" అని ఎమ్మెల్యే ప్రశ్నించారు.బెంగళూరు వేదికగా జరుగుతోన్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవ ప్రారంభోత్సవం కార్యక్రమంలో నటీనటులు పాల్గొనకపోవడంపై ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం ఆగ్రహం వ్యక్తం చేశారు. "నటీనటులు దర్శక నిర్మాతలు ఒకే తాటి మీదకు రావాలి. రాష్ట్రంలో జరిగిన కీలక కార్యక్రమాల్లో పాల్గొనాలి. అలా కానిపక్షంలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవం వల్ల ప్రయోజనం ఏమిటి? సినిమా పరిశ్రమకు ప్రభుత్వ మద్దతు కూడా ఎంతో అవసరం అని అందరూ గుర్తుంచుకోవాలి" అని వ్యాఖ్యలు చేశారు. నటీనటుల తీరు మారకపోతే వారిని ఏ విధంగా సరిచేయాలో కూడా తనకు ముఖ్యమంత్రి.

# మికా సింగ్‌కు బిపాసా కౌంటర్.. వార్ తగ్గలేదు..



బాలీవుడ్ నటి బిపాసా బసు ఆమె భర్త కరణ్ సింగ్ గ్రోవర్‌పై సింగర్ మికా సింగ్ ఇప్పటికే ఎన్నోసార్లు కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే! ఈ దంపతుల వల్ల తాను ఆర్థికంగా ఎంతో నష్టపోయానని పలు ఇంటర్వ్యూల్లో ఆవేదన వ్యక్తం చేసిన ఆయన మరోసారి బిపాసాపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో బిపాసా బసు ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. విషపూరితమైన వ్యక్తులకు దూరంగా ఉండాలని ఆమె పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. "విషపూరితమైన స్వభావం కలిగిన వ్యక్తులు అల్లర్లు సృష్టిస్తారు. తప్పు ఏదైనా సరే నిందలు మాత్రం ఎదుటి వ్యక్తుల మీదే వేస్తారు. వారు చేసిన తప్పులకు బాధ్యత మాత్రం వహించరు. అలాంటి వ్యక్తులకు ఎప్పుడూ దూరంగా ఉండాలి. ఆ భగవంతుడి ఆశీస్సులు అందరిపైనా ఉండాలి" అని రాసి ఉన్న ఒక సందేశాత్మక పోస్ట్‌ను బిపాసా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో షేర్ చేశారు. సింగర్ మికా సింగ్ కోసమే ఆమె ఈ కౌంటర్ ఇచ్చారని నెటిజన్లు భావిస్తున్నారు.వీరి మధ్య గొడవేంటంటే..బిపాసా బసు, ఆమె భర్త కరణ్ సింగ్ గ్రోవర్ నటించిన 'డేంజరస్' వెబ్ సిరీస్‌కు మికా సింగ్ నిర్మాతగా వ్యవహరించారు. ఆ సిరీస్ షూట్ కోసం లండన్‌కు వెళ్లినప్పుడు బిపాసా దంపతులు నాటకాలు ఆడారని, షూట్‌లో పాల్గొనేందుకు ఆసక్తి చూపించేవారు కాదని ఆయన ఆరోపించారు. వారి వల్లనే రూ.4 కోట్ల బడ్జెట్ కాస్త రూ.14 కోట్లు అయిందన్నారు. వారి ప్రవర్తన చూశాక నిర్మాతగా మారినందుకు ఎంతో బాధపడ్డానని మికా సింగ్ చెప్పారు. వాళ్లు నాకు చేసిన అన్యాయం పోయింది అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ఎన్టీఆర్ 'డ్రాగన్' అంచనాలు మీ ఇష్టం..




ఎన్టీఆర్‌ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో భారీ బడ్జెట్‌తో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. దీనికి 'డ్రాగన్' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇటీవల హైదరాబాద్‌లో 3000 మంది ఆర్టిస్టులతో షూటింగ్ మొదలుపెట్టారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంతో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతల్లో ఒకరైన యలమంచిలి రవి శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దర్శకుడు ఈ చిత్రం కోసం యునీక్ స్క్రిప్ట్ రెడీ చేశారని రవి చెప్పారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం ఎంత కలెక్ట్ చేస్తుంది అనడానికి స్కై ఈజ్ ద లిమిట్ అని చెప్పి సినిమాపై అంచనాలు పెంచేశారు."ఇంటర్‌నేషనల్ స్థాయి కథ ఇది. మీరు ఎంతైనా ఊహించుకోండి. ఎన్ని అంచనాలైనా పెట్టుకోవచ్చు. అనుకున్న సమాయానికి సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని రవి శంకర్ అన్నారు. ప్రశాంత్ నీల్ తారక్ కాంబో అనగానే సినిమాపై భారీ అంచనాలున్నాయి. ఇప్పుడు రవి శంకర్ చేసిన వ్యాఖ్యలతో సినిమాపై అంచనాలు రెట్టింపు చేశారు. ఇందులో తారక్ సరసన రుక్మిణీ వసంత్ నటించనుంది.

# గుడ్ న్యూస్ చెప్పిన కీర్తి సురేష్.. పెళ్లైన మూడు నెలలకే



హీరోయిన్ కీర్తి సురేశ్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేష్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనీనే కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి కీర్తి సురేశ్ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్.పెళ్లికి కొద్ది రోజుల ముందు కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనీతో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది.మొత్తానికి గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేశ్ వివాహం చేసుకుంది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేశ్ దగ్గరుండి చూసుకుంది.మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేశ్, తర్వాత తన భర్త ఆంటోనీ సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేశ్ భర్తకు లిప్ లాక్ ఇచ్చింది."స్మగ్లర్లు, దేశద్రోహులు హీరోలా?: వెంకయ్యనాయుడు"పెళ్లైన వెంటనే 'బేబీ జాన్' సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొంది. ఈ సినిమాతో కీర్తి సురేశ్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో బాలీవుడ్ ఎంట్రీ కీర్తికి నిరాశనే మిగిల్చింది. ఇక 'బేబీ జాన్' ప్రమోషన్స అనంతరం కీర్తి తన భర్తతో కలిసి హానీమూన్‌కు వెళ్లింది. దీనికి సంబంధించిన ఫొటోలను కీర్తి సురేశ్ తన సోషల్ మీడియాలో షేర్ చేసింది. హానీమూన్ పీరియడ్ పూర్తి కాగానే తన తర్వాత సినిమాలపై కీర్తి ఫోకస్ పెట్టింది.కీర్తి సురేశ్ ప్రస్తుతం రివాల్వర్ రీటా,కన్నివేది, సినిమాలు చేస్తోంది. తాజాగా కీర్తి అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పింది. తన తర్వాత సినిమాకు ఈ భామ ఓకే చెప్పింది. కోలీవుడ్ యంగ్ హీరో అశోక్ సెల్వన్‌కు జంటగా నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861